RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

శుక్రవారం 16.02.2024 | సంపుటి : 10 సంచిక : 217 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి 9848328698






# ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధం



## తక్షణం రద్దు చేయండి : సుప్రీం సంచలన తీర్పు

- విరాళాలు ఇవ్వటం క్విడ్ ప్రోకోతో సమానం
- విరాళాల వివరాలను, దాతల పేర్లను వెల్లడించాల్సిందే
- వారి పేర్లను పార్టీలు రహస్యంగా ఉంచటం తగదు
- ఎలక్షన్ బాండ్ల పేరుతో దొంగాటకు సుప్రీం చెక్

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** రాజకీయ పార్టీలకు ఎలక్షన్ బాండ్ల పేరుతో విరాళాలు ఇవ్వటం క్విడ్ ప్రోకో కిందకే వస్తుందని సుప్రీం కోర్టు సంచలన తీర్పునిచ్చింది. సదరు విరాళాలు ఇచ్చిన దాతల పేర్లు రహస్యంగా ఉంచటం తగదని, 2019 నుంచి వచ్చిన ఆ విరాళాల వివరాలను, దాతల పేర్లను వెల్లడించాల్సిందేనని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. దీంతో ఎలక్షన్ బాండ్లమీద దేశవ్యాప్తంగా మారోసారి చర్చ జరుగుతుతోంది. ఇంతకీ ఈ బాండ్లు ఏమిటి? వీటి నేపథ్యమేమిటో ఓసారి అవలోకిద్దాం. ఎన్నికల సంస్కరణల్లో భాగంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికల బాండ్లను తీసుకొచ్చింది. 2017 ఆర్థిక బిల్లు ద్వారా ఎలక్టోరల్ బాండ్లను ప్రవేశపెట్టారు. 2018లో ఇవి అమల్లోకి వచ్చాయి. నల్లధనం, అవినీతిని అరికట్టేందుకు.. రాజకీయ పార్టీలకు విరాళాల విషయంలో పారదర్శకత తీసుకొచ్చేందుకు వీటిని తీసుకొచ్చామని అప్పట్లో చెప్పింది. బ్యాంక్ ద్వారా జారీ అయ్యే ఈ వడ్డీరహిత ఎన్నికల బాండ్లను డోనర్(దాత) కొనుగోలు చేస్తారు. చెక్కు లేదా డిజిటల్ పేమెంట్ ద్వారా

మిగతా 2లో..

**ఏడీఆర్ నివేదిక మేరకు 2019-20లో ఎన్నికల బాండ్ల రూపంలో మొదటి మూడు పార్టీల ఖర్చుల వివరాలు..**

- బీజేపీ రూ.1651.022 కోట్లు
- కాంగ్రెస్ రూ.998.158 కోట్లు
- టీఎంసీ రూ.107.277 కోట్లు

## నోటు కంటే ఓటు విలువైందని రుజువైంది

### సుప్రీం తీర్పుపై కాంగ్రెస్ పార్టీ హర్షం



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చేందుకు తీసుకొచ్చిన ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమంటూ సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. ఈ తీర్పుపై కాంగ్రెస్ పార్టీ హ ర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం, ఈసీ తీరుపై విమర్శించింది. ఈ విమర్శలకు రాహుల్ గాంధీ స్పందించారు. ఎన్నికల బాండ్లను మోదీ సర్కారు కమీషన్లకు మాధ్యమంగా మార్చేసిందని ఆయన అన్నారు. ఇది ఈ రోజు కోర్టులో రుజు వైందన్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం

మిగతా 2లో..

# హరీశ్ ముఖ్యమంత్రి కావాలంటే ఔరంగజేబు అవతారమెత్తాలి

## మాజీ మంత్రి వ్యాఖ్యలపై మండిపడ్డ సీఎం రేవంత్‌రెడ్డి

- ఉద్యోగాల కల్పనపైనే రాష్ట్ర ప్రభుత్వ దృష్టి
- 70 రోజుల్లో 25 వేల నియామకాలు చేపట్టాం
- నూతనంగా ఎంపికైన గురుకుల ఉపాధ్యాయులకు నియామక పత్రాలను అందించిన సీఎం

**హైదరాబాద్(జనంసాక్షి):** ప్రాజెక్టులపై చర్చ పెడితే అసెంబ్లీకి రాకుండా భారాస నాయకులు పారిపోయారు. హరీశ్‌రావు అధికారమిస్తే చేసి చూపిస్తానంటున్నారు పదవి రావాలంటే ఆయన మరో ఔరంగ జేబు అవాతరం ఎత్తాల్సిందేనని సీఎం రేవంత్‌రెడ్డి దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగ నియామకాలపై దృష్టి సారించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. నూతనంగా ఎంపికైన ప్రభుత్వ గురుకుల ఉపాధ్యాయులకు ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలను ఆయన అందజేశారు. ఉద్యోగ నియామకాలు చేపట్టకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు."భారాస కుటుంబం ఉద్యోగాలు ఊడగొట్టినందుకే మీకు ఉద్యోగాలు వస్తున్నాయి. గత ప్రభుత్వ అన్యాయాలను గుర్తించి భారాసను గద్దె దించారు. 3650 రోజులు అధికారంలో ఉన్న కేసీఆర్‌కు ఉద్యోగ నియామకాలు చేపట్టేందుకు సమయం దొరకలేదు. దోచుకున్నది.. దాచుకోవడంపైనే దృష్టిపెట్టారు. మేడిగడ్డ పేక మేడలా కూలిపోయే పరిస్థితి వచ్చింది. సాగునీటి ప్రాజెక్టులపై రూ.1.81లక్షల కోట్లు ఖర్చు పెట్టారు. లక్ష ఎకరాలకు కూడా నీళ్లివ్వలేదు. కాగ్ నివేదికను సభలో పెట్టాం.త్వరలో గ్రూప్-1 పరీక్ష నిర్వహిస్తాం. ఉద్యోగ నియామకాల చిక్కుముడులు విప్పుతున్నాం. అధికారం చేపట్టిన 70 రోజుల్లోనే దాదాపు 25వేల ఉద్యోగ నియామకాలు చేపట్టాం. గత ప్రభుత్వం విద్యపై ఖర్చు చేసింది కేవలం 6శాతం మాత్రమే.

మిగతా 2లో..



హైదరాబాద్‌లో సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి

## ప్రతీ తండాలో పాఠశాల

బీటీ రోడ్లు నిర్మిస్తాం • సేవాలాల్‌జయంతి ఉత్సవాలకు రూ. 2 కోట్లు

- ఉన్నతమైన ఉద్యోగాలు పొందుతున్న బంజారాలు
- బంజారాలను ఎస్టీల్లో ఇందిరా గాంధీ చేర్చారు
- సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్(జనంసాక్షి):** హైదరాబాద్‌లో సేవాలాల్ జయంతి ఉత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సేవాలాల్ విగ్రహానికి పూలమాలుల వేశారు. ఆయనకు నివాళులు అర్పించారు. బంజారాలను ఎస్టీల్లో నాటి ప్రధాని ఇందిరా గాంధీ చేర్చారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అందువల్లే సివిల్ సర్వీసుసహా అనేక

మిగతా 2లో..

# ఇది ప్రజాప్రభుత్వం

- తెలంగాణ ప్రజలకు సేవచేయడమే మా లక్ష్యం
- వడ్డీలు కట్టడానికి అప్పులు చేయాల్సి వస్తోంది
- రాష్ట్రంలో ఆర్థిక, సామాజిక అసమానతలు ఉన్నాయి
- ఆ అంతరాలు తొలగించేందుకు బడ్జెట్ ద్వారా కృషి
- అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్(జనంసాక్షి):**తెలంగాణలో ఆర్థిక, సామాజిక అసమానతలు ఉన్నాయ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అసమానతలు తొలగించేదుకు బడ్జెట్ ద్వారా కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. తమది ప్రజా ప్రభుత్వమని.. ప్రజలకు సేవచేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సామాజిక సమానత్వంలో భాగంగా బడ్జెట్‌లో కేటాయింపు చేశామని ఆయన తెలిపారు. గతంలో ఏటా బడ్జెట్‌ను

మిగతా 2లో..

## తిరుపతి జూలో విషాదం

### సింహం దాడిలో వ్యక్తి మృతి



**తిరుపతి(జనంసాక్షి):** తిరుపతి జూ పార్క్‌లో దారుణం జరిగింది. లయన్ ఎన్‌క్లోజర్‌లోకి వెళ్లిన సందర్శకుడిపై సింహం దాడి చేసి హతమార్చింది.

మిగతా 2లో..



## రైతు సమస్యల పరిష్కారానికి మంత్రుల కమిటీతో

# ప్రధాని చర్చించాలి

- రైతు సంఘాల నాయకుల డిమాండ్
- సరిహద్దుల్లో భారీగా మోహరించిన బలగాలు
- నిరసనలకు రైతుల అనుసరిస్తున్న విధానం సరైందికాదు
- హరియాణా సీఎం మనోహర్ లాల్ ఖట్టర్ అభ్యంతరం

**దిల్లీ/చండీగఢ్(జనంసాక్షి):**తమ డిమాండ్ల ఆమోదం కోసం ఆందోళన చేస్తున్న రైతులతో కేంద్రం తరఫున ముగ్గురు మంత్రుల కమిటీ చర్చలు జరపనుంది. ఈ నేపథ్యంలో సమస్యల పరిష్కారానికి మంత్రుల కమిటీతో ప్రధాని మోదీ చర్చించాలని రైతు సంఘాల నాయకులు కోరారు.గురువారం శంభు సరిహద్దు ప్రాంతంలో 'కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ' ప్రధాన కార్యదర్శి శర్వాన్ సింగ్ పంథేర్ మీడియాతో మాట్లాడారు. కేంద్రం తమ డిమాండ్లను అంగీకరించాలని, లేదంటే శాంతియుతంగా నిరసన చేపట్టేందుకు అనుమతించాలన్నారు. పంజాబ్-హరియాణా సరిహద్దుల్లో రైతులపై పారామిలటరీ బలగాలు బాష్ప వాయు


మిగతా 2లో..

# వ్యయం ఘనం.. ప్రయోజనం శూన్యం

- కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయం భారీగా పెరిగినా అదనపు ప్రయోజనం దక్కలేదు
- కాగ్ నివేదిక అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం కాగ్ నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. 2022 మార్చి నాటికి రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను కాగ్ పేర్కొంది. అప్పటి బడ్జెట్ కేటాయింపులతో పోలిస్తే సంక్షేమ పథకాలపై ఖర్చు తక్కువగా ఉందని వెల్లడించింది.విద్య, వైద్యం, నీటిపారుదల తదితర రంగాలకు సంబంధించిన అంశాలను ప్రస్తావించింది. కాళేశ్వరం వ్యయం భారీగా పెరిగినప్పటికీ అదనపు ప్రయోజనం లేదని కాగ్ పేర్కొంది. రీ ఇంజినీరింగ్, మార్పుల కారణంగా అప్పటికే చేసిన కొన్ని పనులు నిరర్థకమయ్యాయని.. దీంతో రూ. 765కోట్ల నష్టం వాటిల్లిందని తెలిపింది."రెవెన్యూ రాబడి ఎక్కువ.. లోటును తక్కువగా చూపించారు. విద్య, వైద్యంపై ఖర్చులో రాష్ట్రం వెనుకబడి ఉంది. మొత్తం వ్యయంలో విద్యపై 8 శాతం, ఆరోగ్యంపై కేవలం 4 శాతమే ఖర్చు చేశారు. ఏపీ, తెలంగాణ మధ్య ఆస్తులు, అప్పుల పంపకంపై పురోగతి లేదు. విభజన ఆస్తుల పంపకాలపై తగినంత దృష్టి పెట్టలేదు. రూ.1.18లక్షల కోట్ల రుణాలను బడ్జెట్‌లో పేర్కొనలేదు. అప్పుల ద్వారానే రెవెన్యూ లోటును భర్తీ చేయాల్సి ఉంటుంది. రుణాలపై 2032-33 నాటికి రూ.2.52లక్షల కోట్ల వడ్డీ చెల్లించాల్సి వస్తుంది.కాళేశ్వరం పనుల అప్పగింతలో నీటిపారుదల శాఖ అనుచిత

మిగతా 2లో..



# ఈ బంధం విడదీయలేనిది

- రాయ్‌బరేలీతో మా కుటుంబ బంధాన్ని మాటల్లో చెప్పలేను
- మీరంతా నన్ను మీ మనిషిగా అక్కున చేర్చుకున్నారు
- రాయబరేలీ వాసులకు సోనియా గాంధీ లేఖ



**రాయబరేలీ(జనంసాక్షి):** కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు, ఎంపీ సోనియా గాంధీ తన నియోజక వర్గమైన రాయబరేలీ వాసులకుఒక లేఖ రాశారు. నేడు రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేసిన సోనియా.. ఇన్నాళ్లుగా తమ కుటుంబాన్ని ఆదరించిన రాయబరేలీ వాసులను ఉద్దేశిస్తూ రాసిన ఆ లేఖ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ' పెద్దలకు నమస్కారాలు, పిల్లలకు ప్రేమాభినందనలు. రాయ్‌బరేలీతో మా కుటుంబానికి ఉన్న బంధాన్ని మాటల్లో చెప్పలేను. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో మీరు మా మామగారైన ఫిరోజ్ గాంధీని మీ ప్రతినిధిగా లోక్‌సభకు పంపారు. ఆ తర్వాత మా అత్తయ్య ఇందిరా గాంధీనీ మీరు మీ ప్రతినిధిగా ఎన్నుకున్నారు. ఊహించని పరిస్థితిలో నా అత్తగారిని, నా జీవిత భాగస్వామిని కోల్పోయిన తరువాత నేను రాయబరేలీ రావాల్సి వచ్చింది. ఆ కష్టకాలంలో మీరంతా నన్ను మీ మనిషిగా అక్కున చేర్చుకున్నారు. నన్ను రెండు సార్లు మీ ప్రతినిధిగా ఎంచుకుని లోక్‌సభకు పంపారు. నేను ఈ రోజు ఈ స్థితిలో ఉండటానికి రాయబరేలీ వాసులైన మీరే కారణం. ఈ కాలంలో నేను నా

మిగతా 2లో..




## ఎన్నికల్లో వాలంటీర్లకు విధులు అప్పగించొద్దు

### కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**వాలంటీర్ల విధులపై స్పష్టత ఇచ్చింది కేంద్ర ఎన్నికల సంఘం. వచ్చే ఎలక్షన్లలో వీరికి విధులు అప్పగించవద్దని చెప్పింది సీఈసీ. సచివాలయ సిబ్బందికి కేవలం ఇంకు పూసే పనే అప్పజెప్పాలంది. ఎన్నికలు వచ్చేస్తున్నాయి. దేశవ్యాప్తంగా పార్లమెంటుకు.. ఏపీతోపాటు కొన్ని రాష్ట్రాలకు అసెంబ్లీకీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఏపీలో ఈ అసెంబ్లీ వార్ వాడివేడిగా జరగబోతుందన్నది అందరికీ తెలుసు. ఇప్పటికే అధికార, విపక్షాల మధ్య వెర్బల్ వార్ నడుస్తోంది. బోగస్ ఓట్లతోపాటు.. చాలా అంశాల్లో ఒకరిపై ఒకరు సెంట్రల్ ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో సీఈసీ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఏపీలో సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లకు ఎన్నికల విధులపై స్పష్టత ఇచ్చింది ఎన్నికల సంఘం. ఈ ఆదేశాలను ఏపీ

మిగతా 2లో..

# మరింత దృఢంగా భారత్-ఖతార్ సంబంధాలు

### ఖతార్ పాలకుడితో ప్రధాని మోదీ భేటీ



**దోహా(జనంసాక్షి):** భారత్- ఖతార్‌ల మధ్య సంబంధాలు దృఢంగా మారుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఆ దేశ పాలకుడు షేక్ తమిమ్ బిన్ హమద్ అల్‌థానీతో గురువారం సమావేశమయ్యారు.ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా నేతలు విస్తృత చర్చలు జరిపినట్లు భారత విదేశాంగశాఖ వెల్లడించింది. గూఢచర్యం ఆరోపణలపై అరెస్టయిన 8 మంది భారత నౌకాదళ మాజీ అధికారులను ఖతార్ ప్రభుత్వం విడుదల చేసిన వేళ ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది."ఇరు దేశాల మధ్య వాణిజ్యం,

మిగతా 2లో..

## ఇండియా కూటమికి మరో ఎదురుదెబ్బ

### ఒంటరిగానే నేషనల్ కాన్ఫరెన్స్ పోటీ



**శ్రీనగర్ (జనంసాక్షి):**ఇండియా కూటమితో సంబంధం లేకుండా జమ్మూకశ్మీర్లో నేషనల్ కాన్ఫరెన్స్ ఒంటరిగానే బరిలోకి దిగుతుందని ఆ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ ఫారూక్ అబ్దుల్లా ప్రకటించారు.జమ్మూకశ్మీర్‌లో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. "సీట్ల సర్దుబాటు అంశంలో ఒక విషయం స్పష్టం చేయదల్చుకొన్నాను. ఎన్‌సీ సొంత శక్తితోనే


మిగతా 10లో..

# క్యాన్సర్ వ్యాధికి రష్యా వ్యాక్సిన్లు

- టీకా తయారీ కీలకదశలో ఉన్నాం
- ఆ దేశ అధ్యక్షుడు పుతిన్ వెల్లడి

**మాస్కో(జనంసాక్షి):** క్యాన్సర్‌కి రష్యా శాస్త్రవేత్తలు వ్యాక్సిన్ తయారు చేస్తున్నట్లు దేశాధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తెలిపారు.ప్రస్తుతం టీకా తయారీ కీలక దశలో ఉందని, త్వరలో దీన్ని అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు. మాస్కోలో భవిష్యత్తు టెక్నాలజీలపై నిర్వహించిన

మిగతా 10లో..





## రేణుకా చౌదరి, అనిల్ యాదవ్‌లకు బీఫామ్ అందజేసిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి14(జనంసాక్షి):**తెలంగాణ కాంగ్రెస్ నుంచి ఇద్దరు ప్రముఖులు రాజ్యాసభకు వెళుతున్నారు. మాజీ కేంద్రమంత్రి రేణుకాచౌదరి, సికింద్రాబాద్ %ణజజ% అధ్యక్షుడు అనిల్‌కుమార్, ఇవాళ %దీ%-ఫామ్ అందుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి వీరిద్దరికీ లాంఛనంగా బీ-ఫామ్‌లు అందించారు. కాంగ్రెస్‌కు సరిపడా సంఖ్యాబలం ఉండటంతో, రేణుకాచౌదరి-అనిల్ కుమార్ రాజ్యసభకు వెళ్లడం దాదాపు ఖరారు అయినట్లే. పార్టీకి చాలాకాలంగా చేసిన సేవలు, కాంగ్రెస్ ఫైర్ బ్రాండ్‌గా ఉన్న గుర్తింపే రేణుకకు రాజ్యసభ అవకాశం రావడానికి కారణంగా తెలుస్తోంది. ఈసారి ఖమ్మం పార్లమెంట్‌కు పోటీ చేద్దామని రేణుకాచౌదరి అనుకున్నారు. అప్లికేషన్ కూడా పెట్టారు. జాతీయస్థాయిలో గుర్తింపు ఉన్న నేత, కేంద్రమంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న రేణుక విషయంలో ఏం జరుగుతుంది అని అంతా ఆసక్తిగా చూస్తున్న వేళ.. ఆమెను పెద్దల సభకు పంపాలని పార్టీ నిర్ణయించింది. ఇక మరోనేత అనిల్ కుమార్ యాదవ్.. మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ కుమారుడు. ఎంతో కాలంగా అంజన్ కుటుంబానికి కాంగ్రెస్‌తో అనుబంధం ఉంది. యువనేతగా కాంగ్రెస్‌లో గుర్తింపు తెచ్చుకున్నారు అనిల్. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని యువతకు అవకాశం ఇచ్చినట్లు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. యాదవ ఓటర్లను ఆకర్షించడమే టార్గెట్‌గా అనిల్‌కు రాజ్యసభ సీటు ఇచ్చింది కాంగ్రెస్ అధిష్టానం. ఇక రాజ్యసభకు రెండోస్సారి వెళుతున్నారు వద్దిరాజు రవిచంద్ర. పార్టీ అధినేత కేసీఆర్, రాజ్యసభ అభ్యర్థి అయిన వద్దిరాజుకు బీ-ఫామ్ అందించారు. బీ-ఫామ్ అందుకున్న వద్దిరాజు రవిచంద్రని- అసెంబ్లీ ప్రాంగణంలో కేటీఆర్, హరీష్‌రావు, కడియం శ్రీహరి తదితరులు అభినందించారు. వద్దిరాజు రవిచంద్ర ప్రముఖ వ్యాపారవేత్త. ఈ ఏడాది ఏప్రిల్ 9వ తేదీన రాజ్యసభ సభ్యుడిగా ఆయన పదవీ కాలం ముగియనుంది. వద్దిరాజు రవిచంద్రకు గాయత్రి రవిగా పిలుస్తారు. ఆయన తెలంగాణ గ్రానైట్ క్వారీ ఓనర్ల అసోసియేషన్ అధ్యక్షుడుగా ఉన్నారు. మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన బలమైన నేత. 2018లో కాంగ్రెస్ నుంచి రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టినా.. 2019లో %దీ=ా%లో చేరారు. 2022లో రాజ్యసభకు నామినేట్ అయ్యారు. రెండోసారి ఆయనకు ఎంపీగా కొనసాగే అవకాశం వచ్చింది.

## ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ అరెస్టుపై నిరసన



**జమ్మికుంట,ఫిబ్రవరి 15 (జనంసాక్షి):**
నిన్న రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం జాన్వాడలో ఒక క్రిస్టియన్ మైనారిటీ బిసి, ఎస్సి, ఎస్టీ ల మీద, ఆర్ ఎస్ ఎస్ బిజెపి, కాంగ్రెస్, గుండాలు దాడి చేసి గాయపరచగా వారినీ పరామర్శించడానికి వెళ్లిన బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నీ నిరంకుశంగ ప్రభుత్వం అరెస్ట్ చేసినందుకు గాను ఈ ఆర్ ఎస్ ఎస్, బి జె పి, కాంగ్రెస్ మతోన్మాద గుండాలను ప్రభుత్వం రక్షిస్తున్నందుకు గాను నిరసనగా, బి ఎస్ పి హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు వాసాల రావ ుస్వామి ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలో నిరసన, ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వాసాల రామస్వామి మాట్లాడుతూ ఆర్ ఎస్ పి ని అరెస్ట్ చేసినందుకు ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పాలని, ఈ యొక్క మతోన్మాద గుండాలను వెంటనే అరెస్ట్ చేయాలని, క్రిస్టియన్ మైనార్టీలకు, బి సి, ఎస్ సి, ఎస్ టి లకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల అధ్యక్షులు పంజాల దిలీప్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి దొడ్డే సమ్మయ్య, అసెంబ్లీ ఇంచార్జ్ దోడ్డే శ్రీనివాస్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు మంద సమ్మయ్య, జిల్లా మహిళా కన్వీనర్ మిడిదొడ్డి స్వప్న, జిల్లా ఈసీ మెంబర్ పుల్లాల నరేష్, వీణవంక మండల అధ్యక్షులు కొంగల కుమార్ యాదవ్, హుజురాబాద్ మండల అధ్యక్షులు గిర్నారపు మహేందర్, అన్ని మండలాల ఉపాధ్యక్షులు మేకమల్ల వెంకటేష్, రేణిగుంట్ల రంజిత్, మండలాల ప్రధాన కార్యదర్శులు చిన్నాల రమేష్ యాదవ్, కండే తిరుపతి, పట్టణ నాయకులు మొలుగూరి శ్రీనివాస్, మారేపల్లి అజయ్ కుమార్, నాయకులు నేలరాజు, మారముల సదానందం, రవి యాదవ్, రాజు, రాహుల్, నాయకులు పాల్గొన్నారు.

## తిరుపతి జూలో విషాదం

దాడి చేసిన సింహాన్ని జంతుప్రదర్శనశాల అధికారులు బోన్‌లో బంధించారు.మద్యం మత్తులో ఆ వ్యక్తి లయన్ ఎన్‌క్లోజర్‌లోకి వెళ్లినట్టు విచారణలో తేలింది. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతుడు రాజస్థాన్‌కు చెందిన ప్రహ్లాద్ గుర్జార్ (38)గా గుర్తించారు.

## ఇది ప్రజాప్రభుత్వం..

20 శాతం పెంచుకుంటూ పోయారన్నారు.గత ప్రభుత్వం రాజస్థా న్‌లో బడ్జెట్ కంటే అధికంగా ఖర్చు పెట్టారని ఆయన తెలిపారు. రాజస్థా న్‌లో రూ.2.5 లక్షల కోట్లు బడ్జెట్ పెడితే గత ప్రభుత్వం రూ.2.9 లక్షల కోట్లు ఖర్చు పెట్టారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. గతంలో మాదిరిగా 20 శాతం అధికంగా బడ్జెట్ పెడితే ప్రమాదంగా మారుతుందన్నారు. రాష్ట్రంపై ప్రస్తుతం మొత్తం రూ. 7.11 లక్షల కోట్ల అప్పుల భారం ఉందన్నారు. సింగరేణిలో కారుణ్య నియామకాలు పూర్తి చేస్తామని భట్టివిక్రమార్క హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా 16 కోట్ల మంది మహిళలు ప్రయాణం చేశారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం పూర్తిగా అభద్దాలతో బడ్జెట్ ను ప్రవేశపెట్టారన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే బతుకులు బాగుపడతాయని ప్రజలు భావించారని భట్టివిక్రమార్క అన్నారు. కానీ గత పాలకులు హామీలు అమలు చేయకపోవడం వల్ల అలాగే ఉండిపోవాల్సి వచ్చిందన్నారు.

## ఒకే నెలలో రష్యాకు రెండో ఎదురుదెబ్బ

**మరో భారీ నౌకను ధ్వంసం చేసిన ఉక్రెయిన్ సముద్ర డ్రోన్..!**

**మాస్కో(జనంసాక్షి):**రష్యాకు చెందిన భారీ ల్యాండింగ్ నౌక 'సీజర్ కునికోవ్'ను ధ్వంసం చేసినట్లు ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్ బుధవారం ప్రకటించింది.ఈ దాడి క్రిమియా జలాల్లో జరిగినట్లు వెల్లడించింది. ఈ మేరకు ఒక వీడియోను విడుదల చేసింది. ఈ నౌకపై మాగురా-వీ5 శ్రేణి సముద్ర డ్రోన్లతో స్పెషల్ ఫోర్స్‌లోని యూనిట్-13 దాడి చేసినట్లు తెలిపింది. దీంతో ఆ నౌక మునిగిపోవడం మొదలుపెట్టింది. ఇక్కడ రష్యా దళాలు సహాయ కార్యక్రమాల కోసం హెలికాప్టర్లను కూడా ఉపయోగించినట్లు స్థానిక మీడియా కథనాలు చెబుతున్నాయి. ప్రాణనష్టం వివరాలు తెలియరాలేదు. మాస్కో మాత్రం ఈ ఘటనపై మౌనం వహిస్తోంది.దీనిపై ప్రశ్నకు క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ మాట్లాడుతూ.. ఈ విషయాన్ని రక్షణ శాఖలోని వారిని అడగాలన్నారు. సీజర్ కునికోవ్‌ను రష్యా ప్రాజెక్ట్ 775 కింద తయారు చేసింది. ఇది 87 మంది సిబ్బందిని తీసుకెళ్లగలదు. సిరియా, జార్జియా, ఉక్రెయిన్ యుద్ధాల్లో ఇది కీలక పాత్ర పోషించింది.ఇటీవల కాలంలో రష్యాకు చెందిన చాలా ముఖ్య నౌకలు నల్ల సముద్రంలో ఉక్రెయిన్ దెబ్బకు మునిగిపోయాయి. ఒక దశలో రష్యా నల్లసముద్ర దళంలోని నౌకలను నోవోరోస్యాక్ పోర్టు తరలించాల్సి వచ్చింది. ఫిబ్రవరి నెలలోనే ఉక్రెయిన్ రెండు నౌకలను ముంచినట్లైంది.

# ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధం

ఇది జరుగుతుంది. విరాళాలిచ్చేవారి రక్షణ కోసమే ఇది. ఈ గోప్యత పాటించకుంటే.. ప్రధానంగా డోనర్లు వాణిజ్యవేత్తలైన పక్షంలో రాజకీయ వివాదాలు చుట్టుముట్టే ప్రమాదం ఉంది. ఆ బాండ్లను తనకు నచ్చిన పార్టీకి డోనర్ విరాళంగా అందజేస్తారు. ఎన్నికల సంఘంలో నమోదైన రాజకీయ పార్టీలు ఆ బాండ్లను 15 రోజుల్లోగా నగదుగా మార్చుకుని తీరాలి.రాజకీయ పార్టీలకు గతంలో దొడ్డిదోవ పద్ధతుల్లో విరాళాలు అందేవి. ఇది అవినీతి, నల్లధనానికి దారి తీస్తుందనే వాదన మొదలైంది. ఇందుకు ప్రత్యామ్నాయంగా ఎన్నికల బాండ్లు వచ్చాయి. అయితే ఈ పథకంలో కొన్ని నిబంధనలను గమనిస్తే.. పారదర్శకత నీటిమూటలాగే కనిపిస్తుంది. నగదు మూలాల గురించి డోనం (వ్యక్తి/సంస్థ) వెల్లడించాల్సిన అవసరం లేదనేది ఓ నిబంధన. రాజకీయ పార్టీలు కూడా ఆ విరాళాలు ఎక్కడ నుంచి వచ్చాయో చెప్పాల్సిన అవసరం లేదు. ఇలా కొనుగోలు చేసిన బాండ్లను డోనర్లు ఏ రాజకీయ పార్టీకి అందజేశారన్నవిషయం వారు వెల్లడిస్తే తప్ప బయట ప్రపంచానికి తెలియదు.తమ లాభనష్టాల నివేదికలో కంపెనీలు ఈ ఎన్నికల బాండ్లను చూపించనక్కర్లేదు. పైగా కార్పొరేట్ విరాళాలు 7.5% మించరాదన్న సూత్రం ఈ బాండ్ల విషయంలో వర్తించదు. అలాగే కంపెనీలు ఏవైనా 3 ఏళ్లుగా మనుగడలో ఉంటే.. రాజకీయ పార్టీలకు విరాళాలు అందజేసేందుకు అర్హత ఉన్నట్టే. డొల్ల కంపెనీలకు ఊతమిచ్చేందుకు ఇది పరోక్షంగా దోహదపడుతుందనేది సుస్పష్టం. నల్లధన ప్రవాహానికి ఇదో రాచమార్గంగా మారిందనేది అసోసియేషన్ ఫర్ డెమొక్రాటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) వాదన. ఎన్నికల బాండ్లను వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో ఏడీఆర్ 2017లో పిటిషన్ వేసింది. 2019, 2021ల లో బాండ్ల జారీపై స్టే కోరినా .. సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ప్రభుత్వరంగ బ్యాంక్ ఎస్బీఐ మాత్రమే బాండ్లను జారీ చేస్తుంది కాబట్టి.. కొనుగోలుదారుల వివరాలను తెలుసుకునే అవకాశం ప్రభుత్వానికి ఉంటుంది. అధికారంలో ఉన్న పార్టీలు ఈ సమాచారాన్ని తమకు అనువుగా వినియోగించుకునే ప్రమాదమూ ఉంది. లెక్కలకు మించి ఆదాయం ఉన్న సంస్థలు/వ్యక్తులు బాండ్లను విరాళంగా అందజేసి.. అధికార పార్టీలను ప్రసన్నం చేసుకునే సౌలభ్యం ఈ పథకంలో ఉండటం గమనార్హం. బాండ్ల ద్వారా విరాళాలు అందుకోవడంలో అధికార పార్టీలదే అగ్రస్థానమనేది సుస్పష్టం. ఏడీఆర్ తన పిటిషన్లో ఎన్నో విషయాలను సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చింది. ఎన్నికల సంఘానికి రాజకీయ పార్టీలు సమర్పించిన ఆడిట్ నివేదికలు, ఆదాయపన్ను నివేదికలను పరిశీలిస్తే ఎన్నికల బాండ్లతో అధిక లబ్ధి చేకూరింది బీజేపీకేనని తెలుస్తోంది. ఏడీఆర్ నివేదిక మేరకు 2019-20లో బీజేపీ అత్యధిక మొత్తంలో (రూ.1651.022 కోట్లు) ఖర్చు చేసింది. కాంగ్రెస్(రూ .998.158 కోట్లు), టీఎంసీ(రూ. 107.277కోట్లు) ఆ తర్వాత స్థానాల్లో ఉన్నాయి. ఆ ఏడాది రాజకీయ పార్టీలు నగదుగా మార్చుకున్న బాండ్ల విలువ రూ.3429.56 కోట్లు. ఆ మొత్తంలో నాలుగు ప్రధాన రాజకీయ పార్టీలు (బీజేపీ, కాంగ్రెస్, టీఎంసీ, ఎన్సీపీ) 87.29% మేర దక్కించు కున్నాయి. అనేక దేశాలు ఎన్నికల్లో బ్లాక్ మనీ ప్రభావాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నాయని కేంద్రం సుప్రీంకోర్టులో వాదనలు వినిపించింది. భారత్ లో నల్లధనాన్ని అరికట్టడానికి డిజిటల్ పేమెంట్ విధానం అమలు చేస్తున్నామని తెలిపింది. 2.38 లక్షల డొల్ల కంపెనీలపై యాక్షన్ తీసుకున్నామని పేర్కొంది. వైట్ మనీ రాజకీయ పార్టీలకు విరాళాలుగా అందేలా చేయ డానికి ఎన్నికల బాండ్ల పథకం ఉద్దేశమని చెప్పింది. అధికార పార్టీకే అధిక విరాళాలు ఎందుకు వెళ్తున్నాయని సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ ప్రశ్నించారు. కారణమేంటని ప్రశ్నించారు. ఎన్నికల బాండ్ల ద్వారా సమకూరిన నిధులను ఎన్నికల సంఘం వద్ద ఉంచి.. అన్ని పార్టీలకు సమానంగా పంపిణీ చేయాలని సూచించారు. అప్పుడు అసలు విరాళాలే రావని కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సమాధానమిచ్చారు. ఈ పిటిషన్లపై కేంద్రం తరఫున అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి సుప్రీంకోర్టులో అఫిడవిట్ సమర్పిం చారు. ఎన్నికల బాండ్ల నిధుల మూలాలకు సమాచారం తెలుసుకునే హక్కు దేశ ప్రజలకు లేదని ఈ అఫిడవిట్ లో పేర్కొన్నారు.



## హరీశ్ ముఖ్యమంత్రి కావాలంటే ఔరంగజేబు అవతారమెత్తాలి

దాన్ని 10 నుంచి 12శాతానికి పెంచి గురుకుల పాఠశాలలను బలోపేతం చేస్తాం" అని సీఎం తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, సీఎస్ శాంతి కుమారి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పాల్గొన్నారు.

## నోటు కంటే ఓటు విలువైందని రుజువైంది

రమేశ్ ట్విటర్‌లో స్పందిస్తూ.. మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ ఎన్నికల బాండ్ల పథకం.. రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమే కాకుండ, పార్లమెంట్ ఆమోదించిన రెండు చట్టాలను కూడా ఉల్లంఘించిందని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందన్నారు. నోట్ల కంటే ఓట్లకే ఎక్కువ శక్తి ఉంటుంది అనే వాస్తవాన్ని ఈ తీర్పు బలపర్చిందన్నారు. దీన్ని కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుందన్నారు.చందాలిచ్చే దాతలకు ప్రత్యేక అధికారాలు కల్పిస్తు.. మోదీ ప్రభుత్వం అన్నదాతలకు పదే పదే అన్యాయం చేస్తోందని దుయ్యబట్టారు. ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుంది నిజమైతే.. రాజకీయ పార్టీలతో సమావేశమయ్యే విషయంలో ఈసీ ఎందుకింత మొండితనంగా వ్యవహరిస్తుందని ఆయన ప్రశ్నించారు. వీవీప్యాట్ల సమస్యలపై రాజకీయ పార్టీలతో ఈసీ ఎందుకు సమావేశం కావడం లేదు అన్నారు. ఈ అంశాన్ని కూడా సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుంటుందని విశ్వాసిస్తున్నట్లు తెలిపారు.సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో ఎన్నికల బాండ్ల పథకం సమాచార హక్కు, ఆదాయపు పన్ను చట్టాలను ఉల్లంఘిస్తోందని పేర్కొంది. దీంతో ఇది క్విడ్ ప్రోకోకు దారితీసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఈ పథకం రాజ్యాంగ విరుద్ధమని, వెంటనే ఎన్నికల బాండ్ల జారీని ఎస్‌బీఐ నిలిపివేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారి చేసింది.

# ప్రతీ తండాలో పాఠశాల

ఉన్నతమైన ఉద్యోగాలు పొందారని తెలిపారు. ఆదివాసీలు తెలంగాణలో ఉద్యమంలో చురగ్గా పాల్గొన్నారు. సీతక్కకు మంత్రి పదవి ఇచ్చి గౌరవించామని చెప్పారు. సంత్ సేవాలాల్ జయంతి రోజు ఆప్షనల్ హాలీడే ఇచ్చామన్నారు.సేవాలాల్ జయంతి ఉత్సవాలకు రూ. 2 కోట్లు ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తండాల్లో సింగిల్ టీచర్ పాఠశాలలను మూసివేసిందని విమర్శించారు. అన్ని తండాల్లో , గూడెలాల్లో పాఠశాలలను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అన్ని తండాల్లో బీటీ రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. బంజారాల ఆరాధ్యదైవం సంత్ శ్రీసేవాలాల్ మహరాజ్. నాగరిక సమాజానికి దూరంగా అటవీ ప్రాంతాల్లో జీవిస్తున్న గిరిజనులకు దిశానిర్దేశం చేసిన మహనీయుడు. బంజారాల ఆలోచన, జీవన విధానంలో మార్పులు తీసుకొచ్చారాయన. సాంఘిక సమానత్వం కావాలని ఆకాంక్షించారు. బంజారాలు ఆర్థికంగా ఎదగాలని కోరుకున్నారు. కర్ణాటకలోని శివమొగ్గ జిల్లాలోని గడ్డమాంగలూరు గ్రామానికి చెందిన రామావత్ భీమా నాయక్, ధర్మిణి దంపతుల తొలిసంతానం సంత్ సేవాలాల్ మహరాజ్. ఆయన 1739 ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా గుత్తి బళ్లారిలోని గుత్తి రాంజీనాయక్ తండాలో జన్మించారు. సేవాలాల్ చిన్నతనం నుంచి భక్తి భవాలు కలిగి ఉన్నారు. గిరిజనులను ఏకం చేసేందుకు జాతి సన్మార్గంలో పయనించేలా ఆధ్యాత్మిక ప్రచారం నిర్వహించారు. సేవాలాల్ మహరాజ్ మహిమలను నవాబ్ ఉస్మాన్ పాషా నమ్మారట. అందుకే హైదరాబాద్ లో కొంత ప్రాంతాన్ని ఇచ్చారని అంటారు. అదే నేటి బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ అని చెబుతుంటారు. అలా బోధనలు చేస్తూ సేవాలాల్ మహరాజ్ మహారాష్ట్రలోని రాయగాడ్ జిల్లాలో సమాధి అయ్యారు. సేవాలాల్ మహరాజ్ సమాధి రాయగాడ్ బంజారాల పుణ్యక్షేత్రంగా పేరుపొందింది. ఈ ప్రాంతాన్ని పౌరఘడ్, సేవాఘడ్‌గా పిలుస్తారు. ప్రతి తండాలో తప్పనిసరిగా సేవాలాల్ మహరాజ్ మందిరాన్ని నిర్మించికున్నారు. ఆ మహనీ యుడు చూపిన మార్గంలో గిరిజనులు పయనిస్తున్నారు.

## ఎన్నికల్లో వాలంటీర్లకు విధులు అప్పగించొద్దు

సీఈవో మీనా.. కలెక్టర్లకు ఫార్వర్డ్ చేశారు. వాలంటీర్లకు ఎన్నికల విధులు అప్పగించవద్దంటూ ఆర్డర్స్ పాస్ చేశారు. ఇక సచివాలయ సిబ్బందికి కేవలం ఇంకు పూసే పని ఇవ్వాలన్నారు. వాలంటీర్లను ఎన్నికల విధులు కాకుండా.. వేరే పనులకు వాడుకోవచ్చన్నారు. వీరు ప్రతి పోలింగ్ బూత్‌లో ఒకరు మాత్రమే ఉండాలని ఆదేశించారు. గతంలో బూత్ లెవెల్ ఆఫీసర్‌గా పనిచేసిన వారిని తీసుకోవద్దన్న స్పష్టం చేసింది సీఈసీ. వాలంటీర్లను ఏయే పనులకు వాడతారన్నదానిపై ఇప్పటికింకా స్పష్టత లేదు. అయితే ఇప్పటికే అధికార పార్టీ వాలంటీర్లను తమ సైనికులుగా చెప్పుకొస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘ ఆదేశాలు రావడం వారికి కాస్త ఇబ్బందే. వాలంటీర్ వ్యవస్థను అడ్డంపెట్టుకుని వైసీపీ గెలవాలని చూస్తోందంటూ ప్రతిపక్షాలు ఇప్పటికే విమర్శలు చేస్తున్నాయి. ఇప్పటికైతే పెన్షన్లపంపిణీ, రేషన్ సరఫరా కోసమే వాలంటీర్లను వాడుతోంది ప్రభుత్వం. కోవిడ్ సమయంలో వారు చేసిన సేవలకు గాను గతంలో అవార్డులు, రివార్డులు కూడా ప్రకటించింది. ఈ ఏడాది కూడా వారి సేవలకు అవార్డులు ఇవ్వాలని చూస్తోంది.

## మరింత దృఢంగా భారత్- ఖతార్ సంబంధాలు

పెట్టుబడులు, ఇంధనం, అంతరిక్షం.. తదితర రంగాలతోపాటు సాంస్కృతిక, ప్రజాసంబంధాలను మరింత పెంపొందించడంపై నేతలు చర్చించారు. ప్రాంతీయ, ప్రపంచ సమస్యలపై అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రవాస భారతీయుల సంక్షేమం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటున్న ఖతార్ పాలకుడికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధన్యవాదాలు తెలిపారు" అని భారత విదేశాంగశాఖ వెల్లడించింది.రెండు రోజుల యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) పర్యటన అనంతరం దోహాకు చేరుకున్న ప్రధాని మోదీకి ఖతార్ విదేశాంగ సహాయ మంత్రి సుల్తాన్ బిన్ సాద్ అల్ ముర్షైఖీ స్వాగతం పలికారు. తొలుత ఖతార్ ప్రధాని షేక్ మహమ్మద్ బిన్ అబ్దుల్‌రహ్మాన్ బిన్ జాసిమ్ అల్‌థానీతో సమావేశమయ్యారు. ఇక్కడి ప్రవాస భారతీయులనూ పలకరించారు. ఈ దేశంలో ప్రధాని మోదీకిది రెండో పర్యటన. చివరిసారి 2016 జూన్‌లో ఇక్కడికి వచ్చారు.

## ఈ బంధం విడదీయలేనిది

వం తుగా మీరు నామీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు ప్రయత్నించాను. పెరుగుతున్న నా వయసు, ప్రస్తుత నా ఆరోగ్య పరిస్థితి కారణంగా నేను వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకొంటున్నాను. ఈ విషయం నాకు బాధ కలిగించినా.. నా మనసు మీతోనే ఉంటుంది. ఇప్పటివరకు అనేక విధాలుగా మా కుటుంబానికి అండగా నిలిచిన మీరంతా రాబోయే రోజుల్లోనూ ఇదే రీతిన మాకు అండగా నిలుస్తారని నాకు తెలుసు. త్వరలోనే వచ్చి మిమ్మల్ని తప్పక కలుస్తాను' అని ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం సోనియా ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ రాయబరేలీ నుంచి వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఆమె కుమార్తె, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ పోటీ చేయనున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే ప్రియాంక గాంధీ తొలిసారి పోటీ చేయనున్న స్థానంగా రాయబరేలీ నిలవనుంది. ఆది నుంచి గాంధీ కుటుంబానికి పట్టున్న ఈ స్థానం నుంచే ప్రియాంకా గాంధీ పోటీ చేయాలని కాంగ్రెస్ నేతలు సూచిస్తున్నారు. 2019 ఎన్నికల్లో దేశవ్యాప్తంగా మోదీ హవా నడిచినా, యూపీలో అది మరింత ప్రబలంగా కనిపించినా.. రాయబరేలీలో మాత్రం సోనియా గెలిచి సత్తా చాటారు. ఎంపీగా సోనియా గాంధీ రాయబరేలీని పారిశ్రామికంగా పరుగులెత్తించారు. కపుర్తల, పెరంబూర్‌లలో ఉన్న రైలు పెట్టెల తయారీ కర్మాగారాలకు అదనంగా%ూ% మూడవ అధునాతన కర్మాగారాన్ని రాయ్‌బరేలీలో నిర్మింపజేశారు. ఇదిగాక.. ఎన్టీపీసీ, ఎయిమ్స్, నిఫ్ట్?, నైపర్, బిర్లా సిమెంట్స్, రాయ్‌బరేలీ టెక్స్‌టైల్ మిల్లు, స్పిన్నింగ్ మిల్లు వంటి అనేక ప్రభుత్వ, ప్రైవేటు పరిశ్రమలు, సంస్థలను ఏర్పాటు చేయడంతో ఆమెను రాయబరేలీ వాసులు గుండెల్లో పెట్టుకుంటూ వచ్చారు. 1952లో ఫిరోజ్‌గాంధీ, 1967, 1971 లో ఇందిరాగాంధీ ఇక్కడి నుంచి ఎన్నికయ్యారు. 1977లో ఇందిరా గాంధీ.. రాజ్ నారాయణ్ యాదవ్ చేతిలో పరాజయం పాలైనా 1991 ఎన్నికల వరకు కాంగ్రెస్ అభ్యర్థులు ఈ సీటును నిలబెట్టుకుంటూ వచ్చారు. ఈ స్థానంలో 1996, 1998 ఎన్నికల్లో మాత్రమే ఈ స్థానంలో భాజపా గెలిచింది. 2004 నుంచి నేటి వరకు సోనియా గాంధీ ఈ స్థానాన్ని నిలబెట్టుకుంటూనే వచ్చారు.

## 'రైతు సమస్యల పరిష్కారానికి మంత్రుల కమిటీతో ప్రధాని చర్చించాలి



గోళాలు ప్రయోగించడాన్ని ఆయన ఖండించారు. "ప్రభుత్వం మమ్మల్ని బలవంతంగా వెనక్కి పంపాలని చూస్తోంది. అందుకే ఈ ప్రాంతంలో మొబైల్, ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు. మా డిమాండ్లు నెరవేరే వరకు వెనకడుగు వేసే ప్రసక్తేలేదు" అని తెలిపారు.పంటకు కనీస మద్దతు ధర తో పాటు ఇతర డిమాండ్లు నెరవేర్చాలని 'దిల్లీ చలో'కు రైతు సంఘాలు పిలుపునిచ్చాయి. దీంతో పంజాబ్ నుంచి రైతులు శంభు, ఖనౌరీ సరిహద్దు ప్రాంతాలకు చేరుకున్నారు. గతంలో జరిగిన సంఘటనల దృష్ట్యా, వారిని అడ్డుకునేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున బలగాలను మోహరించింది. బారికేడ్లు, కాంక్రీట్ దిమ్మెలు, ఇనుప ముళ్ల కంచెలను ఏర్పాటు చేసింది. వాటిని తొలగించేందుకు ప్రయత్నించిన వారిపై పోలీసులు బాష్ప వాయుగోళాలు, రబ్బరు బులెట్లను ప్రయోగించారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాలను చర్చలకు ఆహ్వానించింది. గురువారం సాయంత్రం ఐదు గంటలకు చండీగఢ్‌లో కేంద్ర మంత్రులు పీయూష్ గోయెల్, అర్జున్ ముండా, నిత్యానంద్ రాయ్ రైతు నేతలతో సమావేశం కానున్నారు.మరోవైపు 'దిల్లీ చలో' చేపట్టిన రైతులకు మద్దతుగా 'భారతీయ కిసాన్ యూనియన్' పంజాబ్‌లో మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం నాలుగు వరకు రైల్ రోకోకు పిలుపునిచ్చింది. దాంతోపాటు టోల్ ప్లాజాల వద్ద ఉదయం నుంచి మధ్యాహ్నం రెండు వరకు నిరసన చేపట్టాలని 'సంయుక్త కిసాన్ మోర్చా' కోరింది.

**నిరసనలకు రైతుల అనుసరిస్తున్న విధానం సరైందికాదు : హరియాణా సీఎం**

కేంద్రం తమ డిమాండ్లను ఆమోదించాలని 'దిల్లీ చలో' నిరసన కార్యక్రమం కోసం రైతులు అనుసరిస్తున్న విధానంపై హరియాణా ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ అభ్యంతరం వ్యక్తంచేశారు. సైన్యం తరహాలో దేశ రాజధానిలోకి వెళ్లాలని భావించడం సరైన చర్య కాదని హితవు పలికారు."వాళ్లు దిల్లీ వెళ్లడంపై మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. ప్రజలు దేశ రాజధానికి వెళ్లడం రాజ్యాంగం కల్పించిన హక్కు. అందుకు రైళ్లు, బస్సులు, సొంత వాహనాల్లో ప్రయాణించవచ్చు. ట్రాక్టర్లు, ట్రాలీల్లో ఏడాదికి సరిపడా ఆహార పదార్థాలతో రావడం వెనక ఉద్దేశం ఏంటి? వారి కారణంగా సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వ్యాపారాలు దెబ్బతింటాయని ఎంతోమంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏ లక్ష్యంతో చేస్తున్నామనే విషయాన్ని రైతులు ఆలోచించాలి" అని ఖట్టర్ వ్యాఖ్యానించారు.'దిల్లీ చలో'కు మద్దతుగా పంజాబ్‌లో రైలు పట్టాలపై కూర్చుని రైతులు నిరసన తెలిపారు. దీంతో రెండు రైళ్లను రద్దు చేసి, మరో ఆరింటిని దారి మళ్లించినట్లు అంబాలా రైల్వే డివిజన్ సీనియర్ మేనేజర్ నవీన్ కుమార్ తెలిపారు. మరోవైపు టోల్‌ప్లాజాల వద్ద కూడా రైతులు ఆందోళన చేపట్టారు. సాయంత్రం ఐదు గంటలకు కేంద్ర మంత్రుల కమిటీ రైతు సంఘాల నాయకులతో చండీగఢ్‌లో చర్చలు జరపనుంది. కేంద్ర హోంశాఖ ఆదేశాల మేరకు ఫిబ్ర వరి 16 వరకు పంజాబ్‌లోని పటియాలా, సంగ్రూర్, ఫతేహ్‌గఢ్ సాహిబ్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలు నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

**వెనక్కి తగ్గని రైతులు..**

పంటలకు కనీస మద్దతు ధరపై చట్టం చేయాలని కోరుతూ ఛలో ఢిల్లీ పేరుతో ఆందోళన చేపట్టిన రైతులు వెనక్కి తగ్గడం లేదు. ఈ నేపథ్యంలో కేంద్రంలో మూడో విడత రైతులతో చర్చలు జరుపనుంది. చండీగఢ్‌లో సాయంత్రం ఐదు గంటలకు రైతు సంఘాల నేతలతో కేంద్రమంత్రులు అర్జున్ ముండా, పీయూష్ గోయల్, నిత్యానంద రాయ్ చర్చలు జరుపనున్నారు. మరోవైపు.. కొందరు రైతులు పంజాబ్‌లో రైల్ రోకో చేపట్టారు. పట్టాలపై కూర్చుని రైళ్లను దిగ్బంధించారు. దీంతో పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఛలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా రైతులు మూడు రోజులుగా ఆందోళనలు చేస్తున్నారు. ఈ క్రమంలో దేశ రాజధాని ఢిల్లీకి చేరుకునేందుకు రైతులు ప్రయత్నిస్తున్నారు. పంజాబ్, హర్యానా సరిహద్దులోని శంభు వద్ద వేల మంది మోహరించారు. పంజాబ్‌లోని పలు ప్రాంతాల నుంచి అక్కడికి రైతులు భారీగా చేరుకుంటున్నారు. జాతీయ రహదారి అంతా ట్రాక్టర్లతో నిండిపోయింది. హర్యానాలోని జింద్ జిల్లా దాతా సింగ్‌వాలా ఖనౌరీ సరిహద్దు వద్ద కూడా రైతులు భారీగా మోహరించి ఉన్నారు. రెండు చోట్లా బారికేడ్లను, ముళ్ల కంచెలను ఏర్పాటు చేశారు. పంజాబ్, హర్యానా సరిహద్దులతోపాటు ఢిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేశారు. భారీగా బలగాలను మోహరించారు. డ్రోన్లతో ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. రైతుల నిరసనల నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. హర్యానా నుంచి నగరంలోకి ప్రవేశించే మార్గంలో పెద్ద ఎత్తున సిమెంటు బారికేడ్లను ఏర్పాటు చేశారు. కొన్ని మార్గాల్లో వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. 144 సెక్షన్ అమలుతోపాటు రోడ్లపై పెద్ద ఎత్తున బారికేడ్లు ఏర్పాటు చేయడంతో వాహనదారులు ఇబ్బందులను ఎదుర్కొన్నారు.


# వ్యయం ఘనం.. ప్రయోజనం శూన్యం

**కాళేశ్వరం వ్యయం భారీగా పెరిగినా అదనపు ప్రయోజనం లేదు**
**కాగ్ నివేదిక అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం**

తొందరపాటు ప్రదర్శించింది. డీపీఆర్ ఆమోదానికి ముందే రూ.25వేల కోట్ల విలువైన 17 పనులు అప్పగించారు. అవసరం లేకున్నా మూడో టీఎంసీ పనులు చేపట్టారు. దీనివల్ల రూ.25వేల కోట్లు అదనంగా ఖర్చయింది. సాగునీటిపై మూలధన వ్యయం ఒక్కో ఎకరానికి రూ.6.42లక్షలు అవుతుంది. ప్రాజెక్టు ప్రయోజన, వ్యయ నిష్పత్తి 1.51శాతంగా అంచనా వేశారు.. కానీ అది 0.75 శాతంగా తేలుతోంది. అది మరింత తగ్గే అవకాశముంది. భూకంప సంబంధిత అధ్యయనాలు సమగ్రంగా చేయకుండానే మల్లన్న సాగర్‌ను నిర్మించారు" అని నివేదికలో కాగ్ పేర్కొంది.ఆసరా పింఛన్ల పంపిణీపై కాగ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. పంపిణీలో అవకతవకలు జరిగాయని తేల్చింది. 2018-21 ఆర్థిక సంవత్సరాల మధ్య ఆడిట్ ఆధారంగా కాగ్ నివేదికను రూపొందించింది. దీని ప్రకారం..'సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా ఆసరా పింఛన్లు పంపిణీ చేశారు. ఆసరా డేటా బేస్, సమగ్ర కుటుంబ సర్వే మధ్య వ్యత్యాసం ఉంది. వినియోగించని మొత్తం బ్యాంకు ఖాతాలో ఉంది.. కానీ సెర్ప్ మాత్రం పూర్తిగా చెల్లించినట్లు నివేదిక ఇచ్చింది. 2018-21 మధ్య కాలంలో సగటున నెలకు 2.3లక్షల మందికి చెల్లింపులు జరగలేదు. సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం 16 శాతం మందికి అర్హత లేకున్నా పింఛన్లు జారీ చేశారు. దరఖాస్తు, పరిశీలన, ఆమోదానికి సంబంధించి సరైన విధానం పాటించలేదు. దివ్యాంగులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళల పింఛన్లలో రూ.535కోట్ల అక్రమ చెల్లింపులు జరిగాయి. మృతి చెందిన 367 మంది పేర్లను కూడా కొనసాగించి కొన్ని నెలలపాటు చెల్లింపులు జరిపారు. భూస్వాములు, కార్లు ఉన్న వాళ్లకు కూడా ఆసరా పింఛన్లు అందాయి. అనర్హులుగా గుర్తించినప్పటికీ 2లక్షల మందికి రూ.1175 కోట్ల మేర అక్రమ చెల్లింపులు చేశారు. ఆసరా డేట్ బేస్ భద్రత విషయంలో సరైన మార్గదర్శకాలు పాటించలేదు. కీలకమైన సమాచామంతా బ్యాకప్ లేకుండా ఒకే చోట ఉంచారు"అని కాగ్ పేర్కొంది.

# ముడుపులు చెల్లిస్తేనే ఉద్యోగం!

- ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు తప్పని తిప్పలు..
- నిర్వాహకులు చెప్పేదొకటి.. చేసేదొకటి..
- ఉద్యోగంలో చేరాక వేతనాల్లో కోత..
- పెండింగ్ లోనే రెండు నెలల వేతనాలు..
- ఇది ఓ ఏజన్సీ నిర్వాకం..
- శ్రమ దోపిడీ చేస్తున్నారని బాధితుల ఆవేదన..



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఓ ఏజెన్సీ నిర్వాకం వల్ల అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు తిప్పలు తప్పడం లేదు... చేతులు తడిపితేనే గాని ఉద్యోగంలోకి తీసుకునేది లేదంటూ పురమాయించడం ఏజన్సీ నిర్వాహకులకు పరిపాటిగా మారింది... చేసేది లేక నిరుపేద కుటుంబాలకు చెందిన నిరుద్యోగులు అప్పుసప్పు చేసి వారి బుట్టలో పడుతున్నారు. ఎలాగోలా ముడుపులు చెల్లించి ఉద్యోగంలో చేరుతున్నారు... ఓ ప్రైవేట్ ఏజెన్సీ నిర్వాహకుడు ఇక్కడి ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు చుక్కలు చూపిస్తున్నాడు... ముందు చెప్పిన వేతనం కంటే తక్కువ ఇవ్వడమే కాకుండా, ప్రతి నెల ఇవ్వకుండా వేతనాలను పెండింగ్లో పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో సెక్యూరిటీ గార్డ్స్ ను, కిందిస్థాయి సిబ్బందిని కరీంనగర్ కు చెందిన ఓ ఏజెన్సీ నిర్వాహకుడు నియమించాడు. జిల్లాలోని వివిధ కార్యాలయాల్లో సెక్యూరిటీ గార్డ్స్, సిబ్బందిని నియమించేందుకుగాను నాలుగైదు నెలల క్రితమే పైరవీలకు తెర లేపాడు. ఈ క్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగులు ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలున్నాయని గంపెడాశతో ఆ ఏజెన్సీ నిర్వాహకుడిని సంప్రదించారు. ఇదే అదునుగా భావించిన ఏజెన్సీ నిర్వాహకుడు తన చేతులు తడిపితేనే ఉద్యోగంలో చేర్చుకుంటామని చెప్పడంతో కొంతమంది లంచం ఇవ్వలేక పక్కకు తప్పుకోగా, మరి కొంత మంది ఎలాగోలా అవుట్సోర్సింగ్ ఉద్యోగం సంపాదించుకోవాలనే ఉద్దేశంతో అప్పు సప్పు చేసి నిర్వాహకుడిని సంప్రదించారు. ఈ క్రమంలో ఒక్కో ఉద్యోగానికి సుమారు రూ.50వేల నుండి ఒక లక్ష రూపా యల వరకు నిరుద్యోగులు ముడు పులు చెల్లించాల్సి వచ్చింది. ముడుపులు లేనిదే ఉద్యోగం రాదనే ఉద్దేశంతో జిల్లాలోని సుమారు 40 మంది వరకు ఆ ఏజెన్సీ నిర్వాహకుని బుట్టలో పడి, డిమాండ్ చేసిన ముడుపులు చెల్లించారు. అయితే సెక్యూరిటీ గార్డ్స్ కు వేతనం నెలకు రూ.15 వేలు ఇతర కింది స్థాయి సిబ్బం దికి రూ. 12 వేల చొప్పున వేతనం ప్రతినెల చెల్లించడం జరుగుతుందని ఏజెన్సీ నిర్వాహకుడు వెల్లడించినట్లు సమాచారం. అతని మాటలు నమ్మిన నిరుద్యోగులు ముడుపులు చెల్లించి సుమారు నాలుగు నెలల క్రితం ఉద్యోగంలో చేరారు. ఈ క్రమంలో బాధితులు ఆ ఏజెన్సీ నిర్వాహకుడు చెప్పిన కార్యాలయాల్లో చేరి విధులు నిర్వహిస్తున్నారు.

**మూడు నెలలు పనిచేస్తే.. వచ్చింది ఒక నెల జీతమే..**

సదరు ఏజెన్సీ నిర్వాహకుడు చెప్పిన కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు నెల నెల వేతనాలు ఇవ్వకపోవడంతో ఆర్థికంగా తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూడు నెలల పాటు విధులు నిర్వహిస్తే ఒకటే నెల వేతనం అందించారు. ఇచ్చిన వేతనంలోనూ కోత వేధించడంతో బాధితులు ఆందోళన చెందుతున్నారు. ఏజెన్సీ నిర్వాహకుడు చెప్పిన విధంగా ముడుపులు చెల్లించి ఉద్యోగంలో చేరినప్పటికీ, చివరికి వేతనాలు నెలనెలా ఇవ్వడం లేదు. మరోవైపు వేతనాల్లో కోత విధి విస్తుండడంతో నానా ఇబ్బందులు పడు తున్నారు. రూ.15 వేలు ఇస్తామని చెప్పి పదివేలు మాత్రమే చెల్లించడం వెనుక ఆంతర్యం ఏమిటని మదనపడుతున్నారు. రోజుకు రూ.250ల నుండి 300 రూపాయల వరకు మాత్రమే చెల్లిస్తానని హుకూం జారీ చేస్తూ పెత్తనం చెలాయిస్తున్నాడనే ఆరోపణలు జిల్లాలో వినిపిస్తున్నాయి. టెండర్లు వేసి కాంట్రాక్టు దక్కించుకుంటున్న ఏజెన్సీలు ఉద్యోగాల ఆశ చూపి భారీగా ముడుపులు వసూలు చేస్తూ ఉద్యోగాల్లో నియమిస్తున్నారు. కానీ వారికి ముందు చెప్పిన విధంగా వేతనాలు సకాలంలో ఇవ్వకపోవడం, వేతనాల్లో కోత విధించడం, చేసిన పని దినాలకే రోజువారి కూలి చెల్లిస్తామంటూ పెత్తనం చెలాయిస్తూ, శ్రమ దోపిడి చేస్తున్నారు. ఏజెన్సీల చర్యలతో బాధిత ఉద్యోగులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. అటు ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా, శ్రమదోపిడికి గురవుతుండడంతో తమ పరిస్థితి ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక నరకయాతన అనుభవిస్తున్నారు. వేతనాల్లో కోత విధిస్తుండడంతో కొంతమంది సిబ్బంది అసంతృప్తికి లోనై, తాము చెల్లించిన డబ్బులు వాపసు ఇవ్వమని నిలదీసేందుకు సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. ఏజెన్సీల చేతిలో మోసపోయి ఇబ్బందులకు గురవుతున్న విషయంపై సంబంధిత జిల్లా అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని జిల్లాలోని ప్రజలు కోరుతున్నారు.

# క్రీడాస్ఫూర్తితో యువత లక్ష్యాలు నిర్దేశించుకోవాలి

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**బెజ్జూర్, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** యువత క్రీడా నైపుణ్యాన్ని పెంచుకుంటూ క్రీడల్లో రాణిస్తూనే అదే స్ఫూర్తితో జీవిత లక్ష్యాలను నిర్దేశించుకొని,ఉన్నత స్థానాలను అధిరోహించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బెజ్జూర్ మండల పరిధిలో స్వేరోస్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ అమరవీరుల స్మారక క్రికెట్ టోర్నమెంట్ ను గురువారం ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తే శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారన్నారు. అధిపత్య పాలకులకు ప్రజల హక్కులు కాలరాస్తున్నరని విమర్శించిన ఆయన ఇక్కడి ప్రజల ఓట్ల మీద ఉన్న శ్రద్ధ ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో లేదన్నారు.గత ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన గ్రామీణ క్రీడా ప్రాంగణాలు నిరుపయోగంగా ఉన్నాయన్నారు. గ్రామీణ క్రీడాకారుల కొరకు అన్ని వసతులతో కూడిన క్రీడా మైదానాలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణించాలంటే ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.క్రీడలు స్నేహాభావని పెంపొందించి,శారీరక మానసిక ఆరోగ్యానికి అవసరమని అన్నారు. స్థానిక యువతతో కాసేపు క్రికెట్ ఆడి వారిలో క్రీడా స్ఫూర్తిని అలవర్చుకొని జీవితంలో ఎదగాలని ఆకాంక్షించారు. విజేతలకు మొదటి బహుమతి రూ.20 వేలు, ద్వితీయ బహుమతి రూ.10 వేలతో పాటు మెమెంటోలు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శులు సిడెం గణపతి, దుర్గం ప్రవీణ్, బెజ్జూర్ ఎంపీటీసీ పర్వీన్ సుల్తానా, సిద్దాపూర్ సర్పంచ్ పి.రవి పార్టీ నాయకులు జాడి శ్యామ్ రావు,రాం ప్రసాద్, ఖ్వాజా బాయి,విజయ నిర్మల,సిడెం జ్యోతి, దుర్గం వెంకటేష్, తెలంగాణ జావిద్ తదితరులు పాల్గొన్నారు.

### అధిక లోడుతో వెళ్తున్న ఇసుక లారీల వల్ల

# ధ్వంసమైన 163వ జాతీయ రహదారి



**ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి15 (జనం సాక్షి):** మంగపేట,ఏటూరు నాగారం నుంచి తాడ్వాయి మీద హైదరాబాద్ దిక్కు కి వెళ్ళే రోడ్డు రైలు పట్టాలని తలపిస్తున్నది. ఏటూరునాగారం - తాడ్వాయి ప్రధాన రహదారి,లక్షలాది మంది భక్తులు మేడారం జాతరకు వచ్చే నేపథ్యంలో రోడ్డు మరమ్మతు చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

# అందుబాటులోకి ఇంటిగ్రేటెడ్ పోలీస్ చెక్‌పోస్ట్ సేవలు

- జిల్లా ఎస్పీ సిహెచ్.సింధు శర్మ





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 (జనం సాక్షి) :** చాలా కాలంగా నిరూపయోగంగా ఉన్న ఇంటిగ్రేటెడ్ పోలీస్ చెక్ పోస్ట్ కు అవసరమగు మరమ్మతులు చేసి రహదారి భద్రత మరియు రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు గురువారం జిల్లా పోలీసు అధికారి ఎస్పీ సింధు శర్మ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ ఆమె మాట్లాడుతూ 2013 లో ఎన్ హెచ్ -44 అధికారుల అనుమతితో రోడ్డుప్రమాదాల నివారణ కొరకు ఇంటిగ్రేటెడ్ పోలీస్ చెక్ పోస్ట్ ను టేక్రియాల్ ఎక్స్ రోడ్ వద్ద ప్రారంభించి కొద్దిరోజులు సేవలు కూడా అందించామని ఎస్పీ వివరించారు. తరువాత మరమ్మతుల వలన చాలా కాలంగా నిరూపయోగంగా ఉందన్నారు.ఈ ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ కామారెడ్డి రూరల్ సీఐ ఉంటూ పర్యవేక్షించడం జరుగుతుందని ఎన్ హెచ్ -44 పోలీసు పెట్రోల్ వాహనం అధికారులు ఇక్కడ అందుబాటులో ఉంటూ కామారెడ్డి జిల్లా పరిది రహదారిపై ప్రమాదాల నివారణకు కృషచేస్తారని జిల్లా ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో ట్రైనింగ్ ఐపీఎస్ కాజల్ సింగ్, అడిషనల్ ఎస్పి కె.నరసింహారెడ్డి, డిఎస్పిలు ప్రకాష్, శ్రీనివాస్, మధన్ లాల్, ఎస్బి ఇన్స్పెక్టర్ జార్జ్, సీఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ బహిరంగ మిత్రులు

- బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్
- కట్టె కాలే వరకు కేసీఆర్ తెలంగాణను దోచుకుంటూనే ఉంటాడు
- ఇచ్చిన హామీలను అమలు చేసే పరిస్థితిలో కాంగ్రెస్ లేదు
- కృష్ణ, కాళేశ్వరంపై విచారణ జరిపి దోషులను జైలుకు పంపాలి



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** కాంగ్రెస్, బీఆర్ఎస్ బహిరంగ మిత్రులని బిజెపి జాతీయ కార్యదర్శి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఆరోపించారు. ప్రజాహిత తొలి దశ పాదయాత్ర రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి సిరిసిల్లలో గురువారం కొనసాగింది. ఈ సందర్భంగా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో బిజెపి జాతీయ కార్యదర్శి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ బిఆర్ఎస్ లు ఒక్కటేనని సంచలన ఆరోపణ చేశారు. కేటీఆర్ అయ్య పేరు చెప్పుకుని బతుకుతున్నాడని తాను కార్యకర్తగా మొదలై ప్రజల కోసం పోరాడి ఎంపీ అయ్యానని అన్నారు. కట్టె కాలే వరకు కేసీఆర్ తెలంగాణను దోచుకుంటూనే ఉంటారని అన్నారు. ఎంపీ ఎన్నికల్లో బిఆర్ఎస్ కు ఒక్క సీటు కూడా రాదని బిఆర్ఎస్ మునిగిపోవడం ఖాయమని అన్నారు. భారతీయ జనతా పార్టీ 400 సీట్లతో ఘన విజయం సాధిస్తుందని తెలిపారు. పలువురు సీనియర్ బిఆర్ఎస్ నాయకులు బిజెపిలోకి చేరుతున్నారనే సమాచారంతోనే పొత్తు డ్రామాలు కెసిఆర్ తెరపైకి తెచ్చారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసే పరిస్థితిలో లేదని అన్నారు.

# హైకోర్టు ఆదేశాలతో ఐదెకరాల భూమిచ్చాం

- ఆర్మూర్ ఆర్డీవో వినోద్ కుమార్



**ఆర్మూర్, ఫిబ్రవరి 15 (జనంసాక్షి):** ఆలూర్ మండలం గగ్గుపల్లి లో యమ్మారెడ్డి అనే వ్యక్తికి హైకోర్టు ఆదేశాల మేరకు 5 ఎకరాల భూమిని కేటాయించినట్లు ఆర్డీవో వినోద్ కుమార్ అన్నారు. ఆర్మూర్ ఆర్డీవో కార్యాలయానికి ఇటీవల గగ్గుపల్లి గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఇంటికొకరు తరలివచ్చిన విషయాన్ని విలేకరులు ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులో ఇల్లు, భూమి కోల్పోయిన భూ నిర్వాసితుడైన యమ్మారెడ్డి గగ్గుపల్లి లో భూమి కేటాయించాలని కొన్ని సంవత్సరాల కిందట దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.ఈ విషయమై యమ్మారెడ్డి హైకోర్టును ఆశ్రయించగా గగ్గుపల్లిలో 5 ఎకరాలు కేటాయించాలని కోర్టు ఆదేశించిందన్నారు.హైకోర్టు ఆదేశాల మేరకు ముంపు గ్రామానికి చెందిన బాధితుడు యమ్మారెడ్డికి ఐదు ఎకరాల భూమిని కేటాయించడం జరిగిందన్నారు. ప్రభుత్వానికి చెందిన భూమిని కేటాయించిన తర్వాత గ్రామ అభివృద్ధి కమిటీ వారు అభ్యంతరం తెలిపినట్లు వివరించారు. ప్రభుత్వానికి సంబంధించిన భూమి కాబట్టే ఇచ్చామని వీడిసి స్థలం కాదని స్పష్టం చేశారు.

# జేఈఈ ర్యాంకర్లకు సన్మానం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 15 (జనం సాక్షి) :** సాందీపని కళాశాలకు చెందిన జేఈఈ ర్యాంకర్లను ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యుత్తమ చదువుకు కామారెడ్డి జిల్లా ఒక మంచి వేదిక అయిందని ఇక్కడ అత్యుత్తమ బోధన జరుగుతుందని విద్యార్థులు చదువుల్లో రాణించి తల్లిదండ్రులకు మరియు గురువులకు పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా నోడల్ ఆఫీసర్ షేక్ సలాం, తో పాటు డెక్ మెంబర్లు శ్రీనాథ్ రెడ్డి,మరియు నాగేశ్వరయ్య, కళాశాల యాజమాన్య సభ్యులు జనార్ధన్ రెడ్డి, పెంటయ్య, కృష్ణమూర్తి, అశోక్ రావు,మరియు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలి

- ఓట్ల కోసం భార్య, బిడ్డలతో భిక్షాటన కౌశిక్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ పై ఆరోపించే హక్కు లేదు
- పిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి



**హుజురాబాద్, ఫిబ్రవరి 15 (జనం సాక్షి):** ఓట్ల కోసం భార్య బిడ్డతో భిక్షాటన చేయించి ఎన్నికల్లో గెలిచావని పీసీసీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి ఆరోపించారు. గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మంత్రి పొన్నం ప్రభాకర్ పై నిరాదరణ మైన ఆరోపణలు చేస్తే ఊరుకునేలేదని భౌతిక దాడులు చేయడానికి తాము సిద్ధమైన అని ఆయన అన్నారు. ఇంట్లో గౌరవంగా బ్రతకాల్సిన గృహినితో బిక్షాటన చేయించిన నీకు ఇతరులపై విమర్శలు చేసే అర్హత లేదని తెలిపారు. ఎన్నికల ముందు నీ పరిస్థితి ఏ విధంగా ఉందో ఇప్పుడు ఏ విధంగా ఉందో హుజురాబాద్ ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. కుటుంబ సభ్యులతో కలిసి చచ్చిపోతానని బెదిరించడం వల్లే నీకు ఓట్లు వేశారు కానీ నీ మీద అభిమానంతో కాదని స్పష్టం చేశారు. నీ గెలుపు కోసం నీవు చేసిన నీచపు రాజకీయాలను ప్రస్తావిస్తే మంత్రిగారిపై అసత్యపు ఆరోపణ చేయడం సిగ్గుచేటని అన్నారు. నువ్వు మాట్లాడిన మాటల్లో నిజం ఉందా అని ఆయన ప్రశ్నించారు. హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కోసం పాటుపడాల్సినపోయి మంత్రులపై అవాక్కులు చేవాక్కులు మాట్లాడడం సరి కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొల్లూరి కిరణ్, పట్టణ అధ్యక్షులు సొల్లు బాబు, మహిళా కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షురాళ్ళు పుష్పలత, లావణ్య, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎండి అప్సర్, నాయకులు కిరణ్ రెడ్డి, కిరణ్ రెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు మిసిమి స్కూల్ విద్యార్థులు ఎంపిక

**కమ్మర్‌పల్లి, ఫిబ్రవరి15 (జనంసాక్షి) :** రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు మిసిమి స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్టుగా పాఠశాల కరస్పాండెంట్ బాలి రవీందర్ తెలిపారు. ఉమ్మడి హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం రోజున ఆర్మూర్ నవ్య భారతి గ్లోబల్ హైస్కూల్లో సీనియర్ బాలికల విభాగంలో హ్యాండ్ బాల్ ప్రాబబుల్ జట్టు ఎంపిక చేశారు. పోటీల్లో మిసిమి పాఠశాల విద్యార్థులు రియ, గగనశ్రీ, నమిత ఉత్తమ ప్రతిభ కనబరిచి నిజమబాద్ జిల్లా జట్టుకు ఎంపికయ్యారు.ఈనెల 17,18,19 తేదీల్లో కరీంనగర్ జిల్లాలో జరగబోయే 53వ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో వీరు పాల్గొంటారని,ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయుడిని పాఠశాల కరస్పాండెంట్ బాలి రవీందర్ అభినందిచారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణ చైతన్య, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.




# మంచిరేవుల మూసీ నది పరీహహక ప్రాంతాన్ని కబ్జా నుంచి కాపాడండి

- మంచిరేవుల గ్రామస్తులు నార్సింగి మున్సిపాలిటీ కమిషనర్ టి. ప్రవీణ్ కుమార్ రెడ్డికి ఫిర్యాదు




**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 15 (జనం సాక్షి) :** గండిపేట మండలం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవుల ఓఆర్ఆర్ మూసి పరివాక ప్రాంతంలో రాజపుష్పా ప్రాపర్టీనిర్మాణ సంస్థ కబ్జాకు పాల్పడుతుందని గురువారం నార్సింగి పురపాలక సంఘం కమిషనర్ టి. ప్రవీణ్ కుమార్ రెడ్డి కి నార్సింగి గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు లేఖలో పేర్కొన్న విధంగా మూసీ పరివాహక ప్రాంతం సమీపంలో నిర్మాణాలు కొనసాగించడంతో పాటు ఇదే అదునుగా నాల పరివాహక ప్రాంతం భూమిని కబ్జా చేయడం కోసం నాలాలో పెద్ద పెద్ద పెద్ద బండ రాళ్లు, వారి ప్రాజెక్టులో తొవ్విన మట్టిని నాలాను రాత్రుళ్ళు జెసిబి లతో పూర్తిగా నింపి నాలాను కనుమరుగు చేస్తున్నారని ఈ నాలా కబ్జాపై రాజపుష్పా నిర్మాణ సంస్థ యాజమాన్యంపై చర్యలు తీసుకొని భావితరాల ప్రజలకు వారసత్వంగా మూసీని పరిరక్షించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మంచిరేవుల గ్రామస్తులు సిహెచ్ సాయికుమార్, మైలారం రంజిత్, ఏర్పుల నర్సింగరావు, కొత్త ప్రవీణ్ కుమార్ జి ప్రభాకర్ పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన రంగశాయిపేట విద్యార్థులు



**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 15 (జనం సాక్షి) :** వరంగల్ నగరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల రంగశాయిపేటలో 8వ తరగతి చదువుతున్న సంగ కల్పన దేవి, గుర్రం చందన తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు వి.రామకృష్ణారెడ్డి మరియు పిఈటి గోగు నారాయణ తెలిపారు. ఈనెల 16వ తేదీ నుంచి 19వ తేదీ వరకు సూర్యాపేట జిల్లా లోని చింతలపాలెం లో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారని వారు తెలిపారు.లి లిఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి,శార్వాణి, కృష్ణ మోహన్, కిరణ్ కుమార్, రంగాచారి ,సుహాసిని, ఉమారాణి శ్రీనివాస్, సుజాత ,సాంబయ్య ,దేవేందర్ రెడ్డి అభినందించారు.

# అవయవ దానంపై అవగాహన పెంచండి



మనిషి చనిపోయిన తరువాత మన భౌతిక శరీరానికి వీలున్నంత త్వరగా అంత్యక్రియలు చేయాలి.లేకపోతే బ్యాక్టిరియా వ్యాప్తి జరుగుతుంది.ఆ భౌతిక శరీర పరిసరాలలో ఉన్నవారికి ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉంటుంది. మరణం తరువాత అప్పటి వరకు పిలువ బడిన అతను,ఆమె,సర్,మేడం మొదలైన పదాలు స్థానంలో ఆ బాడీని తీసేయండి,ఆ శవ సంస్కారం ఎప్పుడు అంటూ ఉంటారు.కనుక మరణానంతరం మన భౌతిక శరీరం పై బంధు మిత్రులకు ఎంత మమకారం ఉన్నా...ఆ శవానికి తమ కుల,మత ధర్మాలను అనుసరించి అంతిక్రియలు నిర్వహించక తప్పదు. అయితే ఇప్పుడు వైద్య శాస్త్రం బాగా అభివృద్ధి చెందింది.మొన్నటి వరకు మనకు బాగా పాపులర్అయింది 'రక్తం దానం'.(ప్లాస్మా)దానం కూడా.ఈ రక్తాన్ని ఆరోగ్యవంతుల నుండి సేకరిస్తారు. బ్లడ్ బ్యాంకుల్లో సురక్షిత పద్ధతుల్లో బ్లడ్ గ్రూపులవారీగా నిలువచేసి సకాలంలో అవసరమైన రోగులకు అంధించటం వల్ల లక్షలాదిమంది బ్రతికి బట్టకట్టగలిగారు. ముఖ్యంగా రక్త క్షీణత (హెమరోహాజిక్), రక్తలేమి(ఎనిమియా),తలసేమియా, 'లుకేమియా' మొదలైన వ్యాధులతో బాధ పడేవారికి,యాక్సిడెంట్లు జరిగినప్పుడు, ఇతర సర్జరీల సమయంలో ఎంతో రక్తస్రావం జరుగుతుంది. అటువంటి వారికి ఈ రక్తదానంతో మళ్ళీ జీవం పోయటంతో రక్తదాన పాత్ర చరిత్ర సృష్టించింది. ఈ విషయాన్ని ఛాలంజ్ గా తీసుకొని చిరంజీవి బ్లడ్ బ్యాంక్,రెడ్ క్రాస్ సొసైటీ,లయన్స్ క్లబ్,రోటరీ క్లబ్ లు,ఇతర అనేక స్వచ్ఛంద సంస్థలు విశేష కృషి చేసి లక్షలాదిమంది ప్రాణాలను కాపాడారు.ఆ సేవ ఇప్పటికీ నిరంతరంగా కొనసాగుతుంది.అనేక మంది ప్రముఖుల,సంస్థల జన్మదినోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా రక్త దాన శిభిరాలను నిర్వహిస్తున్నారు.ఈ క్యాంపుల్లో యువతీ,యువకులు, విద్యార్ధలు,ఎన్ సీసీ,యన్ ఎస్సెస్ మొదలైన వారు ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేస్తున్నారు.ఇది శుభ సూచకం.

ఇటీవల, రక్తదానంతో పాటు 'అవయవ దానం','శవ దానం',మొదలైనవి కూడా ఇప్పుడు బాగా ప్రచారంలోకి వస్తున్నాయి. వైద్యశాస్త్రంలో నూతన ప్రయోగాల ఫలితంగా మొక్కలకు అంటు కట్టినంత లాఘవంతో డాక్టర్లు సర్జరీలు చేస్తున్నారు. బ్రేయిన్ డెడ్ అయిన వ్యక్తుల నుంచి లేదా యాక్సిడెంట్ అయి మరణించిన వ్యక్తుల నుండి కీలకమైన శరీర అవయవాలను, వారికుటుంబ సభ్యుల అనుమతితో సేకరిస్తున్నారు.ఈ అవయాలను అవసరమైన వారికి సర్జరీ ద్వారా' ట్రాన్స్ ప్లాంట్ చేసి ' ఆ రోగుల ప్రాణాలను కాపాడుతున్నారు.ముఖ్యంగా కళ్ళు,గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు మొదలైన కీలక అంగాల ట్రాన్స్ ప్లాంటేషన్ సర్జరీలు బాగా ఊపందుకున్నాయి.ఈ అవయవాలను వీలైనంత వేగంగా సురక్షిత పద్ధతుల్లో భద్రపరచి, సుదూర ప్రాంతం నుండి వివిధ రవాణా సాధనాల ద్వారా ట్రాఫిక్ జామ్ లేకుండా 'గ్రీన్ ఛానల్' ఏర్పరచి, అంబులెన్స్ ద్వారా,డ్రోన్ల ద్వారా తరలించి సకాలంలో ఆస్పటల్స్ లో సర్జరీ చేసి రోగులను పునర్జీవితం ఇస్తున్నారు. వైద్య విధ్యార్ధులకు(అనాటమీ డిసెక్షన్) ప్రయోగాల కోసం 'శవ దానం' అనే భావనకూడా ప్రజలలో బాగా పాపులర్ అవుతుంది.ప్రముఖ ప్రజాకవి కాళొజీ తన పార్ధివదేహాన్ని కాకతీయ మెడికల్ కళాశాలకు ఇవ్వాలని ముందుగా నిర్ణయించారు.అలాగే వారి అభిమానులు వారి మాటను నిలబెట్టారు. అలాగే కమ్యూనిస్ట్ నాయకులు, ఇతర ప్రముఖులు కూడా ఇదే మార్గాన్ని అనుసరించారు.

'మానవ సేవే.. మాధవ సేవ' కనుక, మన శరీరంలోని (రక్తం,ప్లాస్ మా,ఇతర శరీర అవయవాల దానం అవసరంలో ఉన్న వారికి సకాలంలో అంధించడం ద్వారా ఎంతో మందిని బ్రతికించటమే కాకుండా వారి శరీరంతో కలిసి దాతలు కూడా మరికొంత కాలం జీవించేఅవకాశం ఉంటుంది. నిజానికి, మరణానంతరం భౌతిక శరీరాన్ని దహనం చేసినా? సమాధి చేసినా? ప్రయోజనం లేదు.మన దేశంలో కుల,మత సంప్రదాలప్రకారం,తరతరాలుగా ఈతంతు మన కుటుబాలలో జరుగుతూనే ఉంది. ఒకప్పుడు సైన్స్ ప్రయోగాలు అంతగా అభివృద్ధి చెందలేదు.కానీ ఇప్పుడు సైన్స్ బాగా అభివృద్ధి చెందింది.కీలక అవయవాల ట్రాన్సిప్లాంటేయన్ ఆపరేషన్లు విదేశాలలో ముందుగా ప్రాచుర్యంలోకి వచ్చింది. ఇప్పుడు అవయవ మార్పిడిని మన దేశంలో కూడా అనేక ముఖ్య నగరాలలో చేస్తున్నారు.మన హైదరాబాద్ లో యశోదా,అపోలో,కిమ్స్,మొదలైన కార్పొరేట్ హస్పటల్స్ లోనూ, నిమ్స్, ఉస్మానియా మొదలైన ప్రభుత్వ ఆస్పటల్స్ లో కూడా తరచుగా జరుగుతున్నాయి.వాటి వార్తా విశేషాలను పత్రికలలో,టివిలో చూస్తున్నాము. కానీ,ఈ మరణం తరువాత "భౌతిక శరీర దానాన్ని" గురించి, "శరీర అవయవ దానాల" గురించి గానీ ఇంకా మన సంప్రదాయ సమాజంలో ప్రజలకు సరైన అవగాహన కల్పించ వలసి ఉంది. "అవయవ దానాల గురించి", "శవ దానాల" గురించి చాలా మంది ప్రజలకు తెలియదు.కొద్దిమంది విద్యావంతులకే తెలుసు. కొంతమంది చదువుకున్న వారు కూడా కుటుంబ ఆచారాలు,మత ఆచారాల ప్రభావలకు లోనై అవయవ దానాలకు,శవ దానాలకు ముందుకు రావటం లేదు. అన్నిదానాల కన్నా ఈ 'అవయవ' దానాలు అవసరమైన వారికి ప్రాణ దానం చేస్తాయనే అవగాహన లేదు. ఇలా కుటుంబ సభ్యుని శరీరాన్ని ఆసిపటల్స్ కు, మెడికల్ కాలేజీలకు ఇస్తే దహనం చేస్తే ఖర్చు అవుతుందని ఇలాచేశారని బంధువులు,స్నేహితులు, లోకం ఏమనుకుంటుందో ననే అపోహలో చాలా మంది ఉన్నారు.నిజానికి అవయవ దానం పట్ల విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలి.యువతీ యువకుల విద్యా సిలబస్ లో చేర్చాలి. వీటికి సంబంధించిన ప్రొసీజర్ లో కూడా సరళంత (ఫ్లెక్సిబులిటీని) తీసుకురావాలి. ఈవిషయంలో మన రక్త సంబంధికులు,ఇతర బంధువుల సహకారం తప్పనిసరి.అప్పుడే, ఇలాంటి కార్యక్రమాలు విజయవంతం అవుతాయి. ఈ ప్రచార కార్యక్రమాన్ని ఇంకా ఉధృతం చేయ్యాలి. విద్యావంతులు,మేధావులు, రాజకీయ నాయకులు,సినిమా నటీ,నటులు, క్రీడా కారులు, వైద్యులు,స్వచ్ఛంద సంస్థలు తరచుగా బహిరంగ సభలు పెట్టి ప్రజలకు ఈవిషయంలో అవగాహన పెంచాల్సిన బాధ్యత ఉంది.



ఇందులో ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా పాత్ర చాలా శక్తివంతమైనది. ఈ ప్రచార,ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలకు ఎంత ఎక్కువ అవగాహన కల్పిస్తే అంత ప్రయోజనం ఈ సమాజానికి కలుగుతుంది.ఈ విషయంలో అలసత్వం ఎంతమాత్రం పనికిరాదు.

డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్
9849328496

# గ్రామీణ భారత్‌బంద్‌లో అన్నదాత!

గ్రామీణ భారత్ లో రైతు లేకుండా ప్రపంచమే లేదు! ఉండదు!అలాంటి రైతన్నలు ఢిల్లీ బార్డర్ ల వద్ద మూడు రోజుల నుంచి ఎమ్మెస్పి, రుణ మాఫీ లాంటి పలు డిమాండ్ల సాధనకోసం ఆందోళనకు దిగిన నేపథ్యంలో భారత్ బంద్ జరగనున్నది.బీజేపీ నెత్రుత్వం లోని కేంద్ర ప్రభుత్వం విధానాలకు నిరసనగా భారత్ బంద్ కు సకల సంఘాలు అన్ని పిలుపు నిచ్చాయి! జంగ్ సైరన్ మోగించాయి. కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలని కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై చార్జీట్ ప్రకటిస్తూ లక్షలాది కుటుంబాల ఇంటింటికి వెళ్లి క్యాంపెయిన్ చేయాలని 2024 ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ నిర్వహించాలని జెయింట్ ఫ్లాట్ ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఉద్యోగ సంఘాలు అఖిలభారత ఫెడరేషన్లు మరియు సంయుక్త కిసాన్ మోర్చా అఖిలభారత స్థాయిలో నిర్ణయించాయి. తెలంగాణ రాష్ట్రంలో కార్మికుల సమ్మె గ్రామీణ బందును జయప్రదం చేయాలని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి.

కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారానికి వచ్చి పది సంవత్సరాలు పూర్తయింది అయినా రైతాంగ కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదు.పైగా భారత్ వెలిగిపోతుందంటూ అత్యధిం ఆగయే అంటూ విశ్వగురు అంటూ ఆత్మానిర్బర్ భారత్ అంటూ మేకిన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలు ఇచ్చిన ఏమీ ఒరగలేదు.బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీనిచ్చారు.నేడు ఉద్యోగ కల్పన పడిపోయింది నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరింది శ్రామికుల నిజవేతనాలు 20% తగ్గిపోయాయి.ప్రపంచంలోని 125 దేశాల్లో ఆకలిలో భారత్ 11వ స్థానంలో ఉంది. మానవాభివృద్ధిలో 191 దేశాల్లో ఇండియా 132వ స్థానంలో ఉంది.హ్యాపీనెస్ ఇండెక్స్ ప్రకారం సంతోష జీవన సూచి 2023 ప్రకారం 150 దేశాల్లో భారత్ 160 స్థానంలో ఉంది బిజెపి నరేంద్ర మోడీ విధానాల వలన కార్పొరేట్ సంస్థల లాభాలు గరిష్ట స్థాయికి చేరాయి 2023లో పాలకులు కార్పొరేట్లకు రెండో పాయింట్ 14 లక్షల కోట్ల బ్యాంకు రుణాలను నాఫీ చేశారు.2019 2022 మధ్యకాలంలో ఒక్క శాతంగా ఉన్న బడా కార్పొరేట్ల వాస్తవ ఆదాయం 30 శాతం వృద్ధి చెందగా పేద పేదల వాస్తవ ఆదాయం 11% పడిపోయింది.ధరలను నియంత్రిస్తామని వాగ్దానం చేసిన బిజెపి ప్రభుత్వ హయాంలోనే ధరలు కనివిని ఎరుగని రీతిలో 30 నుండి 56% వరకు పెరిగాయి పెట్రోలు ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం పన్నుల వాటాను 243 శాతానికి పెంచింది ఉద్యోగాలు అందుబాటులో లేనందున స్వయం ఉపాధిలో సరైన వేతనం లేని కార్మిక కుటుంబాలు పెరుగుతున్నాయి. స్విస్ బ్యాంకు నుండి నల్లధనాన్ని వెనక్కు తెచ్చి పేదవారి బ్యాంకు ఖాతాలో 15 లక్షలు డిపాజిట్ చేస్తామన్న మాటను మరిచిపోయారు మోడీ విధానాల వల్ల మధ్యతరగతి ప్రజల జీవితాలు అతలాకుతల బతుకులుగా మారాయి.

దేశంలోని జాతీయ పరిశ్రమలను కార్పొరేట్ దేశ స్వదేశీ కంపెనీలకు అమ్మివేస్తూ, ప్రైవేటీకరిస్తూ కార్పొరేట్ సేవలు కేంద్ర ప్రభుత్వం తరిస్తున్నది. కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా చేయడానికి 44 చట్టాలను నాలుగు కోట్లకు కుదించి కార్మిక వర్గాన్ని ప్రైవేటు యజమాన్యాల



కాళ్ల కింద బానిసలుగా మార్చివేసింది. ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచింది. ప్రభుత్వ రంగ పరిశ్రమల్లో 100% వాటాలను అమ్మివేసింది. సింగరేణిలో నాలుగు బొగ్గు బ్లాక్ లను వేలం వేయడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నది.ప్రైవేట్ వాళ్లకు కొన్నింటిని ఇప్పటికే ఇచ్చేసారు.తెలంగాణ లో రాష్ట్రం కు గుండె కాయ అయిన సింగరేణి భవిష్యత్తు కు బొగ్గు బ్లాక్ ల అవసరం అనివార్యం! కొత్త బొగ్గు బ్లాక్ ల కోసం సింగరేణి యాజమాన్యం ప్రయత్నం వేగవంతం చేసింది. మరో వైపు కార్మికులు మధ్యతరగతి ప్రజల్లో అత్యధికులు పాలసీదారులుగా ఉన్న ఎల్ఐసి వాటాలను అమ్మేందుకు తెగబడింది. కార్పొరేట్లు ఎగ్గొట్టిన రుణాలతో ప్రభుత్వ రంగ బ్యాంకులను నిర్వీర్యం చేస్తున్నది. ఈ విధానాలు ఉద్యోగుల భద్రతతో పాటు దేశ ఆర్థిక స్వావలంబనకే ముప్పు తెస్తున్నాయి. అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసింది.

గ్రామీణ ప్రాంతాల్లో కొద్దో గొప్పో ఉపాధి దొరుకుతుందంటే అది ప్రజా పోరాటాలతో పాటు పార్లమెంటులో వామపక్షాల కృషి వల్ల వచ్చిన ఉపాధి హామీ పథకం వల్లనే ఈ పథకాన్ని కూడా ఎత్తివేయాలని బిజెపి ప్రభుత్వం కుట్రలు పన్నుతున్నది. కూలీలకు జీవనాధారంగా ఉన్న ఈ పథకానికి బడ్జెట్ తగ్గించారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరించేందుకు నిరాకరిస్తున్నారు ప్రతి వ్యక్తికి 200 రోజుల పని రోజుకు 600 రూపాయల రోజువారి వేతనం ఇవ్వాలన్న డిమాండ్ ను ఖాతరు చేయడం లేదు. దళితులు, గిరిజనులు బలహీన వర్గాల ప్రజల కోసం 40 సంవత్సరాల నుండి కొనసాగుతున్న స్కీములను బలోపేతం చేయడం లేదు. దేశంలో సుమారు కోటిమంది పనిచేస్తున్న కేంద్ర స్కీములకు ప్రభుత్వం నిధుల్లో కోత పెట్టింది. ఐఎల్ఓ తీర్మానం ప్రకారం వీరిని కార్మికులుగా గుర్తించడం, కనీస వేతనాలు చెల్లించడం,అమలు చేయడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత, వీటిని అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తున్నది.

2014లో ఎమ్ ఎస్.స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతులు పండించిన పంటకు ఎంఎస్పి, మినిమం సపోర్ట్ ప్రైస్ చెల్లిస్తామన్న హామీని బిజెపి ప్రభుత్వం నిలబెట్టుకోలేదు. అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర ఏసి 2 ప్లస్ 50 శాతం ఉండేలా చట్టబద్ధత కల్పించాలని కేరళ తరహా రుణవి విమోచన చట్టం తీసుకురావాలని అన్ని బ్యాంకింగ్ సంస్థల నుంచి ఒకేసారి రుణమాఫీ చేయాలని, విద్యుత్ సవరణ చట్టం ద్వారా విద్యుత్ రంగా ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని మూడు రైతు చట్టాల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని, సుదీర్ఘకాలంగా సంయుక్త కిసాన్ మోర్చా చేస్తున్న డిమాండ్ ను పట్టించుకోలేదు. రైతులు మరో సారి ఢిల్లీకి కదిలి రాగా వారి మీద శత్రువుల మీద దాడి చేసినట్లు డ్రోన్ల తో టియర్ గ్యాస్ ను పై నుంచి ప్రయోగించడం,రబ్బర్, ప్లాస్టిక్ బుల్లెట్ లు కురిపించడం,అరెస్ట్ లు చేయడం, లాఠీ ఛార్జ్ లు చేయడం న్యాయమా?ఇలా చాలా మంది వందల్లో గాయపడ్డారు. షంబు బోర్డర్ లో కండ్ల మీద, ముఖం మీద, కడుపులో, వీపులో, తలపై, కాళ్లకు, చేతులకు, ఛాతి పైన అన్నీ గాయలే!డ్రోన్ల ను ఎదుర్కొడానికి రైతులు పతంగులు ఎగురెస్తున్నారు. దేశానికీ పట్టెడు అన్నం పెడుతున్న అన్న దాతను ఏడ్పించడంను ప్రజాస్వామ్యం అంటారా! కార్పొరేట్ అనుకూల నయా ఉదారవాద ఎజెండాను దూకుడుగా ముందుకు తీసుకెళ్తూనే కార్పొరేట్ మతోన్మాద శక్తుల వైఫల్యాలు రోజు వారి సమస్యలను దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నాయి ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించి తమకు వ్యతిరేకంగా గొంతు ఎత్తిన ప్రతిపక్షాలను ఉద్యమకారులను అణిచివేస్తున్నది.సిబిఐ ఈడి,ఐటి వంటి సంస్థలను వారి జేబు సంస్థలుగా ఉపయోగించుకొని వాటి స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తున్నది ప్రశ్నించే మీడియాను లొంగదీసుకుని అణిచివేస్తున్నది. హక్కులకై పోరాడే వారిపై నిర్బంధం ప్రయోగిస్తూ ఉప్పలాంటి చట్టాలను ప్రయోగించి నిర్బంధిస్తున్నారు. భారత రాజ్యాంగాన్ని అందులో పొందుపరిచిన లౌకికవాదాన్ని తారుమారు చేస్తూ హిందూ రాజ్య స్థాపన లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ తన ఎజెండాను ముందుకు తీసుకెళ్తుంది. నిరుద్యోగం, ధరల,పెరుగుదల పేదరికం ఆకలి, మొదలైన కీలక అంశాలను ప్రజల దృష్టి నుండి మరల్చడానికి ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోని మతతత్వ శక్తులు ఇప్పుడు ప్రజల్లో ఒక వర్గం ప్రజల మనోభావాలను రాజ్యాంగానికి,లౌకిక విలువలకు తిరోధకాలిస్తూ మొత్తం ప్రభుత్వ కార్యక్రమంగా పీఎం మోడీ తన భజన గా మార్చివేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసమే ఈ తంతు ఇలాంటి స్వార్థపూరిత ప్రయత్నాలను కార్మికులు రైతులు కూలీలు సాధారణ ప్రజానీకం అర్థం చేసుకొని ప్రతిఘటించాలని కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. కార్మిక వర్గ ప్రజల ఐక్యత కాపాడాలి. ప్రజా సంపదను సహజ వనరులను విదేశీ దోపిడీదారులకు దోచిపెట్టకుండా ప్రతిఘటన పోరాటాలను ముందుకు తీసుకెళ్లాలని, ఐఎఫ్టియు, ఏఐటీయూసీ -ఐఎన్ టియుసి, -హెచ్ఎమ్మెఎస్ -బిఆర్ టియు, ఏఐయుటియుసి -సిసిజేయు డబ్ల్యూ -ఏఐఈఎఫ్, బ్యాంక్స్ -ఐఎన్ఎస్యుఆర్ ఈఎన్ఎస్‌లు పిలుపునిచ్చాయి! రైతుల న్యాయ పోరాటాన్ని అప్రజాస్వామ్యంగా, రాజ్యాంగానికి విరుద్ధంగా బారి కెడ్లతో, డ్రోన్లతో అణిచి వేయడాన్ని పౌరులు అందరూ వ్యతిరేకించాలి!ఈ రోజు కాకుంటే రేపు మిగులదు! రైతులు రైలు చెక్క జామ్ గురువారం భారీగా జరిగింది. భారీగా ట్రైన్స్ నిలిచి పోయాయి. మెట్రో స్టేషన్స్ కు తాళాలు పడ్డాయి.కాంగ్రెస్ భారత్ బంద్ కు మద్దతు ప్రకటించింది. దేశంలోని రైతు సంఘాలన్నీ ఒక్కటి అయ్యింది.



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

# నేడు సమ్మె, గ్రామీణ భారత్‌బంద్ ఎందుకోసం?

దేశంలో పెట్టుబడిదారీ విధానం తీవ్ర సంక్షోభంలోకి వెళ్ళింది. దీని నుండి బయటపడడం కోసం కార్మిక వర్గం, రైతాంగం ఉద్యోగులు, ప్రజలపై భారాలు (పన్నులు) వేయడం, ఉద్యోగుల జీతభత్యాల్లో కోతలు విధించడం తప్ప ప్రభుత్వాలకు మరో మార్గం లేదు. దీంట్లో భాగంగానే బిజెపి ప్రభుత్వం డీజిల్, పెట్రోల్ నిత్యవసర వస్తువులు ధరలను పెంచింది జీఎస్టీ విధించింది. ప్రైవేటీ కరణ వేగవంతం చేసి కార్మికుల శ్రమను దోచుకుంటుంది. ఈ పరిస్థితుల్లో ఉద్యోగ, కార్మిక వర్గాలకు ప్రతిఘటన (పోరాటం) తప్ప వేరే మార్గం లేదు. అందుకోసమే ఈ నెల 16న దేశవ్యాప్త సమ్మె భారత గ్రామీణ బంద్ జరగబోతుంది. దేశంలో ఉన్న 2022 ప్రభుత్వ లెక్కల ప్రకారం( 52 38 39 158) మంది కార్మికులు, ఉద్యోగ సంఘాల ఫెడరేషన్లు, రైతులు, వ్యవసాయ కార్మికులు ఈ సమ్మెలో భాగస్వాములు అవుతున్నారు. ఉత్పత్తి రంగంలో పనిచేసే కార్మికులతో పాటు రాష్ట్ర రంగాల్లో పనిచేసే అంగన్వాడీ ఉద్యోగులు ఆశాలు, మధ్యాహ్న భోజనం కార్మికులు వివోఏలు, మెప్మా ఆర్పీలు, గ్రామపంచాయతీ కార్మికులు, మున్సిపల్ కార్మికులు అసంఘటిత రంగంలో పనిచేసే భవన నిర్మాణ కార్మికులు, హమాలీలు ఆటో, ఉబర్, ఓలా క్యాబ్ డ్రైవర్స్, ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్, బీడీ కార్మికులు, పెట్రోల్ బంకుల్లో పనిచేసే కార్మికులు, ఫుట్ పాత్ తోపుడుబండ్ల కార్మికులు, ప్రైవేట్ కాలేజీల్లో పనిచేసే టీచింగ్, నాన్ టీచింగ్ వర్కర్స్ ప్రైవేట్ హాస్పిటల్స్ లో పనిచేసే వర్కర్స్, షాపింగ్ మాల్స్ లో పనిచేసే వర్కర్స్, స్విగ్గి, జొమాటో మొదలగు రంగాల్లో పనిచేసే, కార్మికులు ఇప్పటికే సమ్మె శంఖారావం పూరించారు.ఈ బంద్ లో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వివిధ రాజకీయ పార్టీలు, స్వచ్ఛందంగా పాల్గొంటామని ప్రకటించాయి. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన 10 సంవత్సరాలలో ప్రజలను మోసం చేయడం కోసం, అచ్చేదిన్ ఆయేగ, ఆత్మ నిర్భరభారత్, మేకిన్ ఇండియా లాంటి అనేక నినాదాలు ఇచ్చింది. కానీ ఆచరణలో ప్రజలకు ఒరిగిందేమీ లేదు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, నిరుద్యోగులను మోసం చేశారు. విదేశీ స్విస్ బ్యాంకుల్లో ఉన్న నల్లధనాన్ని తెచ్చి ప్రతి కుటుంబానికి 15 లక్షలు అకౌంట్లో వేస్తామని చెప్పిన వాగ్దానాన్ని తుంగలో తొక్కారు. ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచారు. బీజేపీ ప్రభుత్వానికి పార్లమెంట్ లో మంద బలం ఉంది కదా అని, మన పూర్వీకులు కొట్లాడి ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చారు. దీనివలన అధికారికంగానే 12 గంటల పనిని అమలు చేస్తున్నారు. సమ్మెహక్కును కాల రాస్తున్నారు. యూనియన్ పెట్టుకునే హక్కు కూడా లేకుండా చేసి, కార్మికులను కట్టు బానిసలుగా మార్చేశారు. ఈ మధ్యకాలంలో విద్యుత్ సవరణ బిల్లును కూడా మార్చేశారు. అంతేకాదు దేశానికి అన్నం పెట్టే రైతన్నలపై బడా కార్పొరేట్ శక్తుల కన్ను పడ్డది. అందువలన వ్యవసాయ రంగంలో 3 కొత్త చట్టాలను తెచ్చారు. దీనిపై ఆగ్రహించిన రైతన్నలు గతంలో సంవత్సరం పాటు దేశ రాజధాని ని నిర్బంధించి పెద్ద పోరాటాన్ని కొనసాగించారు. ఈ పోరాటంలో దాదాపు 750 మంది రైతులు మరణించారు. అయినా మొక్కవోని దీక్షతో పోరాటాన్ని కొనసాగించారు. తప్పనిసరి పరిస్థితుల్లో కేంద్ర బిజెపి ప్రభుత్వం చట్టాలను ఉపసంహరించుకుంది. గతంలో ఇచ్చిన మాట ప్రకారం మూడు నల్ల చట్టాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, కనీస మద్దతు ధర అమలు చేయాలని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మళ్లీ ఈనెల 13న రైతులంతా కలిసి ఢిల్లీని ముట్టడించారు. ఇది సహించని బిజెపి ప్రభుత్వం రైతులపై లాఠీ ఛార్జ్ చేసింది. డ్రోన్ల ద్వారా భాష్ప వాయువు ప్రయోగించింది. రోడ్లపై ఇనుప కంచెలు వేసింది. అయినా మడమ తిప్పని పోరాటాన్ని కొనసాగించారు. మోడీకి సవాల్ విసిరారు. అందుకే ఈనెల 16న దేశంలో ఉన్న రైతులంతా కలిసి గ్రామీణ బంద్ కు పిలుపునిచ్చారు. గ్రామాల్లో వర్షాభావ పరిస్థితుల వలన కూలీలకు ఉపాధి లేక వలసలు వెళ్లేవారు. దీనిని గమనించిన వామపక్ష పార్టీలు యూపిఏ -1 ప్రభుత్వంతో కొట్లాడి, గ్రామీణ ఉపాధి హామీ చట్టం తెచ్చారు. దీనివలన గ్రామాల్లో ఉన్న కూలీలకు 100 రోజుల పని అమలు జరుగుతుంది. దీనిని 200 రోజులకు పెంచాలని పట్టణ ప్రాంతాల్లో కూడా ఉపాధి హామీ పనిని ప్రారంభించాలని, రోజు కూలి 600 రూపాయలు అమలు చేయాలనీ, పని ప్రదేశంలో కనీస వసతులు సౌకర్యాలు కల్పించాలని, వ్యవసాయ కార్మికులు 16 జరిగే సమ్మె గ్రామీణ బంద్ లో పాల్గొంటున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ట్రక్కులు, ఆటోలు ప్రైవేటు వాహనదారులందరూ సమ్మెబాట పట్టారు. పది సంవత్సరాల కాలంలో బిజెపి ప్రభుత్వం పబ్లిక్ సెక్టార్ ను తెగ నమ్ముతున్నది. పెట్టుబడిదారులకు బడా బాబులకు బ్యాంకుల్లో లోన్లు ఇచ్చి బ్యాంకింగ్ రంగాన్ని దివాలా తీయించింది. పేదలు మధ్యతరగతి వారు తన కష్టార్జితం దాచుకున్న ఇన్సూరెన్స్ రంగంలో కూడా వాటాలను ప్రైవేటు వ్యక్తులకు అమ్ముతున్నది. సహజ సంపద అయిన అడవులను, బొగ్గు గనులను పెట్టుబడిదారులకు దారా దత్తం చేస్తున్నది. ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని ప్రైవేటు వారికి అప్పజెప్పడం కోసం (మానిటైజేషన్ పైప్ లైన్) అనే ముద్దు పేరు పెట్టారు. ఇది చాలా దుర్మార్గం. అందుకే పబ్లిక్ సెక్టార్ లో పనిచేసే ఉద్యోగులు కూడా ఈ సమ్మెలో భాగస్వాములు అవుతున్నారు. తమ కష్టార్జితం దాచుకున్న సొమ్ము ( పెన్షన్) పాత పద్ధతిని అమలు చేయాలని నెలకు పదివేలు పెన్షన్ ఇవ్వాలని పెన్షన్ దారులు ఈనెల 16న జరిగే సమ్మె పాల్గొంటున్నారు. సీబీఐ, ఈడి లాంటి సంస్థలను బిజెపి స్వార్ధ రాజకీయాలకు వాడుకొని, వాటి స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తుంది. ప్రశ్నించే వారిని దేశద్రోహులుగా ముద్ర వేసి, అక్రమ కేసులు బనాయించి ఏళ్ల తరబడి జైళ్ళ ల్లో నిర్బంధిస్తున్నారు. అధికార దాహంతో ఉన్న బిజెపి ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదు. సైన్స్ రంగాన్ని దివాలా తీయించి, మత విద్వేషాలను మూడ ఆచారాలను రగిలిస్తుంది. కులాల మధ్య మతాల మధ్య అగ్గిరాజేస్తుంది. ప్రజాస్వామ్యాన్ని లెక్కచేయకుండా అపహస్యం చేస్తుంది. లౌకిక విలువలకు తూట్లు పొడుస్తున్నది. రాజ్యాంగాన్ని ఖాతరు చేయడం లేదు.ఈ దేశంలో ఉన్న మీడియాను మరియు సోషల్ మీడియాను తన గుప్పిట్లో పెట్టుకుని అబద్దాలను, అవాస్తవాలను ప్రజలపై బలవంతంగా రుద్ది మభ్యపెడుతుంది. కోట్లాదిమంది కార్మికుల శ్రమతో పోగుబడుతున్న సంపద కొద్దిమంది వ్యక్తుల చేతుల్లోకి వెళ్లి వారు భోగభాగ్యాలను అనుభవిస్తున్నారు. శతకోటీశ్వరులుగా మారుతున్నారు. కానీ సంపదకు మూలమైన కార్మిక వర్గం మాత్రం సంవత్సరాలకొద్ది పేదరికంలోనే మగ్గుతుంది. పాలకుల విధానాలు మారకుండా ప్రజల జీవితాల్లో మార్పు రాదు. ప్రజలు ఎదుర్కొంటున్న దైనందిన సమస్యలు, రైతు సమస్యలు ఉద్యోగుల సమస్యలు కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే ఐక్య పోరాటం తప్ప మరో మార్గం లేదు. అందుకే ఈనెల 16న జరిగే సమ్మె భారత గ్రామీణ బంద్ దేశ చరిత్ర పుటల్లో మరో మైలురాయిగా నిలవబోతోంది.



ఎర్ర అశోక్
9490098598

# తమిళ రాజకీయంలో దళపతి విజయ్

ప్రజాస్వామ్య భారత దేశంలో విభిన్న రాష్ట్రాలు, ప్రాంతాలు వివిధ రకాల రాజకియ పార్టీలు ఉన్నాయి, అందులో ఒక్కో ప్రాంతానికి ఒక్కో చరిత్ర ఉంటుంది, అందులో దక్షిణా భారత దేశంలో తమిళనాడు రాజకీయం కూడా బిన్నంగా ఉంటుంది, ఇప్పుడు మరో హిరో దళపతి విజయ్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి దిగారు, ఏకంగా పార్టీ స్థాపించారు, దళపతి విజయ్ అందరికి తెలిసిన మూవీ స్టార్, తమిళనాడు లో అగ్ర కథానాయిక లలో ఒకరు తను, గత వారం క్రితం తన రాజకీయ పార్టీ పేరుగా "తమిజగ వెట్రి ఖజకం" ఖరారు చేసారు, రానున్న 2026 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రత్యక్షంగా పోటీ చేయనున్నారు అని తెలిపారు, 2024 లోక్ సభ లో కూడా పోటీ లేదని, పార్టీ పెట్టిన తరువాత ఎలాంటి సినిమాకు ఒప్పుకోలేదని, ఉన్న సినిమా పూర్తి అయిన తరువాత పూర్తి స్థాయిలో ప్రత్యక్ష రాజకీయాల్లో ఉంట అని, అదేవిధంగా నా జీవితాన్ని తమిళనాడు ప్రజలకు అంకితం చేస్తా అని చెప్పారు, ఇదొక్కటే మార్గం ద్వారా నేను నా ప్రజలకు ఇవ్వగలిగినది,అని అన్నారు.

**కథానాయకులు రాజకీయాలు:** గతంలో తమిళనాడు రాజకీయాలు గమనిస్తే అందరు సినిమా రంగంలో అగ్ర కథానాయకులు రాజకీయంలో రాణించారు, అందులో ఎంజీ రామచంద్రన్, జయలలిత, ఏం కరుణానిధి, సి ఎన్ అన్నదుర్రై, మరియు కెప్టెన్ విజయకాంత్, శివాజీ గణేశన్, శరత్ కుమార్, నెపోలియన్, ఎస్ ఎస్ రాజేంద్రన్, ఉన్నారు, ఎంజీ రామచంద్రన్ బలమైన నాయకత్వం ఏర్పాటు చేశారు, 1972 లో అన్నా డీఎంకే స్థాపించాడు, జయలలిత కూడా స్టాండ్ తీసుకొని పాపులారిటీ సంపాదించారు, అదేవిధంగా కమల్ హాసన్ కూడా 2018 లో రాజకియ పార్టీ పెట్టాడు, "మక్కల్ నీది మయాం" కానీ పార్టీ 2019-2021 ఒక్క సీటు కూడా గెలవలేదు, అదేవిధంగా విజయకాంత్ కూడా 2005 రాజకీయం లో వచ్చిన ఎక్కువ రోజులు నిలదొక్కుకోలేదు, అయన ఇటీవల కాలం లో మరణించారు.

దళపతి విజయ్ అందరికీ తెలిసిన నటుడు, ఇతను ఉదయార్ కమ్యూనిటీ కి చెందినవాడు, మరియు ఇతను క్రిస్టియన్ కూడా, ఇతనికి ఒక ఒక అపవాదు కూడా ఉంది ఒక్కో సినిమాకు 150 కోట్లు పై మాటే తీసుకుంటాడు అని ఉంది, రజినీకాంత్ కూడా ఇటీవల కాలంలో తన రాజకీయ అరగేట్రం తిరస్కరించారు, అదే విధంగా కమాల్ హాసన్ పార్టీ కూడా పెద్దగా ప్రాచుర్యం లోకి రావడం లేదు.విజయ్ కూడా 2026 అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి పదవి కోసం ప్లాన్ చేస్తున్నారు అని తెలుస్తుంది, ఇతను డీఎంకే కి మరియు అన్నా డీఎంకే కి ప్రత్యామ్నాయంగా ప్రజలు నమ్ముతారు అని చెప్పవచ్చు, విజయ్ కూడా తన స్ట్రాటజీ కూడా మహనీయులను బాటలో నడిచే విధంగా వాళ్ళ విధానాలు అనుసరించాలి అని అందులో బి ఆర్ అంబేద్కర్ దలిత్ హక్కులు, పెరియార్ రామస్వామి, కామరాజ్, వీళ్ళందరూ వెనుకబడిన తరగతుల, గురించి, కుల నిర్మూలనకు పోరాటం చేసిన వాళ్ళుగా ఉన్నారు, విజయ్ కూడా "ద్రావిడ" అనే పదం వాడకూడదు అని. నిర్ణయించుకున్నాడు, పార్టీ పేరులో కూడా పెట్టలేదు, విజయ్ కూడా తన నమ్మకం వివిధ రకాల పార్టీల ఓట్ల వల్ల గెలుస్తా అని నమ్మకం పెట్టుకున్నాడు, ఇంతక ముందు విజయ్ కూడా అంటి కరప్షన్ మూమెంట్ 2011 యు జల్లికట్టు లాంటి కి మద్దతు పలికారు, 2018 లో "తుతుకుడి" బాధితులకు వల్ల తల్లితండ్రులకు పరామర్శ చేశారు, విజయ్ కి ముఖ్యంగా తమిళనాడు లో అనుకూలం ఎంటి అంటే తన సినిమాలే, అందులో తను యువకుడు పెద్ద అభిమానులు కల్గిన వ్యక్తి, ఇది సరైన సమయం అని చెప్పవచ్చు, అటు మరాఠీ మూలాలు, బీజేపీ ఆర్ఎస్ఎస్, కూడా తమిళ్ ని డామినేట్ చెయ్యడానికి సన్నాహాలు చేస్తున్నాయి, దీనిని తిప్పి కొట్టే వ్యక్తిగా విజయ్ ముందు ఉంటాడు, అయితే విజయ్ ముందుగా ఏ పార్టీ కి వ్యతిరేకంగా పోటీ చేస్తారో తెలియదు డీఎంకే నా అన్నా డీఎంకే నా? కొత్త వ్యక్తిగా ప్రత్యక్ష పోటీ రూలింగ్ ప్రభుత్వంపై చేస్తేనే బాగుంటుందని చెప్పవచ్చు, డీఎంకే మరియు అన్నా డీఎంకే కి సుమారు 50 ఏళ్ల చరిత్ర ఉంది, సుమారు 30 శాతం మేర ఓటు బ్యాంక్ కలదు, అందులో డీఎంకే ముఖ్యంగా సాంకేతిక పరిజ్ఞానానికి డిజిటల్ రంగానికి ప్రాధాన్యత ఇస్తే, అన్నా డీఎంకే పాపులిస్ట్ పథకాలు కి ప్రధాన్యత ఇస్తుంది, అయితే విజయ్ ఇప్పటి నుండి 2026 సార్వత్రిక ఎన్నికల్లో ( తమిళనాడు) బూత్ స్థాయి కమిటీ లు వేసి, ప్రచారం ముమ్మరం చేయాలి లేకుంటే ముందే డీఎంకే అన్నా డీఎంకే కి గట్టి బలం ఉంది, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు ను ఉత్తేజం చేయాలి, వాళ్ళే గెలుపు కు అవకాశం ఉంటది, మరొక అపవాదు కూడా కలదు విజయ్ పార్టీ బీజేపీ కి వత్తాసు పలుకుతూ ఉంటది అని ఉంది, దీనిపై కూడా క్లారిటీ ఇవ్వాల్సింది, ఇతని విజయ కూడా ఫ్యాన్స్ మీదనే ఆధారపడి ఉంది, ఎంజీఆర్, ఎన్టీ రామారావు లాంటి వారు ఆదర్శంగా తీసుకోవాలి, అతని నిబద్ధత, మరియు పార్టీ బలోపేతం చేయాలని కృషి పట్టుదల ఇవన్నీ ఉంటే గెలుపు కోసం పోరాటం తప్పనిసరి అని చెప్పవచ్చు ఏది ఏమైనా తమిళ రాజకీయం లో ఒక కొత్త మలుపు గా చెప్పవచ్చు.



- కిరణ్ ఫిషర్ అడ్వకేట్,
నేషనల్ ఫోరం ఫర్ పీపుల్స్ ఎంపవర్మెమెంట్ అండ్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,
7989381219

# ఎలోక్ట్రాల్ బాండ్ స్కామే!



ఎలక్టోరోల్ బాండ్స్ మీద సుప్రీం కోర్ట్ రాజ్యాంగ వ్యతిరేకం అని పేర్కొనడం జరిగింది. ఇది అప్రజాస్వామ్యం, ప్రజలు, ఓటర్లు ఏ పార్టీ కి ఎంత ఎవరు ఇచ్చారో, తెలుసుకునే హక్కు ఉందని కోర్ట్ పేర్కొన్నది.2017 లో మనీ బిల్ పేరిట బిల్ తెచ్చి ఎలక్ట్రాల్ బాండ్స్ ద్వారా రాజకీయ పార్టీ లకు ఎవరు ఎన్ని బాండ్స్ కొన్నారు. ఏ కంపెనీ ఫండ్ ఇచ్చింది, తెలియదు. ఎస్బిఐ ద్వారా ఈ బాండ్స్ ఉంటాయి.జనవరి 2018 నుంచి ఈ ఎలక్టరోల్ బాండ్స్ ద్వారా ఫండింగ్ విధానం ప్రారంభం అయింది. ఇలా ఇప్పటిదాకా 27,137 బాండ్స్ కొనుగోలు చేస్తే, దీని ద్వారా 15,946 కోట్లు రాజకీయ పార్టీ ల కు వచ్చాయి. ఇందులో 95 శాతం ఫండింగ్ బీజేపీ కి లభించింది. ఎస్బిఐ, ఎన్నికల కమిషన్, ఆర్బిఐ, ఏడిఆర్ కూడ ఈ విధానాన్ని వ్యతిరేకించినప్పటికి ప్రభుత్వం పట్టించుకోలేదు.విదేశీ కంపెనీలు, షెల్ కంపెనీలు సైతం ఫండింగ్ చేయగా, చందాల బదులు, ఆ కంపెనీ లకు ప్రభుత్వం ఎలాంటి ప్రయోజనం కలిగించింది?ఇది ఒక లీగల్ స్కాం అనక తప్పదు. ప్రభుత్వం ల కూల్చి వేత, ఎమ్మెల్యే ల కొనుగోలుకు, ఎన్నికల కోసం ఈ ఫండింగ్ ను వినియోగిస్తున్నారు అనక తప్పదు. ఈ ఎలక్ట్రాల్ బాండ్స్ చట్టం లో ఎక్కడ కూడ పారదర్శకం లేదు! అనక తప్పదు! ఇది అతిపెద్ద దేశంలోని ప్రజాస్వామ్యం ను చంపేసే విధానం అనక తప్పదు!మన అందరి కండ్ల ముందు ఇంత పెద్ద కుంభకోణం జరుగుతుంది. లీగల్ అవినీతి జరుగుతుంది. మనం మవునంగా ఉంటాము. ఇదో అతి పెద్ద దందా గా పేర్కొనక తప్పదు!ఈ బిల్ కు ముందు ఒక కంపెనీ తన నుంచి 7.5 శాతం పార్టీ లకు డొనేషన్ ఇచ్చేవారు. దానిని పూర్తి గా బంద్ చేసి, ఇలా కార్పొరేట్ ల నల్ల ధనం వైట్ చేసే, షెల్ కంపెనీల మాటున దోపిడీ చేసే విధానానికి ప్రభుత్వం తెర లేపింది. ఈ నేపథ్యంలో కార్పొరేట్ లు 95 శాతం ఒక కోటి లెక్కన ఎలక్టరోల్ బాండ్స్ కొనుగోలు చేసి బీజేపీ కి ఇచ్చినట్లు చెబుతున్నారు. పీఎం మోడీ సర్కార్ లో అతి పెద్ద స్కాం గా ఎలక్టరోల్ బాండ్స్ విధానం ను పేర్కొనవచ్చు! ఇప్పుడు ఎవరెవరు, ఏ ఏ కంపెనీ వాళ్ళు ఈ ఫండింగ్ చేసారో, ఇప్పుడు విషయం, వారి పేర్ల తో సహా బయటకు రానున్నాయి. సర్కార్ కు ఇదో పెద్ద 'షాక్' గా పేర్కొనవచ్చు!పీఎం మోడీ భక్తులరా!జాగో!వాట్సాప్ అంకుల్స్ జాగో!నిరుద్యోగ యువతి, యువకుల్లారా! జాగో!దేశంలో సర్కార్ చేస్తున్న ఈ ధోక బాజిని తెలుసుకోండి! జాగో! అబ్ నహీ తో ఫిర్ కభీ నహీ!

-ఎండి. మునీర్, సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు, 9951865223

# ఆర్యవైశ్యులకు ఏ కష్టం వచ్చినా ముందుంటా..

## ఉప్పల శ్రీనివాస్ గుప్త భరోసా

### అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ నియామక పత్రాలు అందజేత




**ఎల్బీనగర్, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** ఆర్యవైశ్యులకు ఏ కష్టం వచ్చినా నేను ముందుటానని, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. ఐవిఎఫ్ అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ వికారాబాద్ జిల్లా జనరల్ సెక్రటరీగా కల్వ శేషాద్రి, వికారాబాద్ జిల్లా పిఆర్‌ఓగా డి. గురురాజ్ వికారాబాద్ జిల్లా కల్చరల్ కమిటీ సెక్రటరీ జి. గౌరీ శంకర్, వికారాబాద్ జిల్లా మీడియా కమిటీ ఇంఛార్జి కె. ప్రవీణ్ కుమార్, వికారాబాద్ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌లు ఎమ్. రాజు కుమార్, దోమ శ్రీకాంత్, జాయింట్ సెక్రటరీ ఎమ్. హరీష్ కుమార్, సేవాదల్ కమిటీ సెక్రటరీ ఆర్. సతీష్ కుమార్ అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ వికారాబాద్ పట్టణ కమిటీ నూతన అధ్యక్షుడు గా కల్వ జగదీశ్వర్ , వైస్ ప్రెసిడెంట్ గా పోల వంశీకృష్ణ, సెక్రటరీ జి. ప్రణయ్ చంద్ర, ట్రెసరర్ కల్వ సాయి, జాయింట్ సెక్రటరీ ఎమ్. రఘురాం నియామకమైన సందర్భంగా వారికి గురువారం హైదరాబాద్, నాగోల్‌లోని ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంప్ కార్యాలయంలో ఉప్పల శ్రీనివాస్ గుప్త చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ ఏర్పాటు చేసి 10 సంవత్సరాలు పూర్తి అవుతుందని, దేశవ్యాప్తంగా 17 కోట్ల మంది వైశ్యుల పాపులేషన్ ఉందని, ఐవిఎఫ్ అన్ని రాష్ట్రాల్లో అన్ని రకాలుగా పోరాడుతుందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆర్యవైశ్య పేదలకు, ప్రజలకు అందేలా చేస్తానని మెరిట్ సాధించిన పేదలకు స్కాలర్షిప్ ఇప్పిద్దామని అన్నారు.

గ్రామస్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ఐవిఎఫ్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఆర్య వైశ్యులు వ్యాపారం చేయడంలో మాత్రమే కాదు, సామాజిక సేవలోను ముందుంటారని, ఇకముందు కూడా అలాగే ఉండాలని అన్నారు. ఐవిఎఫ్ ఆధ్వర్యంలోఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, ప్రిలిమినరీ పాసై, ఐఏఎస్ చదువుతున్న 35 మందికి ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో..ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్,అంతర్జాతీయ వైశ్య వైశ్య ఫెడరేషన్ యూత్ స్టేట్ జనరల్ సెక్రటరీ, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు రొంపల్లి సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# సేవలాల్ మహరాజ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

## ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు, ఫిబ్రవరి 15(జనంసాక్షి) :** సంచార జీవనం సాగిస్తున్న బంజారులకు కొత్త ప్రపంచాన్ని పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి సేవలాల్ మహరాజ్ అని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం తాండూర్ పట్టణంలోని ఎడ్ల బజార్ ఎదురుగా ఏర్పాటుచేసిన గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం రాకముందు బ్రిటిష్ వాళ్ళకీ మందుగుండ్లు, ఆహార పొట్లాలు సరఫరా చేస్తూ ఎలాంటి స్థిర నివాసం లేకుండా ఎక్కడ పడితే అక్కడ నివాసం ఏర్పాటు చేసుకొని సంచార జీవనం సాగిస్తున్న బంజారులకు కొత్త ప్రపంచాన్ని పరిచయం చేసింది సంత్ సేవలాల్ మహరాజ్ అన్నారు. గిరిజనుల జీవితాలలో వెలుగులు నింపాలనే ఉద్దేశ్యంతో సంత్ సేవలాల్ వారికి తాండలా రూపంలో స్థిర నివాసం ఏర్పాటు ఉండే విధంగా అలవాటు చేసి, వ్యవసాయం ఎలా చేయాలో అలవాటు చేసి జీవనోపాధి కల్గిగే మార్గాలను లంబడి సోదరులకు బోధించాడని అన్నారు. సంత్ సేవలాల్ ముందుచూపు ద్వారా ఎంతోమంది గిరిజనులు ఈరోజు వివిధ రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో కూడా బంజారా భవన్‌కు ప్రభుత్వపరంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల నాయకులు, బంజారా సోదరులు యువకులు పాల్గొన్నారు.

# తైక్వాండోతో క్రమశిక్షణ, ఆత్మ రక్షణ, మేధాశక్తి

## క్రీడాకారులకు బ్లాక్ బెల్ట్, మెడల్స్, ప్రశంసా పత్రాల పంపిణీ



**తాండూరు (జనంసాక్షి) :** తైక్వాండో క్రీడ నేర్చుకోవడం వల్ల శారీరకంగా ధృడంగా మారతారని, ఆత్మరక్షణకు ఈ క్రీడ ఎంతగానో ఉపయోగపడుతుందని పట్టణ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్, భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ రజని కాంత్, తెలంగాణ రాష్ట్ర నూన్చాక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మనోహర్, కుశల్ అన్నారు. ఇటీవల బెంగళూర్ జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు పట్టణంలోని శివం స్కూల్ ఆవరణలో బ్లాక్ బెల్ట్, మెడల్స్, ప్రశంసా పత్రాలను కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ రజని కాంత్, తెలంగాణ రాష్ట్ర నూన్చాక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మనోహర్, కుశల్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తైక్వాండో క్రీడతో ఉన్నత చదువులు, ఉద్యోగాల్లో ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. మహిళలకు ఈ క్రీడ ఎంతగానోఉపయోగపడతాయని వివరించారు. నేటి సమాజంలో జరుగుతున్న దారుణాలు, అఘాయిత్యాలను ఎదుర్కొనేందుకు తైక్వాండో క్రీడ ఉపయోగపడుతుందని వివరించారు. క్రీడాకారుల తల్లితండ్రులు తైక్వాండో నేర్చుకునెందుకుప్రోత్సాహించాల్సిన అవసరం ఉందని అన్నారు. అంతేగాకుండా క్రమ శిక్షణ, ఆత్మ రక్షణ, మేధా శక్తి పెరుగుతుందన్నారు.

# ప్రధానిగా మోడీ ఉండటం వల్లనే కరోనా వ్యాక్సిన్ ఇవ్వగలిగాం

## చేవెళ్ల నియోజకవర్గంలో పర్యటించిన బీజేపీ నేత ఈటల రాజేందర్

### బీజేపీలోకి చేవెళ్ల ఎంపీపీ మాల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి



**చేవెళ్ల, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** గురువారం నాడు చేవెళ్ల నియోజకవర్గంలో బిజెపి రాష్ట్ర చేరికల కమిటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్ పర్యటించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎంపీపీ మాల్గరి విజయలక్ష్మి రమణా రెడ్డితో పాటు భారీ ఎత్తున ఈటెల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. దేశంలో నరేంద్ర మోడీ పరిపాలన ఉండడం వల్లనే ఉచితంగా కరోనా వ్యాక్సిన్ ఇవ్వగలిగామని ఆయన దేశ ప్రజల ఆరోగ్యం గురించి ప్రతి వారానికి ఒకసారి రాష్ట్ర ఆరోగ్య మంత్రులతో, ముఖ్యమంత్రులతో వీడియో కాన్ఫరెన్స్ మాట్లాడతారని తెలిపారు. దేశ ప్రజలు ఆ ప్రాంతం ఈ ప్రాంతం కానీ ఆ సంస్కృతి ఈ సంస్కృతి అనకుండా కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అరుణాచల్ ప్రదేశ్ నుంచి గుజరాత్ వరకు దేశ ప్రజలు మా మోడీ మా మోడీ ప్రధానమంత్రి అంటున్నారని గల్లి గల్లికి చెప్పుకుంటున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఇంతకుముందు నరేంద్ర మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గుజరాత్ రాష్ట్రాన్ని ఒక మాడల్‌గా తీర్చి దిద్దారని ఆ విధంగానే దేశాన్ని కూడా ఒక మోడల్‌గా చేయాలని తపనతో ఆయన ప్రధానిగా నియమించారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఇంతకుముందు సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడింది కానీ వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో సంపూర్ణ మద్దతు తెలిపి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. భారతదేశాన్ని ఒక గుర్తింపు తీసుకొచ్చిన వ్యక్తి ప్రధాని మోడీ అని ప్రపంచంలో అతి శక్తివంతమైన నాయకుడు ఎవరంటే అది నరేంద్ర మోడీ అని చెప్తారని ఇలాంటి పేరు రావడానికి ఆయన కార్యాచరణ, దీక్ష, పట్టుదలని అని తెలిపారు. చేవెళ్ల ప్రాంతంలో నరేంద్ర మోడీని గెలిపించాలని నరేంద్ర మోడీని గెలిపించడం అంటే కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించడమని కాబట్టి భారీ మెజార్టీతో కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలిపించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భారతీయ జనతా పార్టీ దూసుకుపోతుందన్నారు. ప్రత్యర్థి పార్టీలో పతనం దిశగా కమలం స్పీడు తెలుస్తుందని ఈరోజు చేవెళ్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు స్థానిక బలమైన నాయకులు విజయలక్ష్మి రమణారెడ్డి మరియు సర్పంచులతో కలిసి 500 ల వందలతో మంది కార్యకర్తలతో కలిసి భారతీయ జనతా పార్టీలో చేరారు. మన ఆదిలాబాద్ లో జడ్పిటి చైర్మన్ తర్వాత రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ఇది అత్యంత పెద్ద చేరికగా భావించవచ్చు అని అన్నారు. విజయలక్ష్మి రమణారెడ్డిగా స్థానిక ప్రజలతో మంచి పేరు ఉన్నది సర్పంచ్ మాణిక్య రెడ్డి, చేవెళ్ల ముఖ్యమైన బిఆర్ఎస్ నాయకులుగా ఎదిగారు. బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నారు. వారందరూ ఈరోజు భారతీయజనతా పార్టీలో చేరారు. కేవలం నరేంద్ర మోడీ గారు అనుసరిస్తున్న రాజకీయ విధివిధానాలను నచ్చి మెచ్చి పార్టీలో చేరుతున్నట్టు బహిరంగంగా తెలిపారు. దేశానికి కచ్చితంగా మోడీ నాయకత్వం అవసరం ఉన్నది. ఆదికీకరణం 370 రద్దు కావచ్చు అయోధ్యలో రామ మందిర నిర్మాణం కావచ్చు...ఇట్లాంటివి ఎన్నో కోట్లాదిమంది భారతీయుల కలలను నిజం చేస్తూ భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో దూసుకుపోతున్నది అన్నారు. కచ్చితంగా ఈసారి 400 సీట్లపైగా గెలుస్తామని... మరియు తెలంగాణలో చేవెళ్ల పార్లమెంటు స్థానం భారతీయ జనతా పార్టీ గెలిచే మొట్ట మొదటి స్థానం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కెయస్ రత్నం, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మిట్ట పరమేశ్వర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ప్రతాపరెడ్డి, మండల అధ్యక్షుడు పాండురంగారెడ్డి, మధుసూదన్ రెడ్డి, కిరణ్, సురేష్ యాదవ్, నరేందర్ రెడ్డి, అత్తెల్లి అనంతరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నిరసనకు అనుమతినివ్వండి : ముజీబ్



**హైదరాబాద్, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** టిఎన్జి యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డా.ఎస్.ఎం. హుస్సైని (ముజీబ్) హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దుర్శిశెట్టిని సాదరంగా కలిశారు. కేవలం వారి ప్రోత్సాహ బలంతోనే 2024 స్పోర్ట్స్, గేమ్స్ సాఫీగా నిర్వహించిన శుభసందర్భంలో వారికి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, టీఎన్జీఎస్ యూనియన్ కేంద్ర సంఘ పిలుపుమేరకు 16 ఫిబ్రవరి 24 నాడు మధ్యాహ్నం ఒంటిగంట నుండి రెండు గంటల వరకు యావత్ జిల్లా ఉద్యోగులు జిల్లా కలెక్టర్ ఆవరణలో కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల పట్ల అనుసరిస్తున్న విధానంపై, ప్రభుత్వ సంస్థలని ప్రైవేటైజేషన్ చేసే ఆలోచనపై, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల పట్ల మొండివైఖరి, సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, ఇతర అంశాలపై నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపే కార్యక్రమం నిర్వహించడానికి అనుమతి కోరారు. కలెక్టర్ దీనిపై సానుకూలంగా స్పందించారని తెలిపారు. హైదరాబాద్ జిల్లా ఉద్యోగులందరూ మధ్యాహ్నం నల్ల బ్యాడ్జీలతో భోజన విరామ సమయంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా సభ్యులు కేఆర్ రాజ్ కుమార్, బొల్లిగిద్ద శంకర్, ముఖీమ్‌కురేషి పాల్గొన్నారు.

# సీపీ గుర్నానీకి హైసియా లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు




**ఖైరతాబాద్, ఫిబ్రవరి 15 (జనం సాక్షి) :** కృత్రిమ మేధ(ఏఐ)తో ఉద్యోగాలు పోతాయన్న భయాలను టీసీఎస్(టెక్నాలజీ, సర్వీసెస్ అండ్ సాఫ్ట్‌వేర్) ప్రెసిడెంట్ వీ.రాజన్న తోసిపుచ్చారు. వచ్చే రెండేళ్ల లో ఈ రంగంలో 10 లక్షల కొత్త కొలువులు ఏర్పడ తాయన్నారు. అయితే ఇందుకోసం అభ్యర్థులు, ఉద్యోగులు కొత్త నైపుణ్యాలు అలవర్చుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ మేరకు హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్(హైసియా) నిర్వహిం చిన 'ఏఐ : సెలబ్రేటింగ్ ది ఫ్యూచర్' సదస్సులో ఆయన ఈ విషయం చెప్పారు. వచ్చే కొద్ది సంవ త్సరాల్లో అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో ఏఐ ఆధారిత పరిశ్రమల వాటా 39.4 శాతానికి చేరు తుందని రాజన్న చెప్పారు. మన దేశంలో ఏఐ ఆధారిత పరిశ్రమల వృద్ధికి ఢోకా లేదని సదస్సులో పాల్గొన్న సైయెంట్ సీఈఓ కార్తీక్ నటరాజన్ అన్నారు. గత ఏడాది చివరి నాటికి మన దేశంలో ఏఐ ఆధారిత పరిశ్రమల వాటా 15,000 కోట్ల డాలర్లకు చేరిందన్నారు. 2023–2030 మధ్య కాలంలో ఏఐ ఆధారిత పరిశ్రమల సగటు వార్షిక వృద్ధి రేటు 36.8 శాతం వరకు ఉంటుందని తెలిపారు. ఏఐతో నవకల్పనలు, ఆర్థిక అవకాశా లు అపారంగా పెరుగుతాయని నటరాజన్ తెలిపారు. ఈ సదస్సులో హైసియా ప్రెసిడెంట్ మనీషా సాబు, ఎస్‌టీపీఐ హైదరాబాద్ డైరెక్టర్ కవిత తదితరులు పాల్గొన్నారు.ఈ సదస్సులో లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అందుకున్న టెక్ మహీంద్రా మాజీ సీఈఓ, ఎండీ సీపీ గుర్నానీ మాట్లాడుతూ 'ఏఐ ఒక అవకాశం' అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ 5 లక్షల కోట్ల డాలర్ల స్థాయికి చేరేసరికి, ఏఐ ఆధారిత పరిశ్రమల వాటా 50 వేల కోట్ల డాలర్ల స్థాయికి చేరుకుంటుందన్న మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల ప్రకటనను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## సమతా మూర్తి చిట్‌ఫండ్ చీటింగ్ కేసులో

# అడిషనల్ డైరెక్టర్ క్యాతం గణేష్ అరెస్ట్

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో సంచలనాన్ని రేకెత్తించిన 'సమతా మూర్తి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్' కేసులో 3వ ప్రధాన నిందితుడు, చిట్‌ఫండ్ అడిషనల్ డైరెక్టర్ క్యాతం గణేష్ (44) గురువారం మాదాపూర్ పోలీసులకు చిక్కాడు. సుమారు 120 మంది అమాయకులను చిట్‌ఫండ్ పేరుతో అందినకాడికి వసూలు చేసి నిండా ముంచిన సమతా మూర్తి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ బోగస్ సంస్థపై ఈ నెల 6న మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫిర్యాదుదారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదైన విషయం విధితమే. ఈ కేసులో ఇప్పటికే ప్రధాన నిందితుడు ఏల్పుల శ్రీనివాస్, రెండవ ముద్దాయి ఏల్పుల రాకేష్ వర్మ అరెస్ట్ అయిన సంగతి తెలిసింది. అప్పటినుండి తప్పించుకుని తిరుగుతున్న క్యాతం గణేష్‌ను మాదాపూర్ పోలీసులు అదుపులోకి తీసుకొని గురువారం రిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాదాపూర్ డిసిపి డాక్టర్ జి. వినీత్ మాట్లాడుతూ సమాజంలో మీడియా పాత్ర ఎంతో ఉందని, వీలైనంత మేరకు ఇలాంటి విషయాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నప్పటికీ కొందరు పదే పదే అదే తప్పులను చేయడం సరికాదన్నారు.

# మాజీ మంత్రి సబితకు కేఎల్‌ఆర్ షాక్

## మీర్‌పేట్ బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు కాంగ్రెస్‌లో చేరిక

## మంకల్ నుంచి హస్తం గూటికి చేరిన గులాబీ నేతలు

## మహేశ్వరం నియోజకవర్గంలో ఖాళీ అవుతున్న బీఆర్ఎస్



**మహేశ్వరం ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అరాచకాలు, అక్రమాలు, భూకబ్జాలు, చెరువులు, కుంటలను దోచుకున్న అన్నింటినీ లెక్కకట్టి బయటకు తీస్తామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హెచ్చరించారు. గురువారం నాడు మీర్‌పేట్ కార్పొరేషన్ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు పద్మారెడ్డి. కేఎల్‌ఆర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వీరితో పాటు మంకల్ నుంచి బీఆర్ఎస్ నాయకులు భారీ సంఖ్యలో హస్తం గూటికి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాలనపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీ దళితులకు ఇచ్చిన భూములను లాక్కున్నారు. ప్రభుత్వ స్థలాలను, చెరువులు – కుంటలు తన అనుచరులకు దోచి పెట్టారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు కేఎల్‌ఆర్, టీకేఆర్. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఆడపడుచులకు కల్పించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి – కాంగ్రెస్ కే దక్కిందన్నారు. త్వరలో గ్యాస్ సిలిండర్ సహా 6 గ్యారంటీలను పక్కాగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో కొత్తగా చేరిన సురేందర్ రెడ్డి, సహా సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, తీగల సతీష్, దివ్యరెడ్డి, పద్మ, శిరీష, మాధవరెడ్డి, సాయికృష్ణ గుప్తా, గౌతమి, భార్గవి, రజిత, సుధారాణి, శ్రీలత, ప్రవీణ్, శ్రీధర్ సహా పలువురు పాల్గొన్నారు.

# సేవలాల్ మహారాజ్ గుడికి, బంజారా భవనానికి 25 కోట్లు మంజూరు చేయాలి

## మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి




**కొడంగల్, ఫిబ్రవరి15 (జనం సాక్షి) :** కొడంగల్ పట్టణ కేంద్రంలో సేవలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా సేవలాల్ గుడి దగ్గర బంజారా భవనంలో శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మహభోగ్ పూజ కార్యక్రమంలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. గతంలో మాజీ సిఎం కేసిఆర్ నాయకత్వంలో కొడంగల్‌లో బంజారా భవనంకి 2.15 గుంటలు ఎకరాల భూమి కేటాయించారని, కోటి 50 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. కొన్ని కారణాల వల్ల పనులు ఆగిపోవడం జరిగిందన్నారు. ఇప్పుడు కొడంగల్ నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నందున సేవాలాల్ మహారాజ్ గుడికి 5 కోట్లు, బంజారా భవనంకి 20 కోట్లు మంజూరు చేయాలని కోరారు. వచ్చే నేలలో జరిగే బావాజీ జాతర గుడి పనులు చేపట్టాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ శ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ సేవా సంఘం మాజీ అధ్యక్షులు దేశ్య నాయక్, ఉపాధ్యక్షులు రాము నాయక్, తూర్య నాయక్, అన్ను బై,శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ సేవా సంఘం మాజీ ప్రచార అధ్యక్షులు నెహ్రూ నాయక్, సేవలాల్ మారాజ్ సభ్యులు రాజు నాయక్, సోమనాథ్, నరసింహ, కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్ , జడ్పిటిసి కోట్ల మైపాల్ పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ కల్పించాలి



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** భవన నిర్మాణ కార్మికులకు ఇఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని కుత్బుల్లాపూర్ నియోజక వర్గ సిపిఐ కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు. గురువారం షాపూర్‌నగర్‌లోని భవన నిర్మాణ కార్మికులకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికుల ప్రభుత్వ గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమా మహేష్, ఏఐటీయూసీ అధ్యక్ష,కార్యదర్శి స్వామి, శ్రీనివాస్ లు పాల్గొని గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్మికులను ఉదేశించి ఉమా మహేష్ మాట్లాడుతూ భవన నిర్మాణ సమయంలో ప్రతి భవన యజమాని 2 శాతం పన్ను భవన నిర్మాణ కార్మికులకు చెందాలని కమ్యూనిస్టులు పోరాడుతున్నారన్నరు. సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేసిన ప్రభుత్వం పన్నులు వసూలు చేస్తున్నాయి కానీ అందరూ గుర్తింపు కార్డులను కలిగి ఉన్నారా లేదా గుర్తించడంలో విఫలమైందన్నారు. ప్రతికార్మికుడు గుర్తింపు కార్డులను పొందాలని సూచించారు. గుర్తింపు కార్డు కలిగిన కార్మికులకు ప్రమాద భీమా,పెండ్లిలకు ఆర్థిక సహాయం ,కాన్పులకు సహాయం, అంగవైకల్యం కు, వృద్ధులకు పెన్షన్ లాంటి పలు సదుపాయాలను పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి రాము, భవన నిర్మాణ కార్మికుల నాయకులు ప్రభాకర్, కనకయ్య, చంద్రమౌళి,వెంకన్న, ప్రమీల, చంద్రమ్మ, బాలమని, మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

# ధర్మమార్గా అమలుకు పాటుపడ్డ మహోన్నతుడు సేవాలాల్



**హైదరాబాద్, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** గిరిజన బిడ్డల ఆరాధ్యదైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ మానవాళికి ధర్మమార్గాన్ని అలవాటు చేసేందుకు సంత్ సేవాలాల్ మహారాజ్ అహర్నిశలూ శ్రమించారని గుర్తుచేశారు. ఆనాడు బంజార జాతి పరువు ప్రతిష్టల గురించి ముందుగానే ఊహించి అహింసా సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపారని అన్నారు. బోధనాలతో బంజారాల మనస్సును గెలుచుకుని వారిని భాషపరంగా ఏకతాటిపైకి తెచ్చి ధర్మ మార్గంలో నడిచేలా చేశారన్నారు. ప్రకృతిని,వన్యజీవులను కాపాడుకుంటూ తల్లిదండ్రులను మహిళలను గౌరవిస్తూ జీవించాలన్నది ఆయన ముఖ్య నిర్దేశమని వివరించారు. సేవాలాల్ మహారాజ్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారని, 285వ జయంతి సందర్భంగా వారి ఆశీస్సులతో గిరిజన బిడ్డలు అభివృద్ధిలో మరింత పురోగతి చెందాలని మనసారా ఆకాంక్షిస్తున్నట్టు పేర్కొన్నారు.

# మానవ జాతికి ఆదర్శప్రాయుడు సద్గురు సేవాలాల్

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

బంజారా జాతికే కాకుండ మానవ జాతికే ఆదర్శప్రాయుడు సద్గురు సేవాలాల్ మహారాజ్ అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు పురస్కరించుకుని గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీలో గల సద్గురు సేవాలాల్ మహారాజ్ ఆలయంలో జరిగిన మహా భోగ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి సారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీ గిరిజన లంబాడల ఆరాధ్య దైవం శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా ప్రకటించి నిర్వహించడం ఆదివాసీ గిరిజన లంబాడాల ఆత్మగౌరవాన్ని పెంపొందించడమేనని ఆయన చెప్పారు. వీలైనంత త్వరలో లంబాడీ భాషలో లిపిని ప్రాచుర్యంలోకి తెచ్చేందుకు ముఖ్యమంత్రి తో చర్చిస్తామని ఆయన హామీ ఇచ్చారు. లంబాడీ తాండాలు గ్రామ పంచాయతీలుగా మారినా రెవెన్యూ గ్రామాలుగా మారలేదని, త్వరలో తాండాలు రెవెన్యూ గ్రామాలుగా మారుస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఆదివాసీ గిరిజన లంబాడ జాతిని జాగృతం చేసి వారి అభ్యున్నతికి కృషి చేసిన శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ లాంటి మహనీయుని చరిత్రను మన భావి తరాలకు చాటిచెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన చెప్పారు. 285 సంవత్సరాల క్రితం పుట్టిన సద్గురు సేవాలాల్ మహారాజ్ అహింసా మార్గంలో మానవజాతిని నడిపించాలని అనుక్షణం తపించే వారని, మూగజీవాల బలిని వ్యతిరేకించారని, ఎన్నో కష్టనష్టాలను కూడా ఎదిరించి, చివరకు తన ప్రాణాలను అర్పించేందుకు సిద్ధపడ్డ మహనీయుని అడుగు జాడల్లో మనందరం కలిసి నడవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం సేవాలాల్ మహారాజ్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గుగులోత్ రవి నాయక్ , మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు రాథోడ్ శేఖర్ నాయక్, సేవాలాల్ మహారాజ్ కమిటీ సభ్యులు మోహన్ లాల్, ముడావత్ రమేష్ నాయక్, యం.రుక్మిని, రవి రాథోడ్, దేవారాం పమార్, బాలాజీ రంగ, సత్యం నాయక్, బాలు మహేంద్ర, లక్ష్మన్ నాయక్, రాం నాయక్, ప్రతాప్ నాయక్, వెంకటేష్, కిషన్ రాథోడ్, మాజీ జెడ్పీటిసి కె.శేఖర్ నాయక్, జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ లింగం నాయక్, తులసి రాం నాయక్, జిల్లా గోర్సేవా అధ్యక్షుడు ఛత్రపతి నాయక్, నాయకులు కిషన్ నాయక్, రాము నాయక్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రాజాపూర్‌లో భోగ్ భండారో కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి పురస్కరించుకొని గురువారం రాజాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన భోగ్ భండారో కార్యక్రమంలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పాల్గొని, శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వేజనా సుఖినోభవంతు సూత్రాన్ని అందరూ ఆచరించి, పాటిస్తే ప్రపంచమంతా శాంతి, సౌభాగ్యమని చాటిన ఆదర్శ శ్రీ సంతోష్ సేవాలాల్ మహారాజ అని అన్నారు. నిరక్షరాశులయినా నిజాలు బోధించిన నీకాసైన మహనీయుడని, గిరిజనుల అభివృద్ధి కోసం, వారి హక్కుల కోసం నిరంతరం పోరాడిన గొప్ప పోరాట యోధుడు సేవాలాల్ మహారాజని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిరిజన సోదరులకు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.



## పిల్లల భవిష్యత్తును అంధకారం చేయవద్దు

**జిల్లా ఎస్పీ రితిరాజ్**

**గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 15 జనం సాక్షి:**

చదువుకునే వయసులో చిన్నారులకు వారి తల్లి దండ్రులు బాల్య వివాహాలు చేయడం, వారిని బాల కార్మికులు మార్చడం వంటివీ చేసి వారి బంగారు భవిష్యత్‌ను అంధకారం చేయొద్దని, వారిని చదువుకోనిచ్చి వారి బంగారు భవిష్యత్‌కు బాటలు వెయ్యాలని జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ రితిరాజ్ గ్రామీణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. గట్టు, కెటి దొడ్డి మండలాలలో మారుమూల గ్రామీణ ప్రాంతాలలో చాలా పాఠశాలలో చిన్నారులు స్కూల్ డ్రాప్ ఔట్ అవుతున్నారని చాలా మంది చిన్నారులను స్కూల్ డ్రాప్ ఔట్ చేయించి వ్యవసాయ, కూలి పనులకు పంపిస్తున్న సంఘటనలు గుర్తించడం జరిగింది అని అన్నారు.గత వారం లో కె టి దొడ్డి మండల కేంద్రములో చిన్నారుల డ్రాప్ ఔట్ గురించి వారి తల్లులతో మీటింగ్ నిర్వహించగా ఒక మహిళ తన ఇద్దరు కుమారులను చదివించడానికి ఎంత ప్రయత్నించినా వారి భర్త చిన్నారులను మేకలు కాయడానికి పంపిస్తున్నారు అని, తమ పిల్లలను చదివించడానికి తోడ్పడాలని ఎస్పీ దృష్టికి తీసుకురాగా ఈ విషయం గురించి ఎస్పీ కెటి దొడ్డి ఎస్సై శ్రీనివాస రావుకు, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అధికారి నరసింహకు పలు ఆదేశాలు జారీ చేసి ఆ చిన్నారులకు చదువుకునే అవకాశం కల్పించాలని ఆదేశించగా వారు వివరాలు తెలుసుకొని వెంకటాపురం గ్రామ వెళ్లి చిన్నారుల తండ్రికి వారు చదువుకుంటే వారి భవిష్యత్ ఎలా ఉండబోతుంది అని తెలియజేసి, అతనికీ కౌన్సెలింగ్ చేసి అతనిని ఒప్పించి వారి చిన్నారులు అయిన శ్రీనివాస్ 8వ తరగతి, నాగేంద్ర 5వ తరగతిలను తీసుకొచ్చి గద్వాల పట్టణములోని గద్వాల అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్లో జాయిన్ చేపించి వారి చదువుకు తోడ్పడటం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఇలాంటి వారు ఇంకా ఎక్కడైన ఉంటె పోలీస్ వారికి లేదా చైల్డ్ హెల్ప్ లైన్ నెం 1098కు సమచారం అందించాలని, పోలీస్, చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారు తగు చర్యలు తీసుకొని డ్రాప్ ఔట్ విద్యార్థులకు అవసరమైన సదుపాయం కల్పించి వారికి మంచి భవిష్యత్ అందించేందుకు తోడ్పాటును అందించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# హక్కుల కోసం జరుగుతున్న సమ్మె గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

## సిఐటీయు జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి



**అలంపూర్ ఫిబ్రవరి 15(జనం సాక్షి)**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా శుక్రవారం జరుగుతున్న దేశవ్యాప్త సమ్మె మరియు గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జీకే ఈదన్న పిలుపునిచ్చారు. గురువారం ఉండవెల్లి మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ కార్మిక చట్టాల మార్పు ద్వారా కార్మిక హక్కులను హరించి వేస్తున్నదని నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, కనీస వేతనాలు 26 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని, రైతులకు గిట్టుబాటు ధరల చట్టాన్ని చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా పని దినాలను 200 రోజులకు పెంచాలని, 600 రూపాయల కూలి ఇవ్వాలని, పట్టణ ప్రాంతాల్లో కూడా ఈ చట్టాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మతోన్మాద విధానాలతో ప్రజల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తుందని, సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు చైతన్యమై తిరుగుబాటు చేయకుండా కులం, మతం సెంటిమెంట్ ద్వారా ఐక్యం కానివ్వకుండా చేస్తోందని విమర్శించారు. పెట్టుబడిదారులకు లాభాలు తెచ్చి పెడుతూ ప్రజలపై విపరీతమైన భారాలు మోపుతున్నారని అన్నారు నిత్యావసర వస్తువుల ధరలన్నీ తగ్గించాలని పెట్రోల్, డీజిల్ జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. బిజెపి మళ్లీ అధికారంలోకి రానివ్వకుండా అడ్డుకునేందుకు రైతులు కార్మికులు ఐక్యమై పోరాడాలని పిలుపునిచ్చారు. మతోన్మాద విధానాలను ఎండగడుతూ హక్కుల రక్షణ కోసం, రాజ్యాంగ రక్షణ కోసం, దేశ భవిష్యత్తు కోసం జరుగుతున్న దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్‌లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకులు సింగరాజు మద్దిలేటి, సిఐటియు ఉండవెల్లి మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు అలీ అక్బర్, ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు శ్రీనివాసులు, రాముడు పెద్దయ్య, శ్రీరాములు, హమాలి యూనియన్ నాయకులు శ్రీను, వెంకట్రాముడు తదితరులు పాల్గొన్నారు.



## పంచముఖ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని శ్రీనివాస్ కాలనీలో గల పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో గురువారం దేవాలయ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే ని ఘనంగా సత్కరించి మేమంటో అందజేశారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కు ఆశీర్వాదం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయాలు ప్రశాంతతకు నిలాయాలని, దేవాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నరేష్ , అనంత రెడ్డి, కృష్ణయ్య, ఆనంద్ రెడ్డి, బుచ్చయ్య శాస్త్రీ, చైతన్య శర్మ, మురళీ శర్మ, సుమిత్ త్రిపాఠి, రాజశేఖర్ శర్మ, మహీధర్ శర్మ, నివాంథ శర్మ, శాంతకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన హక్కుల పోరాట యోధుడు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్

## గిరిజనుల అభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసింది

## మాజీ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

గిరిజనుల హక్కుల కోసం ప్రాణాల సైతం లెక్కచేయకుండా నిర్విరామంగా పోరాటం చేసిన మహా పోరాటయోధుడు శ్రీ సంత్ సేవలల్ మహారాజ్ అని మాజీ మంత్రి డాక్టర్ బి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో గిరిజన సేవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని, సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం గిరిజనులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని, వారి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిందన్నారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో మహబూబ్ నగర్ లో గిరిజన భవన నిర్మాణంకు 1.15 కోట్ల రూపాయలు మంజూరు చేయించి పూర్తిస్థాయి వస్తువులతో భవన నిర్మాణం చేసినట్లు ఆయన తెలిపారు . సేవాలాల్ మహారాజ్ దేవాలయం కోసం 41 లక్షలు ఇచ్చినట్టు ఆయన గుర్తు చేశారు. గిరిజన విద్యార్థులు కోసం ప్రత్యేకంగా వసతి గృహం నిర్మాణం, ఉన్నత చదువులు చదివే వారికి, పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యేవారికి ఇది ఎంతో దోహదం చేస్తుందని తెలిపారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలోనే సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు నిర్ణయం తీసుకుందని అన్నారు. రాష్టంలో తండాలని గ్రామ పంచాయతీలుగా మార్చి మా తండాలో మా రాజ్యం అనే గిరిజనుల చిరకాల ప్రజాస్వామిక ఆకాంక్షను నెరవేర్చిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గిరిజన విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్య అందించేందుకు గురుకుల పాఠశాల లు ఏర్పాటు చేసినట్టు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నరసింహులు, మాజీ వైస్ చైర్మన్ గణేష్, కౌన్సిలర్లు శ్రీనివాసులు, రామలక్ష్మణ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నవకాంత్, పాల సతీష్, ప్రతాప్ నాయక్, రమేష్ నాయక్, కిషన్ పవార్, లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై నేడు అహగాహన సదస్సు

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పై ఈ నెల 26న పట్టణంలోని శిల గార్డెన్ లో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు హైద్రాబాద్ పరిశ్రమల అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, జనరల్ మేనేజర్ రామసుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ని 18 రకాల కుల వృత్తి దారులకమ్మరి ,కుమ్మరి, వడ్రంగి, అవుసలి, శిల్పి, దర్జిపని, వడ్డెర,రజకులు, తాపీ మెస్త్రిరులు మొదలగు వారి ప్రయోజనం అందించడం కోసం వివిధ జీవనోపాధి వృత్తులకు సంబందించిన ఈ పథకంపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి విశిష్ట ముఖ్య అథి తులుగా జిల్లా కలెక్టర్ శ్రీహర్ష, జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. అహగాహన సదస్సుకు జిల్లాలోని 18 కుల వృత్తి దారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఇట్టి అ వగాహన సదస్సులో 18 రకాల కుల వృత్తి లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్, నైపుణ్య పెంపుదల శిక్షణ జీవనభృతి తదితర అంశాలపై అధికారులు అవగాహన కలిగిస్తారని సదస్సును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యేకు అందజేసిన ఆలయ చైర్మన్, ఈఓ

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మహబూబ్ నగర్ జిల్లా మన్యంకొండలో స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆలయ చైర్మన్ అలహరి మధుసూదన్ కుమార్, పర్యవేక్షణ అధికారి నిత్యానంద చారిలు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని కలిసి అందించారు. దేవాలయ అర్చకులు రాజేష్, హరీష్‌లు ఎమ్మెల్యేలు స్వామి వారి శేష వస్త్రాం మరియు ప్రసాదం అందించి ఆశీర్వాదం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లు నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే పార్లమెంట్ ఎన్నికలకు ఈవియంల పంపిణీలతో పాటు ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు చేయాలి



జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

**వనపర్తి బ్యూరో ఫిబ్రవరి15 (జనంసాక్షి)**

వచ్చే పార్లమెంట్ ఎన్నికలకు ఇవియం ల పంపిణీలతో పాటు ఓట్ల లెక్కింపుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి చిట్యాల వద్ద ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డు గోదాములను పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికలకు వనపర్తి ఇవియంల పంపిణీ తో పాటు వనపర్తి, గద్వాల, అలంపూర్ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు సైతం ఇక్కడే నిర్వహించడం జరుగుతుందన్నారు. అందుకు అనుగుణంగా గోదాంలలో స్ట్రాంగ్ రూమ్, లెక్కింపుకు 20-24 టేబుల్ ఏర్పాటు చేసేవిధంగా పకడ్బందీగా ఏర్పాట్లు చేసి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రోడ్లు, భవనాల అధికారులకు ఆదేశించారు. మీడియా కేంద్రంతో పాటు పోలీస్, సెక్యూరిటీకి సంబంధించి తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆర్.అండ్ బి కార్యనిర్వాహక ఇంజనీరు దేశ్య నాయక్, సి. సెక్షన్ సూపరింటెండెంట్ రమేష్ రెడ్డి, డి.ఎస్. ఒ. శ్రీనాథ్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహా ఏర్పాటు కృషి చేస్తా

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహా ఏర్పాటుకు కృషి చేస్తానని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో భాగంగా గడియారం చౌరస్తా వద్ద గోర్సేనా ఆధ్వర్యంలో నిర్వహించిన శోభాయాత్రలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారా సంస్కృతి సాంప్రదాయాలు భాషా, లిపి పదికాలాలపాటు ఉండి భవిష్యత్తు తరాలకు అందించాలంటే, ఇలాంటి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలని, అందుకే నాతో పాటు లంబాడ ఎమ్మెల్యేలు బాలు నాయక్, శంకర్ నాయక్, ఇతర ఎమ్మెల్యేలతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి రోజున లంబాడీ, గిరిజన ఉద్యోగుల కు ప్రత్యేక సెలవు దినంగా ప్రకటించే విధంగా, అదే రోజు క్యాజువల్ లివ్ ఇచ్చేందుకు ప్రభుత్వం నుంచి జీవో జారీ చేశారని ఆయన చెప్పారు. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం మొత్తం స్వేచ్ఛగా జీవించే అవకాశం కలిగిందని ఆయన అన్నారు. బంజారా జాతి మొత్తం ఒకే జెండా క్రిందకు రావాలని, పది వర్గాలు పది జెండాలు కాకుండా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జెండా క్రిందకు వచ్చి బంజారా అభివృద్ధి కి పనిచేయాలని యువతకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రఘు నాయక్, రమేష్ నాయక్, చంద్రనాయక్, తులసి రాం నాయక్, చత్రపతి నాయక్, కిషన్ నాయక్, రాము నాయక్ 8పాల్గొన్నారు.

# అయోధ్య బాలరామయ్య దర్శనానికి మహబూబ్ నగర్ నుంచి ప్రత్యేక రైలు

## ఆస్తా స్పెషల్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించిన బీజేపీ నేతలు



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

అయోధ్యలోని శ్రీ బాలరామయ్యను దర్శించుకునేందుకు వీలుగా రామభక్తుల సౌకర్యార్థం మహబూబ్ నగర్ రైల్వే స్టేషన్ నుండి అయోధ్యకు ప్రత్యేకంగా ఆస్తా స్పెషల్ ఎక్స్ ప్రెస్ రైలును నడుపుతున్నట్లు బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపీ ఏపీ జితేందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్ ను తెలిపారు. గురువారం మహబూబ్ నగర్ రైల్వే స్టేషన్ నుండి అయోధ్యకు బయలుదేరుతున్న ప్రత్యేక రైలును వారు జెండా ఊపి ప్రారంభించి, రామ భక్తులతో మాట్లాడి క్షేమంగా వెళ్లి రావాలని వారు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామరాజ్య స్థాపనకు దేశంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలనని వారు పిలుపు నిచ్చారు. ఈ ట్రైన్ లో సుమారు 1400 మంది శ్రీ బాల రామయ్య దర్శనానికి వెళ్లినట్లు వారు తెలిపారు . అయోధ్యలో శ్రీరామ మందిరం నిర్మాణంతో దేశంలోని కోట్లాదిమంది రామభక్తుల చిరకాల కోరిక నెరవేరింది అన్నారు . చాలామంది భక్తులు అయోధ్య రామయ్య దర్శనానికి వెళ్లేందుకు ఉత్సాహం చూపుతున్నారని , ఇక్కడి భక్తుల సౌకర్యార్థం మరిన్ని రైళ్లు నడిపేందుకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడతామని వారు తెలిపారు . ప్రతి కంపార్ట్మెంట్ కు ఒక ఇన్చార్జి నియమించి రామ భక్తులకు భోజన సౌకర్యం కూడా ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి , బిజెపి రాష్ట్ర నాయకులు ఏపీ మిథున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### హోరెత్తిన జై శ్రీరామ్ నినాదాలు

అయోధ్య రామయ్య దర్శనానికి వెళ్తున్న ఆస్తా ఎక్స్ ప్రెస్ ట్రైన్ కు వెళ్తున్న సందర్భంలో మహబూబ్ నగర్ రైల్వే స్టేషన్ జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగింది. అయోధ్య రామయ్య దర్శనం కోసం వెళ్తున్న వారికోసం తన వంతుగా ఈ ఏర్పాట్లు చేయడం చాలా సంతోషంగా ఉందనీ రామభక్తులు ఆనందం ఎక్కడ చేశారు.

# తల్లులకు సుగంధ మాలలు సమర్పించిన మంత్రి సీతక్క

**జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి సౌజన్యంతో...**



**మంగపేట ఫిబ్రవరి 15 (జనంసాక్షి):** తెలంగాణ కుంభ మేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ లకు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి కేరళ రాష్ట్రం నుండి ప్రత్యేకంగా తయారు చేయించి తెప్పించిన చందన మాలలు సుగంధ హారాలు అలాగే పట్టు వస్త్రాలను రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క చేతుల మీదగా గురువారం మేడారంలో సమ్మక్క సారలమ్మ వనదేవతలకు సమర్పించినట్లు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ తల్లులను దర్శించుకోవడం ఎంతో సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ పి సి సి సభ్యురాలు రవళి రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగా కళ్యాణి ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ లచ్చు పటేల్ నూతన కార్యవర్గ సభ్యులు వికాస్ అగ్రి ఫౌండేషన్ డైరెక్టర్లు నేలపట్ల శేషారెడ్డి చెట్టుపల్లి తిరుపతిరావు కార్యాలయ సిబ్బంది పసుపులేటి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



## మేడారం సమ్మక్క, సారక్క మహా జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఐటిడిఏ నూతన పిఓ : చిత్ర మిశ్రా

**ఏటూరునాగారం,ఫిబ్రవరి 15 (జనంసాక్షి):** ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అంకిత్ మరియు చిత్ర మిశ్రా ఈ రోజు శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర ఏర్పాట్లను పరిశీలించారు ముందుగా మేడారం ఆశ్రమ ఇంగ్లీష్ పాఠశాల మేడారం విధులు నిర్వహించడానికి వస్తున్న సెక్టార్ అధికారులకు వసతి మరియు భోజన ఏర్పాట్లను పరిశీలించారు. రేపే వస్తున్న సెక్టార్ అధికారులను ఎలాంటి భోజన పదార్థాలు ఏర్పాటు చెయ్యాలి అందుకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు అని ఐటీడీఏ ఏటూరు నాగారం డి డి పొచ్చం, జిసిసి డిఎం ప్రతాప్ రెడ్డి, ఐటిడిఏ ఏటిడబ్ల్యూఓ దేశి రామ్ ని అడిగి తెలుసుకొని కొన్ని సూచనలు చేశారు. అనంతరం చిలకాగుట్ట వద్దకు వెళ్ళి అక్కడ సమ్మక దేవత మూర్తిని తీసుకోని రావటం జరుగుతుంది కావున అక్కడ ఏర్పాట్లను ముఖ్యంగా చిలకగుట్ట నుండి గ్గద్దేల వరకు గల రోడ్డు మరియు చిలకగుట్ట ప్రగణం వద్ద పూజారులు, మంత్రులు,అధికారులు భక్తుల వారికి కల్పించిన ఏర్పాట్లను పరిశీలించిన ఇంకా అక్కడ తీసుకోవాల్సిన జాగ్రత్తలు అధికారులకు తెలియజేశారు. అలాగే శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ చైర్మన్, మరియు డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది. నాబార్డ్ సహకారం తో నూతనంగా ఏర్పాటు చేసిన ఆదివాసుల అట ఉత్తులను అమ్మే గ్రామీణ్ దుకాణ్ లను ప్రారంభించడం జరిగింది. వార్డన్స్ మరియు వంట పనివారితో జాతర లలో వంట ఏర్పాట్ల పైన మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఏటూరు నాగారం ఐటీడీఏ పీఓ అంకిత్ మరియు చిత్ర మిశ్రా ఐఏఎస్ తో పాటు ఏ పి ఓ వసంతరావు,ఎస్ ఓ రాజు కుమార్, ఇ ఇ ప్రేమలత, జిసిసి డీఎం ప్రతాప్ రెడ్డి, డిడి పోచమ్, ఐటీడీఏ మేనేజర్ శ్రీనివాస్, ఏ టి డబ్ల్యూ ఓ దేశి రామ్ తదితరులు పాల్గొన్నారు.

## జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ లీగల్ అడ్వైజర్‌గా కల్తి త్రివేణి



**మంగపేట ఫిబ్రవరి 15 (జనంసాక్షి):** జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ లీగల్ అడ్వైజర్ గా కల్తీ త్రివేణి (బి.టెక్, ఎల్.ఎల్.బి) నియమితులయ్యారు. ఈ సందర్భంగా కల్తీ త్రివేణి మాట్లాడుతూ.. జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ వారు చేస్తున్నటువంటి సేవలు నచ్చి నా వంతుగా ట్రస్ట్ కు ఎల్లవేళలా సేవలను అందజేస్తూ లీగల్ గా సలహాలు సూచనలు ఇస్తానని తెలిపారు. జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ భవిష్యత్తులో సేవలు చేస్తూ ముందుకు వెళ్లాలని అన్నారు.

# ప్లాస్టిక్ ఫ్రీ జాతరగా నిర్వహించాలి

**మంత్రి దనసరి అనసూయ సీతక్క**

**పారిశుద్ధ్య నిర్వహణ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి అనసూయ సీతక్క పంచాయతి రాజ్ కమిషనర్ అనిత రామచంద్రన్**




**ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి 15 (జనంసాక్షి):** గురువారం మేడారంలోని హరిత హెటల్ సమావేశం మందిరంలో ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యం లో పారిశుధ్య నిర్వహణ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి అనసూయ సీతక్క, పంచాయతి రాజ్ కమిషనర్ అనిత రామచంద్రన్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్లాస్టిక్ ఫ్రీ జాతరగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. జాతర సమయం దగ్గర పడుతున్న తరుణంలో భక్తుల తాకిడి రోజురోజుకి పెరుగుతుంది. కాబట్టి అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని అన్నారు. భక్తులకు ముఖ్యంగా నిరంతరం త్రాగు నీరు అందిచలని అన్నారు. జాతర లో జాతర ముగిసిన అనంతరం కూడా ముమ్మరంగా పారిశుధ్య పనులు కొనసాగించాలని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన పంచాయతీరాజ్ కమిషనర్ మాట్లాడుతూ జాతరలో విధులు నిర్వర్తించే అధికారులు చిత్త శుద్ది తో సమన్వయంతో సేవలు అందించాలని జాతరలో ముఖ్యంగా గద్దెల ప్రాంగణంలో బెల్లం కొబ్బరికాయలు శుభ్రం చేయాలని అలాగే జంపన్న వాగు సమీపం లో భక్తుల తలనీలాలు కూడా శుభ్రం చేయాలని అన్నారు. పారిశుధ్య సిబ్బంది మిషనరీ యంత్రాల ద్వారా నిరంతరం విధులు నిర్వహించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ జిల్లాల నుంచి జాతర విధులుకు వచ్చే ఉద్యోగులు తప్పనిసరిగా 19 తేదీన సంబంధిత జోనల్ అధికారులకు రిపోర్ట్ చేయాలి అని అన్నారు. జాతర లో పారిశుధ్య పనులు చేయడం కోసం 10 సెక్టార్లు, 60 సబ్ సెక్టార్స్ గా విభజించడం జరిగింది అని డిపిఓ, డిఎల్పిఓ ల ఆధ్వర్యం లో పారిశుధ్య పనులు జరుగుతాయని ఫీల్డ్ లో ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. అదనపు కలెక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ అధికారులకు కేటాయించిన జోన్ లలో విధులు నిర్వహించాలని ప్రతి జోన్ కు ఎంపిఓ స్థాయి అధికారి నీ కేటాయించడం జరిగింది అని జాతర సమయంలో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శబరిష్ , డిపిఓ లు , డిఎల్పిఓ,వివిధ జిల్లాల జోనల్ అధికారులు పాల్గొన్నారు.

## మేడారం జాతరకు పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం..

**మేడారం ట్రస్ట్ బోర్డు నూతన కమిటీతో కలిసి సమ్మక్క సారలమ్మ వన దేవతలను దర్శించుకున్న మంత్రి సీతక్క..**

**మేడారం ట్రస్ట్ బోర్డు కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క..**

**తాడ్వాయి - మేడారం,ఫిబ్రవరి 15 (జనంసాక్షి):** మేడారం లో నూతనంగా ఏర్పాటైన మేడారం ట్రస్ట్ బోర్డు నూతన కమిటీ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క. ఈ సందర్భంగా మాట్లాడుతూ మేడారం జాతర కు వచ్చే భక్తులకు అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు రాష్ట్ర ప్రభుత్వం చేసిందని గత నెలరోజులుగా భక్తులు లక్షలాదిగా తల్లులను దర్శించుకోవడానికి వస్తున్నారని జాతర సమీపిస్తున్న నేపథ్యంలో మా అధికారులు అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నారని నూతన కమిటీ చైర్మన్ మరియు డైరెక్టర్లు అందరినీ సమన్వయము చేసుకొని జాతర విజయవంతం చేయాలి అని చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన ఆర్రెం లచ్చు పటేల్ తో పాటు డైరెక్టర్లకు శుభా కాంక్షలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధ బోయిన జగ్గారావు తో పాటు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పట్టభద్రులు సత్వరమే తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి..

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నవంబర్ 1,2020 నాటికి డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన పట్టభద్రులు అర్హులు..**

**గతంలో పట్టభద్ర ఓటర్లు తమ ఓటు నమోదు చేసుకున్నప్పటికి తిరిగి మరల నమోదు చేసుకోవాలి..**



**వరంగల్ ఫిబ్రవరి15, జనంసాక్షి:** జిల్లాలోని పట్టభద్రులు,విద్యార్థిని, విద్యార్థులు,వివిధ ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, అధికారులు నమోదు చేసుకోవాలి. మార్చి 14 లోపు ఫారం18 ద్వారా (ఆన్ లైన్)లేదా సంభందిత తహసిల్దార్ కార్యాలయాలలో ధరకాస్తు చేసుకోవచ్చు. ఆన్లైన్ అప్లికేషన్స్ కొరకు వెబ్సైట్ http://ceotserms 2.telangana. gov.in/mlc/form18.aspx ద్వారా వరంగల్, ఖమ్మం,నల్గొండ పట్టభద్రుల ఎన్నికలకు జిల్లా లోని పట్టభద్రులు తమ ఓటహక్కును మార్చి 14 లోపు ఫారం 18 (ఆన్లైన్/ఆఫ్ లైన్) ద్వారా లేదా మండల తహసిల్దార్ కార్యాలయంలో, రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 1,2020 నాటికి డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన పట్టభద్రులు ఇందుకు అర్హులన్నారు. గతంలో పట్టభద్ర ఓటర్లు తమ ఓటు నమోదు చేసుకున్నప్పటికి తిరిగి మరల నమోదు చేసుకోవాలని తెలిపారు. పట్టపద్రుల ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకున్న వారి విద్యార్హత సర్టిఫికెట్ల కాపీలు గెజిటెడ్ అధికారిచే ధ్రువీకరించి సమర్పించాలని అన్నారు. జిల్లాలో గత %మీాజ% 2021 ఎన్నికల సందర్బంగా 10323 మంది పట్టభద్రులు నమోదు చేసుకొనగా, ప్రస్తుతం ఇప్పటి వరకు కేవలం 10829 నమోదు చేసుకోవడం జరిగినదని కావున మార్చి 14 తేదీ లోగా జిల్లాలోని మిగతా పట్టభద్రులు, విద్యార్థిని, విద్యార్థులు, వివిధ ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో పనిచేస్తున్న పట్ట భద్రులైన ఉద్యోగులు, అధికారులు సిబ్బంది అందరూ సకాలం లో నమోదు చేసుకోవాలని కోరినారు. నవంబర్ 1,2023 ప్రామాణికంగా ఓటరు జాబితా రూపొందిస్తున్నామని, నవంబర్ 1 ,2020 నాటికి డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన పట్ట భద్రులంతా ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు అర్హులని కలెక్టర్ తెలిపారు. మార్చి 14 లోపు ఫారం 18 ద్వారా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితాలో నమోదు కొరకు దరఖాస్తులు స్వీకరిస్తామని,ఫిబ్రవరి 24న డ్రాఫ్ట్ ఓటరు జాబితా రూపకల్పన చేస్తామని, మార్చి 14 లోపు డ్రాఫ్ట్ ఓటరు జాబితా పై క్లెయిమ్స్ మరియు అభ్యంతరాల స్వీకరిస్తామని, మార్చి 29 లోపు సదరు అభ్యంతరాలను పరిష్కరించి, ఏప్రిల్ 4న తుది ఓటరు జాబితా విడుదల చేస్తామని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. పట్టభద్రులు ఓటరు జాబితాలో నమోదుకు.

1) డిగ్రీ మెమో ఒరిజినల్ లేదా ప్రొవిషనల్ సర్టిఫికేట్,2) ఓటర్ ఐడి కార్డు,3) పాస్ ఫోటో.

4) ఆధార్ కార్డు,5)ఫోన్ నంబర్, ఇ-మెయిల్ ఐడి లతో

ఆన్లైన్ అప్లికేషన్స్

http://ceotserms2.telangana.gov.in/mlc/form18.aspx

వెబ్సైట్ లో నమోదు చేసుకోవాలన్నారు.



## గ్రామీణ మహిళలు మనోధైర్యంతో ముందుకెళ్లాలి

**జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్**

**నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి 15, జనంసాక్షి:** స్వచ్ఛత వారోత్సవాలలో భాగంగా కడెం మండలంలోని అల్లంపల్లి లో గురువారం నిర్వహించిన మిషన్ రేలా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ గ్రామీణ మహిళలు మహిళా సాధికారత సాధించడానికి అన్ని రంగాలలో ముందుండాలని తాము ఏ విషయంలో కూడా తక్కువ కాదని తమకు తామే మనోధైర్యంతో ముందుకెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ తో కలిసి సహకార సంఘాల సహాయంతో స్థానికంగా తయారుచేసిన సానిటరీ పాడ్లను మిషన్ రేలా పేరుతో ప్రారంభించారు. స్థానికంగా తయారుచేసిన ఈ సానిటరీ ప్యాడ్ లను గ్రామీణ మహిళల సాధికారత కొరకై ఎక్కడికి వెళ్లే అవసరం లేకుండా మన వద్దకే అందిస్తారని అతి తక్కువ ఖర్చుతో దొరికే ఈ ప్యాడ్లను మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా డిఆర్డిఏ విజయలక్ష్మి మాట్లాడుతూ ఎన్ని కార్యక్రమాలు ఉన్నా కూడా మారుమూల ప్రాంతమైనటువంటి అల్లంపల్లి గ్రామీణ ప్రాంతాలలో మహిళలు తమ సాధికారత అభ్యున్నతి కొరకై కృషి చేయాలని స్థానికంగా తయారుచేసిన ఈ ప్యాడ్లను ఉపయోగించడం వలన వీటిని తయారు చేసే స్వయం సహాయక సంఘాలకు కూడా ఆర్థికంగా భరోసా కల్పించినట్టు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో,స్వయం సహాయక సంఘాల గ్రూపులు, జీయర్ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం అందరికి ఆదర్శప్రాయం

**జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్**

**నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి15,జనంసాక్షి:** గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి నీ పురస్కరించుకొని గురువారం మొదటిసారిగా ఖానాపూర్ లోని ప్రభుత్వ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల లో జిల్లా పాలనాదికారి ఆశిష్ సాంగ్వాన్ బోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాదికారి మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ 1739, ఫిబ్రవరి 15 న అనంతపురం జిల్లా రాంజీ తాండా లో జన్మించారని అన్నారు., హింస, మత్తు , ధూమ పానాలకు దూరంగా వుండాలని హితువు పలికి యావత్ ప్రజానికానికి ఆదర్శంగా నిలిచారని , బంజారా జాతిని చీకటి నుంచి వెలుగులోకి తీసుకొచ్చిన ఒక విప్లవ చైతన్య మూర్తి, గిరిజనులకు ఆదర్శప్రాయుడు సద్గురు దేశం గర్వించదగ్గ గొప్ప ఆధ్యాత్మికవేత్త , .సమాజ శ్రేయస్సు కోసం సంత్ సేవాలాల్ చూపించిన మార్గం ఆదర్శనీయమన్నారు. సేవాలాల్ మహారాజ్ తన బోధనల వల్ల బంజారా జాతి పురోగమించడానికి కృషి ఎంతో చేశారని, వారి అభివృద్ధికి, తండాల నిర్మాణానికి సేవాలాల్ తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడని ఆయన సేవలను కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా వారి జయంతి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని , విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, సేవాలాల్ మహారాజ్ ఆశయాలను కొనసాగించాలని , వారు చూపించిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ జిల్లా అధికారి అంబాజి, డీఈఓ, ప్రిన్సిపల్, ఎంపిడిఓ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మేడారంలో ఆహార పదార్థాల పరిశీలనలో నిమగ్నమైన ఫుడ్ సేఫ్టీ అధికారులు..



**ములుగు ప్రతినిధి,ఫిబ్రవరి 15(జనంసాక్షి):** తెలంగాణ కుంభమేళ శ్రీ సమ్మక్క సారక్క మేడారం జాతరలో భక్తుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా తినుబండారాలను పరిశీలించి నాణ్యమైన ఆహారం మాత్రమే సేకరించి తినాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు అమృత శ్రీ,బాపూజీ,కృష్ణమూర్తి, రోహిత్ రెడ్డి,వాసు రామ్, ఎన్.అనూష,ఆర్. అనూష,ప్రత్యూష లను నియమించగా వారు మహా జాతరలో విడివిడిగా ప్రాంతాలవారీగా విడిపోయి,ఆయా ప్రదేశాల్లో ఆహార పదార్థాలు తయారుచేయు,తయారుచేసిన,రకరకాల రంగులు కలిపిన పదార్థాలను పరిశీలించి సుమారు 15 లీటర్ల మరిగిన నూనెను పారబోసి వ్యాపారులకు తగు సూచనలు సలహాలు ఇచ్చి మంచి శుచి శుభ్రమైన ఆహార పదార్థాలను మాత్రమే భక్తులకు కొనుగోలుదారులకు అందించాలని సూచిస్తూ ఒకవేళ ఎవరైనా వ్యాపారులు అత్యాశకు పాల్పడి తినుటకు వీలుగాని తినుబండారాలను విక్రయించినట్లయితే చట్టరీత్యా చర్య తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ఆయా తిను బా%శీ%డాగార కేంద్రాల వద్ద వేచి ఉన్న వినియోగదారుల,భక్తులతో మాట్లాడుతూ వేడివేడి,కల్తీ లేని శుచి శుభ్రమైన ఆహార పదార్థాలు మూత వేసి ఉన్నవి మాత్రమే భుజించాలని,తినడానికి ఏదైనా పదార్థం కొనుగోలు చేయు సమయంలో ఆ పదార్థం పై ఉన్నటువంటి పూర్తి సమాచారాన్ని తెలుసుకొని ఆమోదయోగ్యమైన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని, రంగులు కలిపిన ఆహార పదార్థాలను, తినకూడదని త్రాగునీరు,కూల్ డ్రింక్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని భక్తులకు సూచించారు.

# క్రీడా ప్రాంగణ అభివృద్ధికి రూ.30 లక్షలు మంజూరు..

- ప్రైమరీ హెల్త్ సెంటర్ లో ఖాళీ ప్రదేశాన్ని సుందరీకరణ చేయాలి..
- ఎర్రకుంట చెరువు శిఖం భూమిని చదును చేసి ప్రభుత్వ కార్యలయాల నిర్మాణాలకు సిద్ధం చేయాలి..
- ఎన్పసి బిల్డింగ్ నిర్మాణానికి రెండున్నర ఎకరాల భూమి గుర్తింపు..
- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా..





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో,(జనంసాక్షి):** క్రీడా ప్రాంగణ అభివృద్ధికి రూ.30 లక్షలు మంజూరు అయినట్లు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని కూరగాయల మార్కెట్ సమీపంలో గల క్రీడా ప్రాంగణాన్ని గురువారం కలెక్టర్ సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. క్రీడా ప్రాంగణం అభివృద్ధికి రూ. 30 లక్షల నిధులు మంజూరు అయ్యాయని, అందులో రూ.10 లక్షల వ్యయంతో చుట్టు ఇనుప కంచెను ఏర్పాటు చేసి, రూ.20 లక్షలతో మైదానంలో 50 లేదా 60 మంది కూర్చొని క్రీడలను వీక్షించేలా మెట్లు నిర్మాణం చేయాలని అన్నారు. అలాగే క్రీడా మైదానంలో ఆయా రకాల క్రీడలను ఆడేందుకు గాను పలు మౌలిక సదుపాయల కల్పనకు కృషి చేసి సోలార్ లైట్లను, సిసి కెమెరాలను ఏర్పాటు చేసి క్రీడా సామగ్రిని భద్రపరిచేందుకు వీలుగా ఒక మినీ బిల్డింగ్ ను నిర్మాణం చేయాలన్నారు. ముఖ్యంగా క్రీడల్లో యువత ఆసక్తి చూపేలా, వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్, క్రికెట్ క్రీడలకు ప్రాముఖ్యత నిచ్చేలా క్రీడా ప్రాంగణాన్ని తీర్చిదిద్దాలని, అంచనా వ్యయాన్ని రూపొందించి, త్వరితగతిన పనులను మొదలు పెట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రైమరీ హెల్త్ సెంటర్లో ఖాళీ ప్రదేశాన్ని పూలు పండ్ల చెట్లతో సుందరీకరణ చేయాలన్నారు. మండల కేంద్రంలోని 5 ఎకరాల విస్తీర్ణంతో ఎర్రకుంట చెరువు శిఖం భూమిని చదును చేసి ఇరిగేషన్ శాఖ నుండి ఎన్ ఓ సి తీసుకుని పలు ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం కోసం భూమిని వినియోగించుకోవాలన్నారు. కాటారం మండలంలోని మద్దులపల్లి గ్రామ శివారులో గల రెండున్నర ఎకరాల ఫారెస్ట్ భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని ఎం ఏ సి బిల్డింగ్ నిర్మాణానికి వినియోగించాలని చెప్పారు. అనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి, 10 వ తరగతి విద్యార్థులకు గణితం, ఫిజిక్స్, బయో సైన్స్ పాఠాలను బోధించి వచ్చే నెలలో జరిగే 10వ తరగతి వార్షిక పరీక్షల్లోఉత్తీర్ణత సాధించి మెరుగైన ఫలితాలు సాధించి భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సాయిలు, ఆశోక్, ఎంపిపి సమ్మయ్య, తహశీల్దార్ నాగరాజు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మెరుగైన సేవలతో మంచిపేరు తెచ్చుకోవాలి

## ఎంపిడివో లతో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ సమీక్ష



**ఖమ్మం జిల్లా బ్యూరో, ఫిబ్రవరి15(జనంసాక్షి):** శాఖాపర లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎంపిడివో లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. నూతనంగా బదిలీపై జిల్లాకు వచ్చిన ఎంపిడివో లు కలెక్టర్ కు పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ, మెరుగైన సేవలతో మంచిపేరు తెచ్చుకోవాలన్నారు. బదిలీలు, పోస్టింగ్ లు ప్రతి ఉద్యోగికి కొత్త జన్మ లాంటిదని, కొత్త స్టేషన్ కి వెళ్లినప్పుడల్లా, ప్రజాప్రతినిధులు, ప్రజలు క్రొత్త వారు ఉంటారని, ఇప్పుడు ఎలా పనిచేస్తున్నారు, ప్రజలకు ఎంత అందుబాటులో వుంటున్నారు, ఎంత బాధ్యాయుతంగా, ఎంత నిజాయితీతో వున్నారు అన్నది ముఖ్యమని అన్నారు. క్రొత్త ప్రభుత్వం, ప్రజలు క్రొత్త అంచనాలతో ఉంటారని, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని ఆయన తెలిపారు. సర్పంచ్ ల పదవీకాలం ముగిసినందున, ఎంపిడివో లపై ఎంతో బాధ్యత ఉందని అన్నారు. గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన ఉందని, గ్రామాల్లో ప్రత్యేక అధికారులను మార్గనిర్దేశం చేస్తూ, ప్రజలకు మంచి పాలన అందించాలన్నారు. ఎంపిడివో లు చేసే పనులతో గ్రామాల్లో మార్పు వస్తుందన్నారు. ఎన్నికల సమయమని, నిష్పక్షపాతంగా పనిచేయాలన్నారు. లేబర్ టర్నోవర్ పెంచాలన్నారు. వ్యవసాయ పనులు ఉండవు కాబట్టి, అందరూ ఉపాధి హామీ పనులపై ఆధారపడతారని, ప్రతిఒక్కరికి పని కల్పించాలని అన్నారు. అవసరమైతే జాబ్ కార్డులు ప్రింట్ చేయించాలన్నారు. ప్రతి మండలంలో కనీసం 5 వేల ఉపాధి హామీ కూలీలు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. షెల్ఫ్ వర్క్ లు సరాసరి 200 కి తగ్గకుండా చూడాలన్నారు. మంజూరు పనులు వారంలోగా పూర్తికి చర్యలు తీసుకోవాలని, క్రొత్త పనులకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ప్రత్యేక అధికారులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. నర్సరీల్లో త్వరగా మొలకెత్తే మొక్కలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రాజెక్ట్ రాస్తా లో భాగంగా గ్రామాల్లోని డొంకల ఆక్రమణలు తొలగించి, రహదారి నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. మహాలక్ష్మి పథకం క్రింద రూ. 500 లకు గ్యాస్ సిలిండర్ లో భాగంగా దరఖాస్తుల పరిశీలన వెంటనే పూర్తి చేయాలన్నారు. అధికారులు చిత్తశుద్ధితో విధుల నిర్వహణ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షలో జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, ఆర్. డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ హరికిషన్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, డిప్యూటీ సిఇఓ బి. నాగలక్ష్మి, డివిజనల్ పంచాయతీ అధికారులు, ఎంపిడివో లు, తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు మున్సిపాలిటీని పంచాయతీలుగా మార్చండి – పాయం

- 19 సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని గ్రామాలు
- పనులు లేక పస్తులుంటున్న పేదలకు దారి చూపండి
- అభివృద్ధి పేరుతో కోట్ల రూపాయల ప్రజా ధనం వృథా
- మున్సిపాలిటీ పన్నులు కట్టేది కొండంత అభివృద్ధి చేసింది గోరంత
- జీరో అవర్లో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు






**మణుగూరు,ఫిబ్రవరి 15 (జనంసాక్షి):** పినపాక నియోజకవర్గం పూర్తి ఏజన్సీ ప్రాంతం కావడంతో మణుగూరు మున్సిపాలిటీలో ఎన్నికలు లేక అభివృద్ధి అస్తవ్యస్థంగా మారిందని పినపాక శాసనసభ్యులు అన్నారు. గురువారం అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో జరిగిన జీరో అవర్లో ఆయన మాట్లాడుతూ... విలీనం అయిన గ్రామాల రైతులకు వ్యవసాయ కూలీలు జీవనోపాధి కోల్పోతున్న నేపథ్యంలో మున్సిపాలిటీని పంచాయతీలుగా మార్చాలని అన్నారు. 2005కు పూర్వం మణుగూరు మేజర్ గ్రామ పంచాయతీగా ఉందన్నారు. మున్సిపాలిటీగా మారిన అనంతరం కొందరు కోర్టును ఆశ్రయించడంతో 19 సంవత్సరాలు ఎన్నికలు నిర్వహణ లేక 13 గ్రామ పంచాయతీల అభివృద్ధికి నోచుకోలేదన్నారు. దీంతో కోట్లాది రూపాయలు విడుదలైన పాలన, అభివృద్ధి అస్తవ్యస్థంగా మారి మున్సిపాలిటీలో విలీనం అయిన 13 గ్రామాల పేద ప్రజలు వ్యవసాయ కూలీలు, రైతులకు గ్రామీణ ఉపాధి హామీ పనులు లేక పస్తులుంటున్నారన్నారు. అంతేకాకుండా ఇంటి పన్నులు, నీటి సరఫరా పన్నుల భారంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత ప్రభుత్వంలోనూ తాను అప్పటి గవర్నర్ కు 13 గ్రామాలను నాలుగు గ్రామ పంచాయతీలుగా మార్చాలని వివరించినప్పటికీ సమస్య పరిష్కారానికి నోచుకోలేదని వివరించారు. గిరిజనులు, వ్యవసాయ కూలీలు అధికంగా జీవించే ఏజన్సీ ప్రాంతమైన పినపాక నియోజకవర్గంలోని మణుగూరు పట్టణ ప్రజల జీవన విధానాలను, ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని రాయిగూడెం, కమలాపురం, అన్నారం, కుంకుడు చెట్ల గుంపు నాలుగు గ్రామ పంచాయతీలుగా చేయాలని విజ్ఞప్తి చేశారు. మొదటిసారి అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడే అవకాశం కల్పించిన స్పీకర్ కి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు.

# కెఓసి – 2 విస్తరణ ప్రాజెక్టుకు ప్రజాభిప్రాయ సేకరణ

- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలా అధ్యక్షతన నిర్వహణ
- ఎవరికీ ఏ నష్టం ఉండదని అధికారులు.. నష్టమే అని ప్రజలు
- దుమ్ము ధూళితో అనారోగ్య పాలవుతున్న ప్రభావిత గ్రామాలు
- ఓసీల ప్రభావంతో అడుగంటుతున్న తాగు సాగునీరు
- మొత్తానికి ప్రజాభిప్రాయానికి ఆమోదం తెలిపిన కలెక్టర్



**టేకులపల్లి, ఫిబ్రవరి 15( జనంసాక్షి):** టేకులపల్లి మండలం సింగరేణి కోయగూడెం ఉపరితల గని – 2 విస్తరణ పనుల కోసం గురువారం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలా అధ్యక్షతన సమావేశాన్ని తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి కొత్తగూడెం (ఈఈ) బి.రవీందర్ నిర్వహించారు. ప్రజాభిప్రాయ సేకరణలో భూములు కోల్పోతున్న భూనిర్వాసితులు, ప్రభావిత గ్రామాల ప్రజలు, వివిధ కార్మిక సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు పలువురు మాట్లాడుతూ దేశాభివృద్ధి కోసం బొగ్గు ఉత్పత్తి కోసం సహకరించడానికి అంతా సిద్ధమేనని, కానీ భూములు కోల్పోతున్న ఆదివాసి గిరిజనులు, గిరిజనేతరులు తీవ్రంగా నష్టపోతున్నారని, నష్టపరిహారాలలో సముచిత న్యాయం జరగడం లేదని, కనీసం ఉపాధి కల్పించడం లేదని, పరిసర ప్రాంతాలను బాగు చేయడం లేదని సింగరేణి అధికారుల నిర్వాకంపైతీవ్రంగా ధ్వజమెత్తారు. ప్రజాభిప్రాయ సేకరణలో సింగరేణి అధికారులు వారికి అనుకూలంగా మాట్లాడించుకోవడం కోసం కొంతమందికి శిక్షణ ఇచ్చి ప్రజాభిప్రాయ సేకరణలో వారు మాట్లాడే తీరుకు అన్ని రాజకీయ పార్టీ నాయకులు, అన్ని వర్గాల ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. వెంటనే డిఎస్పి రమణమూర్తి ఆధ్వర్యంలో అందర్నీ సముదాయించి కొనసాగించారు. కేటసి విస్తరణ పనులతో ఎలాంటి వ్యవసాయ భూములకు, అటవీ భూములకు, గ్రామాలకు నష్టం జరగదని, ఉన్న గని ప్రాంతాన్ని మాత్రమే విస్తరిస్తున్నామని సింగరేణి ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ తెలిపారు. మొత్తం 446.10 హెక్టార్ల భూమి అవసరం ఉందని అందులో ప్రభుత్వ భూమి 100.247 హెక్టార్లు, ఎస్టైన్మెంట్ భూమి 70.708 హెక్టార్లు, ప్రైవేట్ భూమి 43.305 హెక్టార్లు, సర్ఫస్ హక్కులు కలిగిన అటవీ భూమి 231.840 హెక్టార్లు భూమి సింగరేణి స్వాధీనం లోనే ఉందని, నిర్వాసితులు, భూమికి నష్టపరిహారం చెల్లింపు ఇవ్వడం కానీ, ఆర్ అండ్ ఆర్ చెల్లింపులు లేవని, కేవలం పర్యావరణ అనుమతులు మాత్రమే అవసరమని తెలిపారు. గని ప్రాంతం సమీపంలోని ప్రజల అభిప్రాయాలూ తెలుసుకొనేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశారని తెలిపారు. సింగరేణి జనరల్ మేనేజర్ (పర్యావరణం) గణపతి సింగరేణికి వచ్చే ఆదాయ వనరులు బొగ్గు ఉత్పత్తి, పర్యావరణం కోసం చేపట్టే చర్యలపై వివరించారు.

కెఓసి – 2 విస్తరణ ప్రాజెక్టుకు ప్రజాభిప్రాయ సేకరణ అంత బూటకమేనని పలువురు నాయకులూ అభిప్రాయం వ్యక్తం చేశారు. మొదట తమకు అనుకూలంగా ఉండేందుకు కొందరు సింగరేణి కాంటాక్ట్ కార్మికుల చేత చెప్పించారు. దీనిపై అక్కడ హాజరైన ప్రజలు నిరసన తెలిపారు. నాయకులూ ఆవునూరి మధు, బానోత్ ఉక్లా, రేపాకులా శ్రీనివాస్, గుగులోత్ రాంచందర్, కే సారయ్య, లక్కినేని సురేందర్ రావు, సర్వారెడ్డి, భూక్యా దళ్ సింగ్, బానోత్ రామ తో పాటు కొన్ని స్వచ్ఛంద సంస్థల సభ్యులు మళ్లాడారు. కొందరు మాత్రమే సింగరేణికి అనుకూలంగా మళ్లాడిన, ఎక్కువ మంది బొగ్గు అవసరాలు ముఖ్యమే ఐన ప్రభావిత ప్రాంతాల ప్రజలను పట్టించు కోవడం లేదని, వచ్చే నిధులు ఎటు పోతున్నాయో తెలియని పరిస్థితి అని అభిప్రాయం పడ్డారు. కాలుష్యం నివారణ చేస్తూ, సమీప గ్రామాలలో కనీస మౌలిక వసతులు కల్పించాలని కోరారు. అంతే కాకుండా నిర్వాసితులకు ఇంకా పరిహారం రాలేదని వివరించారు. అందరి అభిప్రాయాలను పరిశీలించిన కలెక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ పెట్రాంచెలక, బోడు, కొప్పురాయి గ్రామాలలో ఆర్ఓఆర్ ప్లాంట్ల ఏర్పాటుతో పాటు, సింగరేణి ఒప్పుకున్నా పనులన్నీ ఈ ఏడాదిలోనే పూర్తి చేయాలనీ తెలిపారు. ఇది కేవలం పర్యావరణ అనుమతుల కోసమేనని, ఇతర సమస్యలను తానూ త్వరలో చర్చించి



పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో యస్ ఓ టు జిఎం మల్లారపు మల్లయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్స్ ప్రహ్లాద్, బొల్లం వెంకటేశ్వర్లు, గని మేనేజర్ సౌరబ్ సుమన్ ఇతర ఏరియా గనులు విభాగాల ఉన్నతాధికారులు, ట్రేడ్ యూనియన్ నాయకులు, ఉద్యోగులు పరిసర గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఇల్లందు డిఎస్ పి రమణ మూర్తి ఆధ్వర్యంలో టేకులపల్లి సిఐ తాటిపాముల సురేష్ బందోబస్త్ చర్యలు చేపట్టారు. ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా పోలీసులు, సింగరేణి భారీ బందోబస్త్ ఏర్పాటు చేశారు.

# గిన్నిస్‌లో యాదాద్రి జిల్లా వాసి ఘనత

**యాదాద్రి, ఫిబ్రవరి 15 (జనంసాక్షి):** పట్టుదలతో అనేక సాహస విన్యాసాలు చేస్తున్న గ్రామీణ వాసి ఏకంగా నాలుగు గిన్నిస్ వరల్డ్ రికార్డులను సొంతం చేసుకొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన పనికెర క్రాంతి(36) ఫిబ్రవరి 2 నుంచి 6 వరకు ఇటలీలోని మిలాన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రికార్డు సృష్టించారు. 8వ న్యాయ నిర్ణేతలు నాలుగు గిన్నిస్ వరల్డ్ రికార్డుల్లో విజయం సాధించినట్లు ప్రకటించి, ధ్రువపత్రాలను అందజేశారు. తిరుగుతున్న 35 టేబుల్ ఫ్యాన్లను 60 సెకన్లలో నాలుకతో ఆపడం గత రికార్డు కాగా క్రాంతి 57 ఫ్యాన్లు ఆపారు. గొంతులో కత్తులు దింపుకొని 1,696 కిలోల బరువును 5 మీటర్ల దూరం లాగడం ఇప్పటిదాకా ఉన్న రికార్డు కాగా క్రాంతి 1,944 కిలోల బరువును లాగి దానిని అధిగమించారు. 360 డిగ్రీల సెల్సియస్ వేడిలో మరుగుతున్న నూనెలో 12 చికెన్ ముక్కలను చేతితో బయటకు తీయడం ఇప్పటిదాకా ఉన్న రికార్డు. క్రాంతి అలా 17 చికెన్ ముక్కలను బయటకు తీశారు. ముక్కులో నాలుగు అంగుళాల మేకులు దించుకునే అంశంలో ఇప్పటిదాకా ఎలాంటి రికార్డూ లేదు. క్రాంతి 60 సెకన్లలో తన ముక్కు లోపలికి నాలుగు అంగుళాల 22 ఇనుప మేకులను రక్తపు చుక్క రాకుండా సుత్తితో కొట్టి లోపలికి దించుకొని రికార్డు సృష్టించారు. 'గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించాలన్న తపన నాకు ఎప్పటి నుంచో ఉంది.' అని క్రాంతి తెలిపారు.

# విజయవంతంగా ఎఫ్ఎల్సీ.. మాక్ పోలింగ్ నిర్వహణ

## జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ వెంకట్రావు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎఫ్ఎల్సీ, మాక్ పోలింగ్ విజయవంతంగా చేపట్టామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు. గురువారం కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈవీఎం గోదాంను అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంక తో కలసి సందర్శించి, చేపట్టిన మాక్ పోల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు లోబడి ఈ నెల 5 నుండి చేపట్టిన ఎఫ్ఎల్సీ, మాక్ పోలింగ్ విజయ వంతంగా చేపట్టినట్లు తెలిపారు. ఈసీఐఎల్ ఇంజనీర్లు, రెవెన్యూ సిబ్బంది ఎఫ్ఎల్సీలో పాల్గొన్నట్లు తెలిపారు. మొత్తం వివిప్యాట్స్ 1847, బియులు 2689, సియులు 1736 ఎఫ్ఎల్సీ చేపట్టినట్లు తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహణలో 1200 ఓట్లకు గాను 75 రౌండ్స్ కు 2 శాతం , 1000 ఓట్లకు గాను 64 రౌండ్స్ కి ఒక శాతం, అలాగే 500 ఓట్లకు గాను 32 రౌండ్స్ కి ఒక శాతం మాక్ పోలింగ్ నిర్వహించి ముగించడం జరిగినదన్నారు. మాక్ పోల్ అనంతరం ఈవీఎంలను గోడౌన్ లో భద్రపరిచి అన్ని రాజకీయ ప్రతినిధుల సమక్షంలో సీల్ వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు కృష్ణయ్య, జగదీశ్వర్ రెడ్డి, సూర్యానారాయణ, ఆయా నియోజక వర్గాల తహశీల్దార్లు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస రాజు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు చకిలం రాజేశ్వర రావు, ఎండీ.అబిద్, దేవరశెట్టి సత్యనారాయణ, కోట గోపి, దేగల రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతరకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తాం..

## మేళ్లచెరువు జాతర ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపిఎస్



**మేళ్లచెరువు మండలం (జనంసాక్షి):** ఈరోజు జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపీఎస్ ట్రైనీ ఐపీఎస్ అధికారి రాజేష్ మీనా తో కలిసి మేల్లచేరువు మహా శివరాత్రి జాతరకు సంభందించి పోలీసు బందోబస్తు ఏర్పాటు, వాహనాల మళ్లింపు, పార్కింగ్ ప్రదేశాలు, రోడ్డు మార్గాలు, జాతర నిర్వహించే స్థలం, దేవాలయం భద్రత పరిశీలించారు. అనంతరం స్వామివారి దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేల్లచేరువు మహాశివరాత్రి జాతరకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి భక్తులకు, ప్రజలకు భద్రత కల్పిస్తాం అని ఎస్పీ తెలిపినారు. బందోబస్తు ఏర్పాట్ల పై, జాతర నిర్వహణపై అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందించారు. దేవాలయం సిబ్బంది, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధుల తో సమన్వయంగా పని చేస్తామని తెలిపినారు. భక్తులు ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లు చేయాలని దేవాలయ సిబ్బందిని ఆదేశించారు. జాతరకు వచ్చే భక్తులు వాహనాలు నిలుపు కోవడానికి మేళ్ళచెరువు వచ్చి పోయే అన్ని ప్రధాన మార్గాల్లో పార్కింగ్ ప్రదేశాలు, హోల్డింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశాం అన్నారు. బారికెడ్స్, సైన్ బోర్డ్ లు ఏర్పాటు చేశాం అన్నారు. జాతరను సీసీ కెమెరాలద్వారా పర్యవేక్షణ చేస్తామని తెలిపినారు. ఎస్పీ వెంట ట్రైనీ ఐపీస్ అధికారి రాజేష్ మీనా, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాజేష్, కోదాడ రూరల్ సర్కిల్ సీఐ రజిత రెడ్డి, స్థానిక ఎస్సై పరమేష్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై సురేష్, స్థానిక అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# సూర్యాపేట మున్సిపాలిటీ బడ్జెట్ రూ.87.05 కోట్లు



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** సూర్యాపేట మున్సిపాలిటీ 2024-25 సంవత్సరపు బడ్జెట్ సమావేశాన్ని గురువారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. రాబోయే ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్ ను రూ.87.05 కోట్లతో ఆమోదించారు. మున్సిపల్ సాధారణ నిధుల ద్వారా రూ.39.50 కోట్లు, డిపాజిట్లు, ఋణములు పద్దు క్రింద రూ.4.05 కోట్లు, వివిధ గ్రాంట్ల ద్వారా రూ.43.50 కోట్లు అంచనా వేశారు. వేతనాలకు రూ.1450 లక్షలు, పారిశుద్ధ్య నిర్వహణకు రూ.398 లక్షలు, విద్యుత్ చార్జీల క్రింద రూ.299 లక్షలు, ఈఎస్ఎల్ విద్యుత్ చెల్లింపు రూ.200 లక్షలు, గ్రీన్ బడ్జెట్ క్రింద రూ.395.05 లక్షలు కేటాయించారు. ఇంజనీరింగ్ విభాగ నిర్వహణ కొరకు రూ.342 లక్షలు, సాధారణ పరిపాలనా వ్యయం క్రింద రూ.163 లక్షలు, పట్టణ ప్రణాళిక విభాగం ఖర్చు రూ.30 లక్షలు కేటాయించారు. విలీన గ్రామాలకు వివిధ అభివృద్ధి పనులకు రూ.224.00 లక్షలు, ప్రజా సౌకర్యాల పద్దు క్రింద రూ.82 లక్షలు, వివిధ అభివృద్ధి పనుల కొరకు రూ.367.45 లక్షలు కేటాయించడం జరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సర సవరించిన బడ్జెట్ ఆదాయము రూ.104.04 కోట్లుగా ఆమోదించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన బడ్జెట్ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు, అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంక, కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వ చేసిన 90 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



**చిలుకూరు,ఫిబ్రవరి 15(జనంసాక్షి):** చిలుకూరు ఎస్.ఐ సురభి రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం.... మండలంలోని బేతవోలు గ్రామంలో లబ్దిదారుల నుండి కొనుగోలు చేసిన పిడిఎస్ బియ్యంను డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద గల సిసి రోడ్డు పక్కన బొలిశెట్టి భద్రయ్య ఓపెన్ ప్లాట్ లో అక్రమంగా నిలువ చేసిన వాటిని ఎక్కువ లాభంతో వేరే చోట అమ్మకానికి అక్కడ డంపు చేసినారని సమాచారం అందడంతో గురువారం తెల్లవారు జామున ఎస్.ఐ బృందం హుటా హుటిన వెళ్ళగా అక్కడ పోలీసు వారిని చూసి బేతవోలు గ్రామానికి చెందిన బెజవాడ సైదులు అక్కడ నుండి పారిపోయాడు. అక్కడ ఉన్న పి.డి.ఎస్ బియ్యమును లెక్కించగా 122 తెల్లని బస్తాలలో ఉన్న బియ్యం సుమారుగా 50 క్వింటాలు ఉంటాయని తెలిపారు. ఎస్సై ఇద్దరు పంచుల సమక్షంలో పంచనామా జరిపి అట్టి పి.డి.ఎస్ బియ్యాన్ని సీజ్ చేసి బెజవాడ సైదులు పై కేసు నమోదు చేశామని తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన బెజవాడ లక్ష్మీనారాయణ 40 క్వింటాల పి.డి.ఎస్ బియ్యంను ఇదే గ్రామానికి చెందిన బొల్లు నరసమ్మ ఇంట్లో నిలువ చేయడంతో వాటిని పట్టుకుని సీజ్ చేసి బెజవాడ లక్ష్మీనారాయణ పై కేసు నమోదు చేశారు. ప్రభుత్వం పేదవాడి కడుపు నింపడం కోసం దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న సామాన్యులకు రేషన్ బియ్యం రూపాయికే అందిస్తుంది. కానీ ఆ చౌకధర బియ్యాన్ని లబ్ధిదారుల నుంచి బియ్యాన్ని సేకరించి అక్రమార్కులు 15 రూపాయల నుంచి 20 రూపాయల వరకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. చిలుకూరు మండలంలో విచ్చలవిడిగా రేషన్ దందా కొనసాగుతున్న దీనిని కంట్రోల్ చేయడంలో అధికార యంత్రాంగం తీవ్రంగా విఫలమవుతుందని ప్రజలు వాపోతున్నారు.

# సిఎం చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్న తాడువాయి వాసి

**మునగాల, ఫిబ్రవరి 15(జనంసాక్షి):** మునగాల మండల పరిధిలోని తాడ్వాయి గ్రామానికి చెందిన జిల్లేపల్లి శోభన్ బాబు ఇటీవల వెలువడిన గురుకుల కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఫలితాలలో జనరల్ క్యాటగిరిలో రాష్ట్రంలో రెండో స్థానంలో ఉద్యోగం పొందడంతో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గురుకుల కళాశాల ఫిజికల్ డైరెక్టర్ గా నియామకపత్రం అందుకోవడం జరిగింది. ఈ సంఘటన తాడ్వాయి గ్రామానికి ఎంతో గర్వ కారణమని, తన కుమారుడు ప్రభుత్వం ఉద్యోగం పొందడం ఎంతో ఆనందంగా ఉంది అని కుటుంబ సభ్యులు తెలిపారు. అంతేకాకుండా శోభన్ బాబుకు పలువురు నాయకులు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.



# ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి

- మహిళల భద్రతే షీ టీం లక్ష్యం
- హుజూర్ నగర్ ఎస్.ఐ ముత్తయ్య



**హుజూర్ నగర్ ఫిబ్రవరి 15 (జనంసాక్షి):** ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని హుజూర్ నగర్ ఎస్ఐ ముత్తయ్య అన్నారు. గురువారం హుజూర్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ ముత్తయ్య మాట్లాడుతూ మహిళలు, విద్యార్థినులు ఈవ్‌టీజింగ్‌కు గురైతే షీటీం వెంటనే స్పందిస్తుందని మహిళల రక్షణ కోసమే షీటీమ్స్ ఏర్పాటు చేసారని, సైబర్ నేరాల పట్ల ప్రజలు పూర్తి అవగాహన కలిగి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్.ఐ ముత్తయ్య వివరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు ఎడ్యుకేషన్ అవేర్నెస్ తో పాటు జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు, మహిళల భద్రత, రక్షణ,100 డైల్ , సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్, సైబర్ నేరాలు, టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి, సెల్ ఫోన్ వలన కలిగే అనర్థాల గురించి, విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి విద్యార్థి, విద్యార్థినిలకు ఎస్.ఐ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బలరాం రెడ్డి, ఇతర పోలీసు సిబ్బంది, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

శుక్రవారం
16 ఫిబ్రవరి 2024
తెలంగాణ
జనంసాక్షి
www.janamsakshi.org
విపణి
JANAMSAKSHI DAILY




# ప్రపంచ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా జర్మనీ

- జపాన్‌ను వెనక్కి నెట్టిన జర్మనీ
- 1.9 శాతం జపాన్ ఆర్థిక వ్యవస్థ జీడీపీ వృద్ధి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి14(జనంసాక్షి) :** జపాన్‌ను వెనక్కి నెట్టిన జర్మనీ.. ప్రపంచం లో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. గత 14 ఏళ్లుగా మూడో స్థానంలో ఉన్న జపాన్..నాలుగో స్థానానికి పడిపోయింది. ఆర్థిక మాంధ్యం ప్రభావానికి లోనవుతున్న జపాన్‌ను వెనక్కి నెట్టి జర్మనీ మూడో స్థానంలో నిలిచింది. తాజా గణాంకాల మేరకు గత సంవత్సరం జపాన్ ఆర్థిక వ్యవస్థ 1.9 శాతం జీడీపీ వృద్ధిని నమోదు చేసుకుంది. గత ఏడాది జపాన్ 4.2 ట్రిలియన్ డాలర్ల వాస్తవిక జీడీపీ నమోదు చేసుకోగా.. జర్మనీ 4.4 ట్రినియన్ డాలర్లు నమోదు చేసుకుంది. దేశంలో వృద్ధుల సంఖ్య పెరగడం, పిల్లల సంఖ్య తగ్గడం జపాన్ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతోంది. ఫలితంగా జపాన్ పోటీతత్వాన్ని, ఉత్పాదకతను కోల్పోతోందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. డాలర్‌తో పోలిస్తే యెన్ విలువ పతనం కావడంతో జపాన్ ఆర్థిక పరిస్థితి బలహీనపడింది. డాలర్‌తో పోలిస్తే జపాన్ కరెన్సీ 2022లో దాదాపు 20 శాతం క్షీణించగా, 2023లో ఏడు శాతం పడిపోయింది. ఒకప్పుడు అగ్ర రాజ్యం అమెరికా ఆర్థిక వ్యవస్థను ఛాలెంజ్ చేసిన జపాన్.. ఇప్పుడు క్రమంగా తన ప్రాభవాన్ని కోల్పోతోంది. 1990ల నుంచి జపాన్ ఆర్థిక వ్యవస్థ జోరు తగ్గింది. 2010 నాటి వరకు జపాన్ ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా చలామణి అయ్యేది. అయితే ఆ దేశాన్ని చైనా వెనక్కి నెట్టి.. రెండో స్థానాన్ని సొంతం చేసుకుంది. ఇప్పుడు చైనా ఆర్థిక వ్యవస్థ పరిణామం జపాన్ కంటే నాలుగు రెట్లు ఎక్కువగా ఉంది. ఇప్పుడు జపాన్ మరో స్థానాన్ని కోల్పోయి.. జర్మనీ కంటే దిగువన నాలుగో స్థానానికి పరిమితం అయ్యింది. యూరఫ్ దేశాల్లో జర్మనీ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తోంది. అయితే జర్మనీ ఆర్థిక పరిస్థితి కూడా ప్రస్తుతం కొన్ని ఆటుపోట్లను ఎదుర్కొంటోంది.జపాన్, జర్మనీ ఆర్థిక వ్యవస్థలు నేలచూపులు చూస్తుండగా.. భారత్ ఆర్థిక వ్యవస్థ పైపైకి దూసుకుపోతోంది. కొన్నేళ్లలో జర్మనీ, జపాన్‌లను భారత్ వెనక్కే నెట్టి.. మూడో స్థానానికి ఎగబాకే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం అమెరికా, చైనా, జర్మనీ, జపాన్‌ల తర్వాత ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఉంది. జర్మనీలో ద్రవ్యోల్బణం గరిష్ట స్థాయికి చేరుకుంది. ఇంధన ధరలు ఆకాశాన్ని అంటుతుండటంతో ఆర్థిక వృద్ధి నిలిచిపోయింది. జపాన్, జర్మనీ జనాభాలో వృద్ధుల సంఖ్య పెరుగుతుండగా.. సహజ వనరులు తగ్గుతున్నాయి. ఆ రెండు దేశాలు కార్ల ఎగుమతిలో కఠినమైన పోటీని ఎదుర్కొంటున్నారు. ఐఎంఎఫ్ డేటా ప్రకారం, భారతదేశం 2026లో జపాన్‌ను, 2027లో జర్మనీ ని అధిగమించగలదని అంచనా. కానీ జపాన్ , జర్మనీల్లో నెలకొన్న ప్రతికూ ల ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా భారత్ త్వరలోనే ఈ దేశాలను అధిగమించే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఫోర్బ్స్ ప్రకారం, అమెరికా ప్రస్తుతం 27.974 ట్రిలియన్ల డాలర్లతో ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. 18.566 ట్రిల్లియన్ డాలర్లతో చైనా రెండో స్థానంలో నిలుస్తోంది. 4.730 ట్రిల్లియన్ డాలర్లతో జర్మనీ మూడో స్థానంలో, 4.291 ట్రిల్లియన్ డాలర్లతో జపాన్ నాలుగో స్థానంలో ఉన్నాయి. భారతదేశం 4.112 ట్రిలియ న్ డాలర్లతో ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తోంది.

# వీసా, మాస్టర్ కార్డ్స్‌కు ఎదురుదెబ్బ!

## లావాదేవీలపై ఆర్బీఐ ఆంక్షలు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి14(జనంసాక్షి) :** నిబంధనలు పాటించి బ్యాంకులు, ఆన్‌లైన్ పేమెంట్ సంస్థలపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొరడా ఝులిపిస్తోంది. రూల్స్ ఉల్లంఘించినందుకు చర్యలు చేపడుతోంది. వాటి లావాదేవీలపై ఆంక్షలు విధిస్తోంది. ఇటీవల పేటీఎంపై ఆంక్షలు విధించగా, ఇప్పుడు మరో చెల్లింపుల సంస్థలకు షాకిచ్చింది. పేటిఎంపై చర్య తర్వాత కార్డ్ చెల్లింపు గేట్‌వేలు వీసా, మాస్టర్ కార్డ్, అమెక్స్, డైనర్‌లకు రిజర్వ్ బ్యాంక్ పెద్ద దెబ్బ వేసింది. కమర్షియల్ కార్డులను ఉపయోగించి విక్రేతలకు చెల్లింపులు చేయడాన్ని ఆర్‌బిఐ ఇటీవల నిషేధించింది. అయితే రిజర్వ్ బ్యాంక్ ఈ నిషేధం ఎందుకు విధించిందనే దానిపై స్పష్టమైన సమాచారం రాలేదు. మీడియా నివేదికల ప్రకారం.. కేవైసీ లేని వ్యాపారులకు ఈ కంపెనీల కార్డుల ద్వారా చెల్లింపులు జరుగుతున్నాయని రిజర్వ్ బ్యాంక్ గుర్తించింది. అయితే ఇప్పటికీ కార్డుల ద్వారా చెల్లింపులు జరుగుతున్నాయి. కొన్ని పెద్ద లావాదేవీల్లో మోసం, మనీలాండరింగ్ జరిగినట్లు ఆర్బీఐ అనుమానిస్తోంది. ఇలాంటి ఆరోపణల కారణంగా పేటీఎంపై కూడా బ్యాంక్ చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. మార్చి 1 నుంచి పేటీఎం బ్యాంకు లావాదేవీలు నిలిచిపోతాయి. ప్రస్తుతం యూపీఐ చెల్లింపు ప్లాట్‌ఫారమ్ ఈడీ విచారణను ఎదుర్కొంటోంది. కేవైసీని అనుసరించని చిన్న వ్యాపారులు చేసే లావాదేవీలపై ఆర్బీఐ చర్యలు చేపడుతోంది. దీని తరువాత, కొన్ని ఫిన్‌టెక్‌లు అటువంటి లావాదేవీలను నిలిపివేయడం గురించి ఆలోచించవలసి ఉంటుంది. వాస్తవానికి, ఐ క్రేడ్. పేటిఎం, నో బ్రోకర్ వంటి యాప్‌లు కస్టమర్‌లు కార్డ్ ద్వారా ఛార్జీని చెల్లించడానికి అనుమతిస్తాయి. సాధారణంగా వ్యాపారాలు నెట్ బ్యాంకింగ్ లేదా పేటిఎం వంటి ఆర్బీఐ నుండి బల్క్ బదిలీ ద్వారా చెల్లింపులు చేస్తాయి. కార్డ్‌ల ద్వారా వ్యాపార విక్రేతలకు చెల్లింపులు చేసే ప్రక్రియను అభివృద్ధి చేసిన ఫిన్‌టెక్, కార్డ్ నెట్‌వర్క్‌లు తప్ప ఈ రంగంలో కార్డ్ చెల్లింపులు సాధారణంగా ఉపయోగించడం ఉండదు. ఫిన్‌టెక్ విక్రేతలు, ఎన్‌క్యాష్, పేమేట్ వంటి సరఫరాదారులు చెల్లింపు వంటి వ్యాపార అవసరాలను దృష్టిలో ఉంచుకుని చెల్లింపు సౌకర్యాలను అందిస్తారు.



| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
|---|---|---|
| హైదరాబాద్ | ₹ 530 | ₹ 64 |
| వరంగల్ | ₹ 532 | ₹ 64 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**
హైదరాబాద్

| | |
|---|---|
| ₹62,200 (24 క్యారెట్లు) | ₹57,500 (22 క్యారెట్లు) |

| చెన్నై | |
|---|---|
| ₹57,500 (22 క్యారెట్లు) | ₹46,000 (18 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹75,500

# మూడో రోజు లాభాల్లో ముగిసిన మార్కెట్లు..

- 228 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 71 పాయింట్లు పెరిగిన నిఫ్టీ

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో రోజు లాభాలను మూటకట్టుకున్నాయి. రోజంతా ఒడిదుడుకుల్లో కొనసాగినప్పటికీ... చివరకు కొనుగోళ్ల మద్దతుతో మార్కెట్లు లాభపడ్డాయి. ఈ రోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 228 పాయింట్లు లాభపడి 72,050కి పెరిగింది. నిఫ్టీ 71 పాయింట్లు పెరిగి 21,911 వద్ద స్థిరపడింది.

**బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్:** మహీంద్రా అండ్ మహీంద్రా (6.51%), ఎన్టీపీసీ (3.58%), పవర్ గ్రిడ్ కార్పొరేషన్ (2.79%), స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (2.46%), హెచ్డీఎఫ్సీ బ్యాంక్ (2.15%).

**టాప్ లూజర్స్:** యాక్సిస్ బ్యాంక్ (-2.11%), ఐటీసీ (-1.85%), హిందుస్థాన్ యూనిలీవర్ (-1.58%), నెస్లే (-1.32%), సన్ ఫార్మా (-0.79%). పేటీఎం షేర్లు ఈరోజు మరో 5 శాతం క్షీణించి రూ. 325.05 వద్ద ముగిశాయి.

# టాటాతో రిలయన్స్ డీల్!

భారతదేశంలో అత్యంత సంపన్నుడైన రిలయన్స్ అధినేత 'ముఖేష్ అంబానీ' సబ్‌స్క్రిప్షన్ బేస్డ్ శాటిలైట్ టీవీ అండ్ వీడియో స్ట్రీమింగ్ సర్వీస్ అయిన టాటా ప్లేలో 29.8% వాటాను కొనుగోలు చేసేందుకు చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ఇదే జరిగితే.. నెట్‌ఫ్లిక్స్, హాట్‌స్టార్, అమెజాన్‌లు గట్టి పోటీ ఎదుర్కోవాల్సి వస్తుంది. భారతదేశ టెలివిజన్ పంపిణీ రంగంలో తన ఉనికిని బలోపేతం చేసుకోవడానికి ఓటీటీ ప్లాట్‌ఫామ్, జియోసినిమా పరిధిని విస్తరించడానికి ముఖేష్ అంబానీ ఈ వ్యూహాత్మక చర్చలు జరపనున్నట్లు తెలుస్తోంది. టాటా గ్రూప్‌కు చెందిన హోల్డింగ్ కంపెనీ టాటా సన్స్‌కు టాటా ప్లేలో 50.2 శాతం వాటా ఉంది. దేశీయ దిగ్గజానికి మాత్రమే కాకుండా సింగపూర్ ఫండ్ టెమాసెక్‌కు టాటా ప్లేలో 20 శాతం వాటా ఉంది. ఇప్పటికే టాటా ప్లేలో తన వాటాను టాటా గ్రూప్‌కు విక్రయించడానికి టెమాసెక్ చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ఈ చర్చల సారాంశం ఇంకా బయటపడలేదు. అయితే ఇప్పుడు రిలయన్స్, టాటాల మధ్య ఒప్పందం కుదిరితే.. టాటా గ్రూప్, రిలయన్స్ మధ్య కుదిరిన మొదటి ఒప్పందం ఇదే అవుతుంది. ఒప్పందం కుదిరితే.. రిలయన్స్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్ జియోసినిమా పరిధిని టాటా ప్లే కస్టమర్‌లకు అందించనుంది.

# ఫ్లిప్‌కార్ట్ కొత్త వ్యూహం..

## వేలాదిమందికి ఉద్యోగాలు!

దేశీయ ఈ కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ తాజాగా 'నేషనల్ స్కిల్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్' తో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. దీని ద్వారా విద్యార్థులకు, ఔత్సాహికులకు ఈ-కామర్స్ సెక్టార్‌లో మాత్రమే కాకుండా బిజినెస్, రిటైల్, వేర్‌హౌసింగ్ రంగాలలో నైపుణ్యాలను పెంపొందించడానికి యోచిస్తోంది. ఈ ఒప్పంద కార్యక్రమంలో ఎడ్యుకేషన్, స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మినిస్టర్ 'అతుల్ కుమార్ తివారీ', వేద్ మణి తివారీ పాల్గొన్నారు. భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ కామర్స్ రంగంలో వృత్తిని కొనసాగించాలనుకుని వారికి ఉచిత ఆన్‌లైన్ కోర్సులను అందించడమే ప్రధాన ఉద్దేశ్యంగా ఈ ఒప్పందం జరిగింది.

ఫ్రీ ఆన్‌లైన్ కోర్సులను నైపుణ్యాలను పెంచుకుంటే.. ఈ కామర్స్ అండ్ రిటైల్ రంగాలలో ఉద్యోగాలు తెచ్చుకోవడం సులభతరం అవుతుంది. ఈ కామర్స్ రంగంలో ఫ్లిప్‌కార్ట్ నిబద్ధతను బలపరుస్తూ.. వేర్‌హౌసింగ్ రంగంలో అభ్యర్థులకు ఫ్లిప్‌కార్ట్ సప్లై చైన్ అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం ద్వారా వారికి కోర్స్ విజయవంతంగా పూర్తి చేసినట్లు సర్టిఫికెట్ కూడా అందిస్తుంది.

ఎంఓయూపై సంతకం చేసిన సందర్భంగా ఎన్ఎస్‌డీసీ డైరెక్టర్ వేద్ మణి తివారీ మాట్లాడుతూ.. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా పౌరులను ఉద్యోగ నైపుణ్యాలతో సన్నద్ధం చేసేందుకు ఎన్ఎస్‌డీసీ చేస్తున్న ప్రయత్నాల్లో ఇది ఓ ముఖ్యమైన మైలురాయి. ఫ్లిప్‌కార్ట్‌తో కలిసి ఈ-కామర్స్, రిటైల్ అండ్ లాజిస్టిక్స్ రంగాలలో విజయం సాధించడానికి అవసరమైన నైపుణ్యం కల్పించడం మా లక్ష్యం. ఉద్యోగార్థులు వారి ఎంపికకు తగిన ఉద్యోగాన్ని పొందటంలో సహాయపడటానికి మేము ఈ కూటమిని దేశం అంతటా తీసుకెళ్లడానికి ప్లాన్ చేస్తున్నట్లు వెల్లడించారు.

ఈ సందర్భంగా ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ చీఫ్ కార్పొరేట్ అఫైర్స్ ఆఫీసర్ 'రజనీష్ కుమార్' మాట్లాడుతూ.. ఫ్లిప్‌కార్ట్ ఈ-కామర్స్ ప్రయాణంలో మిలియన్ల కొద్దీ స్థానిక వ్యాపారాలకు మద్దతు ఇవ్వడానికి, దేశంలో ఆర్థిక వృద్ధి తోడ్పాటుకు కట్టుబడి ఉంది. నేషనల్ స్కిల్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌తో కామర్స్ అండ్ రిటైల్ రంగాలలో నైపుణ్యాలను అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

**జాతీయం అంతర్జాతీయం**

# టీడీపీకి కిషోర్ చంద్రదేవ్ గుడ్ బై

**అమరావతి,ఫిబ్రవరి14(జనంసాక్షి) :** కేంద్ర మాజీ మంత్రి వైరిచర్ల కిషోర్ చంద్రదేవ్ టీడీపీకి గుడ్ బై చెప్పారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి ఆయన రాజీనామా చేశారు. బీజేపీతో పొత్తుపై టీడీపీ చర్చలు జరపటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. విద్వేష శక్తులతో చేతులు కలపడం సహించరాని విషయం అన్నారు కిశోర్ చంద్రదేవ్. అధికారం కోసం తన ఆత్మను అమ్ముకోలేనంటూ ఆయన చంద్రబాబుకు లేఖ రాశారు. గత ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా అరకు ఎంపీ స్థానానికి పోటీ చేశారు కిశోర్ చంద్రదేవ్. ఎన్నికల తర్వాత ఢిల్లీకే పరిమితమయ్యారాయన. బీజేపీ, టీడీపీ మధ్య పొత్తు అంశంపై చర్చలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే చంద్రబాబు నాయుడు ఢిల్లీ వెళ్లి బీజేపీ కీలక నేతలు అమిత్ షా, జేపీ నడ్డాలతో ఓ దఫా చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. అయితే, పొత్తుల అంశంపై ఇంకా క్లారిటీ రావాల్సి ఉంది.

# ఇండియా కూటమికి మరో ఎదురుదెబ్బ

## జమ్మూ కాశ్మీర్ లోనూ చేజారిన మిత్రపక్షం!!

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి14(జనంసాక్షి) :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇండియా కూటమి ఏర్పాటైన విషయం తెలిసిందే. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది ఒక్కొక్క పార్టీ కూటమి నుంచి వైదొలుగుతున్నాయి. ఇప్పటికే కూటమిలో ప్రధాన పార్టీలు కీలక సమావేశాలకు డుమ్మా కొడుతున్నాయి. ఇటీవల మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి మనువడు కాంగ్రెస్ పార్టీకి షాక్ ఇస్తూ బీజేపీలో చేరారు. ఆయన దారిలో పలువురు కీలక నేతలు బీజేపీలో చేరేందుకు సిద్ధమయ్యారు. ఇక ఆమ్ ఆద్మీ కూడా కూటమిని విస్మరించి లోక్ సభ ఎన్నికలపై గురి పెట్టింది. తాజాగా కూటమికి మరో మరో ఎదురుదెబ్బ తగిలింది. నేషనల్ కాన్ఫరెన్స్ రాబోయే ఎన్నికల్లో ఒంటరిగా వెళ్లాలని తన నిర్ణయాన్ని ప్రకటించింది. ఇతర రాజకీయ పార్టీలతో పొత్తు పెట్టుకోకుండా నేషనల్ కాన్ఫరెన్స్ తన మెరిట్‌తో ఎన్నికల్లో పోటీ చేస్తుందని పార్టీ నేత ఫరూక్ అబ్దుల్లా స్పష్టం చేశారు. "సీట్ల భాగస్వామ్యానికి సంబంధించినంత వరకు, నేషనల్ కాన్ఫరెన్స్ తన సొంత బలంతో ఎన్నికల్లో పోటీ చేస్తుందని స్పష్టం చేయాలనుకుంటున్నాను. దాని గురించి రెండు అభిప్రాయాలు లేవు. ఇకపై దీనిపై ఎలాంటి ప్రశ్నలు ఉండకూడదు" అని అబ్దుల్లా ఈ సందర్భంగా స్పందించారు. మూడు సార్లు మాజీ జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి, భారతదేశ కూటమికి బలమైన వోటర్. ప్రతిపక్ష కూటమి అయిన ఇండియాకు అన్ని సమావేశాలకు హాజరయ్యారు. అబ్దుల్లా తన పార్టీ ఈ ఆకస్మిక నిర్ణయం ఎందుకు తీసుకుందో వివరించలేదు. "ఈ కూటమిపై ఇకపై ఎలాంటి ప్రశ్నలు ఉండకూడదు" అని మిస్టర్ అబ్దుల్లా అన్నారు. గత



నెలలో మిస్టర్ అబ్దుల్లా ఇండియా కూటమి సీట్ల షేరింగ్ ఏర్పాట్లపై ఏకాభిప్రాయం లేకపోవడం గురించి ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ కేంద్ర మంత్రి కపిల్ సిబల్ యొక్క యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ మిస్టర్ అబ్దుల్లా ఒక ఒప్పందానికి రావాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు. "మనం దేశాన్ని రక్షించాలంటే, మనం విభేదాలను మరచిపోయి దేశం గురించి ఆలోచించాలి" అని పేర్కొన్నాడు. జమ్మూ కాశ్మీర్ క్రికెట్ అసోసియేషన్‌లో జరిగిన ఆర్థిక అవకతవకలకు సంబంధించి ఇటీవలే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అబ్దుల్లాకు సమన్లు జారీ చేసింది. సంబంధం లేని పార్టీల వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు బదిలీ చేయడం, అసోసియేషన్ ఖాతాల నుండి వివరించలేని నగదు ఉపసంహరణల ద్వారా నిధులను స్వాహా చేశారనే ఆరోపణలున్నాయి. అయితే అబ్దుల్లా సమన్లను దాటవేశారు.

# అజిత్ పవార్‌దే నిజమైన ఎన్సీపీ

## శరద్ పవార్‌కి షాక్ ఇచ్చిన మహారాష్ట్ర స్పీకర్

**మహారాష్ట్ర,ఫిబ్రవరి14(జనంసాక్షి) :** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్సీపీ) పార్టీ వివాదంలో మరోసారి శరద్ పవార్‌కి షాక్ తగిలింది. నిజమైన ఎన్సీపీ అజిత్ పవార్‌దే అని మహారాష్ట్ర స్పీకర్ స్పష్టం చేశారు. అజిత్ పవార్ వర్గం ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసేది లేదని స్పీకర్ రాహుల్ నార్వేకర్ తేల్చి చెప్పాడు. అజిత్ పవార్ వర్గానికి 41 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని, శరద్ పవార్ వర్గానికి 12 మంది ఎమ్మెల్యేల వర్గం ఉందని ఆయన చెప్పారు. అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీనే నిజమైందని, అజిత్ పవార్‌కి 41 మంది ఎమ్మెల్యేల మద్దతుతో శాసన సభలో మెజారిటీ ఉందని, దీంట్లో వివాదం ఏమీ లేదు" అని స్పీకర్ నార్వేకర్ అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీలో శరద్, అజిత్ పవార్లకు కలిపి 53 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం కూడా ఈ విషయంలో నిజమైన ఎన్సీపీ అజిత్ పవార్‌దే అని చెప్పింది. 2023లో ఎన్సీపీలో అజిత్ పవార్ చీలిక తీసుకువచ్చారు. మెజారిటీ ఎమ్మెల్యేలు ఆయనకు మద్దతుగా నిలిచారు. ప్రస్తుతం అజిత్ పవార్ వర్గం మహారాష్ట్ర ప్రభుత్వంలో చేరింది. ప్రస్తుతం బీజేపీ-శివసేన(ఏక్‌నాథ్ షిండే)-ఎన్సీపీ(అజిత్ పవార్) కలిసి ప్రభుత్వంలో ఉన్నారు.

# సందేశ్‌ఖలీ అల్లర్లకు ఆర్‌ఎస్‌ఎస్ కారణం

## సందేశ్‌ఖలీపై టీఎంసీ చీఫ్, సీఎం మమతా బెనర్జీ




**సందేశ్‌ఖలీ,ఫిబ్రవరి14(జనంసాక్షి) :** సందేశ్‌ఖలీపై టీఎంసీ చీఫ్, సీఎం మమతా బెనర్జీ స్పందించారు. ఆ ప్రాంతంలో అశాంతికి ఆర్ఎస్ఎస్ కారణమని దుయ్యబట్టారు. బీజేపీ లక్ష్యం కేవలం టీఎంసీ లీడర్లే అని అన్నారు. ఈ కేసులో నిందితులుగా తేలితే తమ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని చెప్పారు. నేను ఎవరికీ అన్యాయం జరగనివ్వనని ఆమె అన్నారు. సందేశ్‌ఖలీకి తమ ప్రభుత్వం మహిళా కమిషన్‌ని పంపిందని, పోలీసు బృందాన్ని ఏర్పాటు చేశామని, 17 మందిని అరెస్ట్ చేసినట్లు ఆమె వెల్లడించారు. షేక్ షాజహాన్ అకృత్యాలకు నిరసనగా వరసగా ఏడో రోజు సందేశ్‌ఖలీలో ఆందోళనలు మిన్నంటాయి. బుధవారం బీజేపీ చీఫ్ మజుందార్ మహిళలకు సంఘీభావం ప్రకటించారు. ఈ నేపథ్యంలో పోలీసులకు, బీజేపీ కార్యకర్తలకు మధ్య తీవ్ర తోపులాటలో ఆయనకు గాయాలయ్యాయి. షాజహాన్, అతని అనుచరులు బలవంతగా ప్రజల భూముల్ని స్వాధీనం చేసుకుని, మహిళలను లైంగికంగా వేధించారని ఆరోపించారు. రేషన్ కుంభకోణంలో ఈడీ దర్యాప్తు సందర్భంగా అధికారులపై జనవరి 5న షేక్ షాజహాన్ అతని గుండాలు దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటన తర్వాత నుంచి అతను పరారీలో ఉన్నాడు. బంగ్లాదేశ్ పారిపోయాడని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇతనికి రాష్ట్రంలోని టీఎంసీ ప్రభుత్వం, సీఎం మమతా మద్దతు ఇస్తోందని బీజేపీ ఆరోపించారు. ఇదిలా ఉంటే, పశ్చిమ బెంగాల్ సందేశ్‌ఖలీ అట్టుడుకుతోంది. తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) నేత షేక్ షాజహాన్, అతని అనుచరులు చేసిన అఘాయిత్యాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. మహిళలపై అత్యాచారాలకు పాల్పడిన వీరిపై అక్కడి మహిళలు చీపుళ్లు, కర్రలతో ఎదురుతిరిగారు. దీంతో ఒక్కసారిగా ఈ చిన్న గ్రామం జాతీయ వార్తల్లో ప్రధానాంశంగా మారింది. మహిళలు, యువకులు చేస్తున్న ఈ ఆందోళనలకు ప్రధాన ప్రతిపక్షం బీజేపీ మద్దతు ఇచ్చింది. బీజేపీ చీఫ్ మజుందార్, ఇతర నేతలు టీఎంసీ గుండాలను అరెస్ట్ యాలని డిమాండ్ చేస్తూ ఆందోళనల్లో పాల్గొంటున్నారు.

# ఎంపీ పదవికి మిమీ చక్రవర్తి రాజీనామా

**జాదవ్‌పూర్,ఫిబ్రవరి14(జనంసాక్షి) :** తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) నేత, మిమీ చక్రవర్తి తన ఎంపీ పదవకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. స్థానిక నేతలతో విభేదాల కారణంగానే తాను రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. జాదవ్‌పూర్ ఎంపీగా ఉన్న మిమీ చక్రవర్తి రాజీనామా చేస్తున్న విషయాన్ని, టీఎంసీ చీఫ్, బెంగాల్ సీఎం మమతా బెనర్జీకి నేరుగా చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో అభ్యర్థిగా పోటీ చేయడం తనకు ఇష్టం లేదని మిమీ చెప్పినట్లు సమాచారం. అయితే, ఈ రాజీనామా విషయంపై ముఖ్యమంత్రి ఇంకా స్పందించలేదు. ముఖ్యమంత్రి రాజీనామాను ఆమోదిస్తే, తన రాజీనామా లేఖను లోక్‌సభ స్పీకర్ వద్దకు వెళ్లి సమర్పిస్తానని మిమీ చెప్పారు. ఇదే విధంగా లోక్‌సభలో రెండు స్టాడింగ్ కమిటీలకు కూడా ఆమె రాజీనామా చేశారు.తన నియోజకవర్గంలోని స్థానిక్ నాయకత్వం కారణంగానే ఆమె పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో జాదవ్‌పూర్ స్థానం నుంచి మిమీ చక్రవర్తి విజయం సాధించారు. మిమీ బెంగాల్ చిత్రపరిశ్రమలో ఫేమస్ యాక్టర్.

# ఎన్నికల బాండ్లుపై సుప్రీం తీర్పుపై కాంగ్రెస్ హర్షం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి14(జనంసాక్షి) :** రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చేందుకు తీసుకొచ్చిన ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమంటూ సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. ఈ తీర్పుపై కాంగ్రెస్ పార్టీ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం, ఈసీ తీరుపై విమర్శంచింది. ఈ విమరలకు రాహుల్ గాంధీ స్పందించారు. ఎన్నికల బాండ్లను మోదీ సర్కారు కమీషన్లకు మాధ్యమంగా మార్చేసిందని ఆయన అన్నారు. ఇది ఈ రోజు కోర్టులో రుజువైందన్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ట్విటర్‌లో స్పందిస్తూ.. మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ ఎన్నికల బాండ్ల పథకం.. రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమే కాకుండ, పార్టమెంట్ ఆమోదించిన రెండు చట్టాలను కూడా ఉల్లంఘించిందని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందన్నారు. నోట్ల కంటే ఓట్లకే ఎక్కువ శక్తి ఉంటుంది అనే వాస్తవాన్ని ఈ తీర్పు బలపర్చిందన్నారు. దీన్ని కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుందన్నారు.చందాలిచ్చే దాతలకు ప్రత్యేక అధికారాలు కల్పిస్తు.. మోదీ ప్రభుత్వం అన్నదాతలకు పదే పదే అన్యాయం చేస్తోందని దుయ్యబట్టారు. ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుంది నిజమైతే.. రాజకీయ పార్టీలతో సమావేశమయ్యే విషయంలో ఈసీ ఎందుకింత మొండితనంగా వ్యవహరిస్తుందని ఆయన ప్రశ్నించారు. వీవీప్యాట్ల సమస్యలపై రాజకీయ పార్టీలతో ఈసీ ఎందుకు సమావేశం కావడం లేదు అన్నారు. ఈ అంశాన్ని కూడా సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుంటుందని విశ్వాసిస్తునట్లు తెలిపారు.సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో ఎన్నికల బాండ్ల పథకం సమాచార హక్కు, ఆదాయపు పన్ను చట్టాలను ఉల్లంఘిస్తోందని పేర్కొంది. దీంతో ఇది క్విడ్ ప్రోకోకు దారితీసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఈ పథకం రాజ్యాంగ విరుద్ధమని, వెంటనే ఎన్నికల బాండ్ల జారీని ఎస్‌బీఐ నిలిపివేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారి చేసింది.



# రెబల్ ఎమ్మెల్యేల విచారణ, చర్యలపై ఉత్కంఠ

## స్పీకర్‌కు లేఖ రాసిన ముగ్గురు రెబల్ ఎమ్మెల్యేలు

**అమరావతి,ఫిబ్రవరి14(జనంసాక్షి) :** ఆంధ్రప్రదేశ్‌లో రెబల్ ఎమ్మెల్యేల విచారణ, చర్యలపై ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది.. తాజాగా మరోసారి స్పీకర్ తమ్మినేని సీతారాంకు లేఖ రాశారు ముగ్గురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రెబల్ ఎమ్మెల్యేలు.. చీఫ్ విప్ ప్రసాద్ రాజు తమకు వ్యతిరేకంగా సమర్పించిన ఆధారాలు ఇండియన్ ఎవిడెన్స్ ఆక్ట్ ప్రకారం చెల్లవు అని తమ లేఖలో పేర్కొన్నారు. ప్రసాద్ రాజు సమర్పించిన వీడియోలు ఒరిజినల్ అని ఆయా సంస్థలు నుండి సర్టిఫై కాపీలను తెప్పించాలని.. స్పీకర్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు ముగ్గురు వైసీపీ రెబల్ ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఉండవల్లి శ్రీదేవి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి.అయితే, ఈ వైసీపీ రెబల్ ఎమ్మెల్యేలపై లేఖపై స్పందించిన చీఫ్ విప్ ప్రసాద్ రాజు.. రెబల్ ఎమ్మెల్యేలు ఉద్దేశ్యపూర్వకంగానే కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ఏవో కారణాలు చెబుతూ విచారణకు హాజరు కావడం లేదని దుయ్యబట్టిన ఆయన.. రెబల్ ఎమ్మెల్యేలు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు బహిరంగంగానే ఉందన్నారు. ఇక మరోసారి రెబల్ ఎమ్మెల్యేలకు అవకాశం ఇవ్వొద్దు.. వారిపై అనర్హత వేటు వేయాలని స్పీకర్ తమ్మినేని సీతారాంను కోరినట్టు పేర్కొన్నారు చీఫ్ విప్ ప్రసాద్ రాజు. కాగా, ముగ్గురు వైసీపీ రెబల్ ఎమ్మెల్యే లకు నోటీసులు ఇచ్చిన స్పీకర్ తమ్మినేని సీతారాం.. ఇవాళ ఉదయం 11 గంటలకు విచారణఖు హాజరు కావాలని ఉండవల్లి శ్రీదేవి, మేకపాటి చంద్రశేఖరరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి పంపిన నోటీసుల్లో పేర్కొన్నారు.. రెబల్ ఎమ్మెల్యేలు వస్తారన్న ఉద్దేశంతో అసెంబ్లీలోని తన కార్యాలయంలో స్పీకర్ తమ్మినేని సీతారాం ఎదురుచూడగా.. హాజరు అయ్యేందుకు మరింత సమయం కావాలంటూ ఆ ముగ్గురు వైసీపీ రెబల్ ఎమ్మెల్యేలు స్పీకర్‌కు లేఖలు రాశారు.

# బీఆర్ఎస్ తరహాలోనే కాంగ్రెస్

**ఎస్టీలను మోసం చేస్తోంది ● సేవాలాల్ మహారాజ్ సేవలను కొనియాడిన ఎంపీ బండి సంజయ్ కుమార్**

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 15 ( జనం సాక్షి)** గిరిజనుల ఆరాధ్య దైవం, కారణజన్ముడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా రాష్ట్రం లోని బంజారా సోదరులందరికీ శుభాకాంక్షలు, లిపిలేని బంజారాల భాషను ఒక పద్ధతిగా మార్చి 10 కోట్ల మంది గిరిజన ప్రజలు ఎక్కడైనా ఒకే రకంగా మాట్లాడుకునేలా చేసిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్ అని ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. కట్టుబాట్లు, ఆచార వ్యవహారాలు, విలక్షణమైన దుస్తులు, ఆభరణాలతో ప్రత్యేకతను చాటుకునే బంజారా జాతికి సేవాలాల్ మహారాజ్ ఆదర్శప్రాయుడని అటు బ్రిటీష్ పాలకులు, ఇటు ముస్లిం పాలకుల మత ప్రచారంతో అనేక ఇబ్బందులు పడ్డ బంజారా సమాజాన్ని తన ధర్మ ప్రచార బోధనలతో సన్మార్గంలో నడిపించిన మహానుభావుడు సేవాలాల్ తెలుగు బిడ్డ అనంతపురం జిల్లా కు చెందిన వారు కావడం మనందరికీ గర్వకారణమని సామాన్యునిగా పుట్టి అసామాన్యునిగా ఎలా ఎదగాలో ఆచరించి చూపిన మహానుభావుడు సేవాలాల్ మహారాజ్ యావత్ బంజారా జాతికి ఆదర్శప్రాయమని చరిత్రను పరిశీలిస్తే వీరోచిత పోరాటాల చరిత్ర గిరిజనుల సొంతమని ఆనాడు మహమ్మద్ ఘోరీకి వ్యతిరేకంగా, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర గిరిజనులదని అంతటి నేపథ్యమున్న గిరిజనులు గత 10 ఏళ్లుగా కేసీఆర్ పాలనలో అనేక ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వారిని పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. గిరిజనులకు డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టిస్తానని గత బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తే, కాంగ్రెస్ సైతం అదే బాటలో నడుస్తున్నట్లు కన్పిస్తోందని అంబేద్కర్ అభయ హస్తం కింద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ.12 లక్షల ఆర్థిక సాయం చేస్తానని ఒక్కరికి కూడా ఇవ్వలేదని ఇల్లులేని ప్రతి ఎస్టీ కుటుంబానికి ఇంటి స్థలంతోపాటు రూ.6 లక్షల సాయం అందిస్తానని హామీ ఇచ్చి అమలు చేయడం లేదని చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన హామీల్లో ఇంత వరకు ఒక్కటి కూడా అమలు చేయలేకపోయిందన్నారు. గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తానని, పోడు భూములకు పట్టాలిస్తానని మాట ఇచ్చి తప్పిన మోసగాడు కేసీఆర్, కాంగ్రెస్ సైతం అవే హామీలను ఇచ్చి అమలు చేయకుండా మాటతప్పిందని ఎస్టీలకు 3 కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తానని చెప్పిన ప్రభుత్వం ఇంతవరకు ఆచరణలోకి తేలేకపోయిందన్నారు. వంద రోజుల్లో హామీలను అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఎన్నికల షెడ్యూల్ వచ్చేదాకా జాప్యం చేసి చివరకు ఎన్నికల కోడ్ సాకుతో దాటవేసే ప్రయత్నం కన్పిస్తోందని అదే జరిగితే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని ఎస్టీ సోదరులను కోరుతున్నానని కరీంనగర్ ఎంపీ, బిజేపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ తెలిపారు.





## ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సంబరాలు

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** స్థానిక ఇందిరా చౌక్ లో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోతు శ్రావణ్ నాయక్ ఆధ్వర్యంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు కోమిటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి, శ్రావణ్ నాయక్ మాట్లాడుతూ... సేవాలాల్ మహారాజ్ బంజారుల ఆరాధ్య దైవం అని హింస మహా పాపం అని దుమపానం మద్యపానం శాపమని సన్మార్గంలో నడిపించిన మహా గురువు అని కొని ఆడారు సేవాలాల్ మహారాజ్ అనంతపురం గుత్తి రాంజీనాయక్ గ్రామంలో 1739 ఫిబ్రవరి 15వ తేదిన జన్మించాడని గుర్తు చేశారు. సేవాలాల్ జయంతి ని ఆప్షనల్ హాలిడేగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించటం శుభషుచకమని కొనియాడారు రాబోయే రోజుల్లో బంజారుల కు రావాల్సిన అన్ని హుక్కులు తెలంగాణ రాష్ట్రము ఇస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ జయంతి కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, మహారాజులు విఠల్ మహారాజ్, భాస్కర్ మహారాజ్ మోహన్ నాయక్, నాయకులు ప్రేమ్ నాయక్, వినోద్ నాయక్, మహాలక్ష్మి, రంగా నాయక్, సుధాకర్ నాయక్, రవినాయక్, మోతిలాల్ నాయక్,బాలు నాయక్ సికిందర్ నాయక్, దన్ను మహారాజ్ జీడీ రమేష్, జీవన్ నాయక్, గోపి నాయక్ శ్రీనివాస్ నాయక్ తిరుమల పాల్గొన్నారు.

## ఖో-ఖో క్రీడలో నైపుణ్య శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్**

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 15(జనంసాక్షి) :** ఖో-ఖో క్రీడలో తమ నైపుణ్యాన్ని పెంపొందించుకొనుటకు ఆసక్తి గలవారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.సుల్తానాబాద్ లో ఖేల్ ఇండియా సెంటర్ ( ఖో-ఖో గేమ్) మంజూరు అయిందని, దీనిని తెలంగాణ క్రీడా ప్రాంగణం సుల్తానాబాద్ (మినీ స్టేడియం) గ్రౌండ్ లో గెల్లు మధుకర్ యాదవ్ అంతర్జాతీయ ఖో-ఖో క్రీడాకారుని ఆధ్వర్యం లో శిక్షణా శిభిరం నిర్వహించబడుతుందని తెలిపారు.ఖో-ఖో క్రీడలో తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలనుకునే ఆసక్తి కలిగిన బాల, బాలికలు తమ ఆధార్ జిరాక్స్ కాపీ తో గెల్లు మధుకర్ యాదవ్ సెల్ నెంబర్ 7995078488 ను సంప్రదించాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్ ప్రకటనలో తెలిపారు.



## నేతన్నయాప్ పై చేనేత కార్మికులకు సంపూర్ణ అవగాహన కల్పించాలి


**మార్టిగేజీ, సెక్యూరిటి లేకుండా ముద్ర రుణాలు:జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి.**

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 15 (జనం సాక్షి) :**చేనేత కార్మికుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన టి నేతన్న యాప్ గురించిన సంపూర్ణ అవగాహన నేత కార్మికులకు కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో టి నేతన్న చేనేత, మరమగ్గల కార్మికులు, అనుబంధ కార్మికులకు నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చేనేత, పవర్లూమ్ కార్మికుల కొరకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాల రాయితీ కొరకు ఈ యాప్ ను తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. అధికారులు ఈ యాప్ గురించిన సంపూర్ణ సమాచారాన్ని అవగాహనను లబ్ధిదారులకు కల్పించాలని అన్నారు. చేనేత కార్మికుల ద్వారా తయారు చేయబడిన టవల్స్, కర్టన్స్ వంటి వాటిని తీసుకురావాలని వాటి ఆధారంగా జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలల్లో వినియోగించాల్సిందిగా సూచినలు ఇవ్వనున్నట్లు, అదేవిధంగా వాటి మార్కెటింగ్ కొరకు కృషి చేస్తానని తెలిపారు. ఒకే విధమైన ఉత్పత్తులను కాకుండా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా చేనేత ఉత్పత్తులలో మార్పులు తీసుకురావాలని ఆమె సూచించారు. మూలధన అవసరల కొరకు చేనేత ముద్ర లోన్స్ ద్వారా గరిష్టంగా 5 లక్షల రుణాన్ని 25 శాతం మార్జిన్ మని సబ్సిడీ, గరిష్టంగా 10వేల యంఓటి ఇవ్వడంతో పాటు ప్రగతి ఆధారంగా 6 నుండి 7 ఏడు శాతం వరకు వడ్డీని రాయితిని కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఇకపై ఏ బ్యాంకు కూడా ముద్ర లోన్స్ పై మార్టిగేజిని అడగవని ఎక్కడైనా ముద్ర లోన్స్ పై మార్టికేజీ, సెక్యూరిటి అడిగినట్లయితే మా దృష్టికి తీసుకురావాలని ఆమె సూచించారు.టి నేతన్న యాప్ లో ఉన్న సాంకేతిక సమస్యలను వారంలోగా పరిష్కరించాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ డిప్యూటి డైరెక్టర్ వి.అశోక్ రావు, సహాయ సంచాలకులు ఎస్.ఎస్.చరణ్, డియంఓ టెస్కో వెంకటేశ్వర్లు, సత్యనారాయణ పిఐసి కోర్కల్ చేనత సహకార సంఘం, రాంచంద్రం పిఐసి ఉటూరు చేనేత సహకార సంఘం, చేనేత సహకార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బిరుదు ఆశయాలను కొనసాగిస్తాం

**బిరుదు రాజమల్లు సంతాప సభలో ఎమ్మెల్యే విజయ రమణారావు**

సుల్తానాబాద్,ఫిబ్రవరి 15(జనంసాక్షి) : అందరికీ పెద్ద దిక్కుగా ఉన్న బిరుదు రాజమల్లు మన మధ్యలో లేకపోవడం చాలా దురదృష్టకరమని బిరుదు రాజమల్లు ఆశయాలను కొనసాగించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. గురువారం స్థానిక కేరళ మోడల్ పాఠశాల మైదానంలో ఏర్పాటుచేసిన సంతాప సభకు విచ్చేసిన ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడారు నేడు రాజకీయ నాయకులుగా చలామణి అవుతున్నామంటే బిరుదు రాజమల్లు చలివేనని అన్నారు. రాజకీయాలు నేర్పిన బిరుదు రాజమల్లు అందరికీ ఆదర్శమైన నాయకునిగా ఉన్నారని మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నా గెలుపునకు అహర్నిశలు శ్రమించాడని గుర్తు చేశారు.బిరుదు రాజమల్లు కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. రాజమల్లు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.పలువురు ప్రముఖులు మేధావులు ప్రజాప్రతినిధులు హాజరై బిరుదు రాజమల్లు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఆర్టిసి ఎండి సజ్జనర్ తోపాటు గోపగాని సారయ్య గౌడ్ ,మహేందర్ ,ప్రకాష్ రావు, అన్నయ్య గౌడ్ ,దామోదర్ రావు ,చిలక సతీష్ ,న్యాతరి శ్యాంసుందర్, ఎంపీపీ బాలాజీ రావు, చిరు మల్ల రాకేష్ తో పాటు జాగృతి జిల్లా అధ్యక్షులు పెంట రాజేష్ తో పాటు పారుపల్లి వెంకట ఉమాపతి,గాజుల రాజమల్లుతో పాటు నియోజకవర్గంలోని మండలాల ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## కామన్ సర్వీస్ సెంటర్ ప్రారంభం

**సుల్తానాబాద్(జనంసాక్షి):** మండలంలోని కనుకుల ప్రాథమిక పరపతి సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కామన్ సర్వీస్ సెంటర్ ను బుధ వారం టీఎస్ క్యాబ్ చైర్మన్ కొండూరి రవీందర్రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కొండూరి రవీందర్రావు మాట్లాడుతూ కామన్ సర్వీస్ సెంటర్ తో రైతులకు మరిన్ని మెరుగైన సేవలు అందనున్నట్లు పేర్కొన్నారు.బ్యాంకు సీఈవో సత్యనారాయణ రావు, ఏజీఎం శశిధర్ రావు, మేనేజర్ సాగర్ రెడ్డి ,కనుకుల ప్రాథమిక పరపతి సహకార సంఘం అధ్యక్షురాలు కోట వీణ రాజ మల్లారెడ్డి ,ఉపాధ్యక్షులు కొమ్మిడి వెంకట్రాంరెడ్డి ,సీఈవో బొంగోని శంకర్ ,రామ్ రెడ్డి ,కర్రె రమేష్ ,అంగడి శ్రీనివాస్ ,పోలం శ్రీనివాస్ ,తిప్పిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ,కోల జగన్ తో పాటు రైతులు ప్రజాప్రతినిధులు సంఘ సిబ్బంది పాల్గొన్నారు.



## సింగరేణిలో సమ్మె జయప్రదం చేయండి

**సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు రాజారెడ్డి..**



**గోదావరిఖని, ఫిబ్రవరి 15, (జనంసాక్షి) :**సింగరేణిలో నేడు జరిగే సమ్మె జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి అన్నారు.బీఎంఎస్ తప్ప మిగిలిన సంఘాలు సీఐటీయూతో పాటు ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ, హెచ్ఎంఎస్ యూనియన్‌లు కలిసి దేశవ్యాప్తంగా చేస్తున్న సమ్మెకు మద్దతుగా బొగ్గు రంగంలోనూ సమ్మె నోటీసు ఇచ్చామన్నారు. సింగరేణి ఉద్యోగస్తులు సమ్మెను విజయవంతం చేయాలని కోరారు.కోల్ ఇండియా, సింగరేణిలో సమ్మె కోసం సమ్మె నోటీసు ఇవ్వడానికి ముందుకు వచ్చిన సంఘాలు సింగరేణిలో మాత్రం కార్మికుల వద్దకు వచ్చి ప్రచారం చేయకుండా కొన్ని సంఘాలు ఏరియాలో తమ ఆఫీసులలో మాత్రమే సమ్మె ప్రచారం చేస్తున్న తీరును కార్మికులు గమనించాలని కోరారు.కార్మిక వర్గం హక్కులను కాపాడాలన్న ప్రేమ ఏమాత్రం ఉన్నా గెలిచిన సంఘాలు బాధ్యత తీసుకొని కార్మిక వర్గానికి సమ్మె చేస్తున్న అంశాలపై కార్మికులకు గనులపై సమావేశాల ద్వారా అవగాహన కల్పించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా అన్ని పబ్లిక్, ప్రైవేట్ సెక్టార్లలో కేంద్ర ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా సమ్మె చేస్తున్నారని, కోల్ ఇండియాలో నడుస్తున్న బావులను వేలం పాటలు పెట్టినట్లు సింగరేణిలోనూ వేలం వేసే అవకాశం ఉన్నదని, భవిష్యత్తులో సీఎంపీఎఫ్ రికవరీని 12శాతం నుండి 10శాతంకు తగ్గించే అవకాశం ఉన్నదని, పని గంటలు పెంచేలా చట్టాలు మారుస్తున్నారని, చివరకు సమ్మె చేసే హక్కు కాలరాసే విధంగా చట్టబద్ధతలేని కోడ్‌లను రూపొందిస్తున్నారన్నారు.తాజాగా కార్మికులకు ఆదాయపన్ను స్లాబులలో మార్పులు చేయకుండా కార్పొరేట్లకు తక్కువ టాక్స్ వేసేలా స్లాబులు మార్చిన కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా కార్మిక వర్గం మొత్తం 16న జరిగే సమ్మెలో అన్ని జాతీయ సంఘాలతో పాటు ప్రాంతీయ సంఘామైన టీబీజీకేఎస్ సైతం భాగస్వామ్యం అయి..గనులపై ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ రంగ సంస్థలు కోల్ ఇండియా సింగరేణి బొగ్గు గనుల రక్షణ కోసం జరుగుతున్న ఈ సమ్మెలో కార్మిక సోదరులందరూ యూనియన్లతో నిమిత్తం లేకుండా స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు ఆరేపల్లి రాజమౌళి, ఎస్కే గౌస్, శంకర్, వంగల శివరాం రెడ్డి, రహీం, తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థులు

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 15 (జనం సాక్షి) :**స్థానిక నగరం లోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ స్కూల్ లో 10వ తరగతి చదువుతున్న సిద్రా రహ్మత్ , శుభశ్రీ సాహు 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఈ నెల చివర్లో జరగనున్న రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ మనక్ అవార్డ్ ఎగ్జిబిషన్‌కు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రితేష్ మెహతా తెలిపారు. గైడ్ టీచర్ లలిత్ మోహన్ సాహు ఆధ్వర్యంలో ఈ ఇద్దరు విద్యార్థులు జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ మనక్ అవార్డ్ సైన్స్ ఎగ్జిబిషన్‌లో తమ వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించారు. గత నెలలో నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ వారి సహకారంతో యస్.సి.ఇ.ఆర్.టి. తెలంగాణ నిర్వహించిన జిల్లా స్థాయి ప్రదర్శనలో కరీంనగర్ జిల్లా నుండి మొత్తం 151 మంది విద్యార్థులు పాల్గొనగా ఈ రెండు ప్రాజెక్టలతో సహా మొత్తం 10 ప్రాజెక్టలు మాత్రమే రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ మనక్ అవార్డ్ ఎగ్జిబిషన్‌లో పాల్గొనేందుకు ఎంపిక చేయబడ్డాయి.సిద్రా రహ్మత్ సిద్ధం చేసిన ప్రాజెక్ట్ మ్యాజిక్ కోట్ సోడియం పాలియాక్రిలేట్ అనే రసాయనం సహాయంతో కోటును సిద్ధం చేసింది. ఈ రసాయనం ఒక అత్యుత్తమ శోషక పాలిమర్, ఇది నీటిలో దాని ద్రవ్యరాశిని 100 - 1000 రెట్లు పీల్చుకునే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. చర్మం కాలిపోవడం, చెమట విడుదల చేయడం, ఆరోగ్య సమస్యలు వంటి ప్రమాదాల కారణంగా సంభవించే కొన్ని అత్యవసర పరిస్థితులలో ఈ కోటు సహాయపడుతుంది. శుభశ్రీ రూపొందించిన ప్రాజెక్ట్ మల్టీఫంక్షనల్ ఎకో ఫ్రెండ్లీ ఆగ్రో మెషిన్ పర్యావరణ అనుకూలమైన, మల్టీఫంక్షనల్, తక్కువ ధర పోర్టబుల్ వ్యవసాయ యంత్రాన్ని అభివృద్ధి చేయడం ద్వారా రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ఆమె ప్రయత్నం చేసింది. ఒకే ప్రక్రియలో నూర్పిడి , ధాన్యాన్ని వేరు చేయడం, మేతగా ఉపయోగించే గడ్డిని కత్తిరించడం, వినోవింగ్ , బ్యాగ్ కుట్టడం వంటి పనులను చేసే ఈ మోడల్‌ను సౌర శక్తి ద్వారా ఆపరేట్ చేయవచ్చు, తద్వారా విద్యుత్ వినియోగం, యూనిట్ పనితీరు, భారీ వ్యయం వంటి అంశాలను తొలగించవచ్చు అని ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ మనక్ అవార్డ్ ఎగ్జిబిషన్ కి ఎంపికైన విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రష్మిత, రాకేష్, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహతా, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ , సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## ప్రధాన కూడళ్లు పరిశీలించిన పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు..

**గోదావరిఖని(జనంసాక్షి)** :రామగుండం నగరపాలక సంస్థ పరిధి వాణిజ్య కేంద్రాలు లక్ష్మీనగర్, కళ్యాణ్‌నగర్, మేదర్‌బస్తీ ప్రధాన కూడళ్లను హైదరాబాద్ పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు గురువారం పరిశీలించారు.అభివృద్ధికి మొదటివిడుత డీఎంఎఫ్టీ నిధులు రూ.10 కోట్లు మంజూరు కావడంతో అధికారులు కూడళ్లను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు తయారు చేయనున్నారు.ప్రధాన కూడళ్ల అభివృద్ధికి నిధులు కేటాయించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌ను రామగుండం నగరపాలక సంస్థ మేయర్ కోరారు.కలెక్టర్ డిఎంఎఫ్టీ నిధుల నుండి 40 కోట్ల రూపాయలు మంజూరు ఇచ్చారు. మొదట విడుతలో డిఎంఎఫ్టీ నిధులు 10 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని మేయర్ అనిల్‌కుమార్ తెలిపారు.గత ఎన్నికల్లో వ్యాపారులకు, ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు10 కోట్ల రూపాయలను పూర్తిగా ప్రధాన వ్యాపార కూడళ్లలో సిసి రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, నూతన సెంటర్ లైటింగ్‌సిస్టం ఏర్పాటు చేయనున్నారు.మేయర్ బంగి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో హైదరాబాద్ పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం పర్యవేక్షించడం జరిగిందన్నారు.పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ వారు అతిత్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారని మేయర్ పేర్కొన్నారు.పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం అధికారుల రంగారెడ్డి, శేఖర్, విజయ్, రవి,అదేవిధంగా 42వ డివిజన్ కార్పొరేటర్ బాల రాజ్‌కుమార్, రామగుండం మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జమీల్, ఏ ఈ ఈషాబాద్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీల అభ్యున్నతికి నాంది బీసీ కులగణన తీర్మానం



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :**అసెంబ్లీలో బిసి కుల గణన తీర్మానం చేయడం కోసం కృషిచేసిన రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్. గురువారం రోజు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెడుతున్న బీసీ కుల గణన తీర్మానం బీసీల అభ్యున్నతికి నాందిగా పులి ఆంజనేయులు గౌడ్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ మొదటి బడ్జెట్ కేటాయింపులోనే ఎనిమిది వేల కోట్లు కేటాయించడమే కాకుండా గురువారం రోజు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీ కుల గణన తీర్మానం చేయడం వెనుక అపార కృషి చేసిన తెలంగాణ రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ పక్షాన ధన్యవాదాలు తెలుపుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి క్షీరాభిషేకం చేయడం జరిగింది. రాబోయే రోజుల్లో బీసీల యొక్క అభ్యున్నతికి కాంగ్రెస్ బంగారు బాటలు వేస్తుందని కేవలం కాంగ్రెస్ పార్టీతోనే బీసీల అభివృద్ధి జరుగుతుందని దీనికి తోడు గతంలో పార్లమెంటులో తెలంగాణ గొంతు విప్పిన పొన్నం ప్రభాకర్ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మాత్యులుగా ఉండడం మరింత కలిసి వస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రజలు అసెంబ్లీలో ఏవిధంగా కాంగ్రెస్ పార్టీని అధిక అధికారంలోకి తీసుకొచ్చారో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి పట్టంకట్టి కేంద్రంలో అధికారం తీసుకొస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ పురమళ్ళ శ్రీనివాస్, కరీంనగర్ నగర అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు ఎండి తాజ్, బానోతు శ్రావన్ నాయక్, అనిల్ కుమార్ కొరివి అరుణ్ కుమార్, పురం రాజేశం, అబ్దుల్ రెహమాన్ మాజీ కార్పొరేటర్ మాచర్ల ప్రసాద్, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ జన్నత్రాన హుస్సేన్, కామ్ రెడ్డి రాంరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి రామిడి రాజిరెడ్డి, ధను సింగ్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ వైస్ చైర్మన్ దేవన్న గుండ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్‌మెంట్ కోచింగ్ సద్వినియోగం చేసుకోండి..

**ఆర్‌జీ-1 ఏరియా జీఎం చింతల శ్రీనివాస్..**

**గోదావరిఖని, ఫిబ్రవరి 15, (జనంసాక్షి) :** ఆర్‌జీ-1 సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో త్వరలో మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలో స్కిల్ డెవలప్మెంట్ కోర్సులపై శిక్షణ ఇవ్వనున్నామని జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.మంచిర్యాల, ఆసిఫాబాద్, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాలోని సింగరేణి ప్రాంతాల యువతి, యువకులు శిక్షణకు అర్హులని ఆయన పేర్కొన్నారు.సింగరేణి పరిసర ప్రాంత నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కేంద్ర ప్రభుత్వ రీజనల్ డైరెక్టర్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్షిప్, తెలంగాణ స్టేట్ మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ పెన్యూర్షిప్ సహకారంతో మొత్తం 08 వృత్తి కోర్సులలో శిక్షణ ఇవ్వనున్నామని శ్రీనివాస్ తెలిపారు.కాస్మోటాలజీ( మహిళలు), డ్రోన్ టెక్నీషియన్, సోలార్ టెక్నీషియన్, సెల్ టెక్నీషియన్, టూవీలర్ మెకానిక్,ఆర్క్ అండ్ గ్యాస్ వెల్డింగ్, కంప్యూటర్ డిటిపి,ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ కోర్సులపై ఉంటుందని,కాస్మోటాలజీ కోర్సుకు ఏలాంటి విద్యా అర్హత అవసరం లేదని,ఇతర కోర్సులకు డిగ్రీ, డిప్లొమా, ఐటిఐ, పదవ తరగతి పాసై ఉండాలన్నారు.ఒక్కొక్క బ్యాచ్‌కు 20 మందికి శిక్షణ ఇవ్వబడుతుందని, బెల్లంపల్లి, రామగుండం సింగరేణి రీజియన్ పరిధిలోని బెల్లంపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్, రామగుండం-1,2,3, ఏపీఏ, భూపాలపల్లి ఏరియాలకు చెందిన 18 నుండి 42 ఏళ్ల వయసున్న యువతి, యువకులు దరఖాస్తులను సమీప ఎంవీటీసీలో నేరుగా సమర్పించాలని జీఎం తెలిపారు.అవకాశాన్ని గోదావరిఖని, రామగుండం ఏరియా-1పరిసర ప్రాంతాల యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీనివాస్ సూచించారు.



## సీపీ శ్రీనివాసులును కలిసిన జీఎం శ్రీనివాస్

**గోదావరిఖని, ఫిబ్రవరి 15, (జనంసాక్షి) :** రామగుండం పోలీసు కమిషనర్ ఎం.శ్రీనివాసులను సింగరేణి ఆర్‌జీ-1 జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ గురువారం కలిశారు.బుధవారం పదవీబాధ్యతలు తీసుకున్న శ్రీనివాసులును మర్యాదపూర్వకంగా కలిశానని జీఎం తెలిపారు.ముందుగా సీపీకి జీఎం పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.జీఎం శ్రీనివాస్ వెంట ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్, సీనియర్ సెక్యూరిటి ఆఫీసర్ వీరారెడ్డి ఉన్నారు.



## క్యాన్సర్‌కి రష్యా వ్యాక్సిన్లు

కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. "క్యాన్సర్ వ్యాక్సిన్, రోగనిరోధక శక్తిని పెంచే కొత్త మందు తయారీకి అతి చేరువలో ఉన్నాం. రాబోయే రోజుల్లో వీటిని చికిత్సల్లో ఉపయోగిస్తారని ఆశిస్తున్నా" అని వ్యాఖ్యానించారు.ఈ వ్యాక్సిన్ ఏ విధమైన క్యాన్సర్లను నయం చేస్తుందనే విషయాన్ని మాత్రం ఆయన వెల్లడించలేదు. ఇప్పటికే పలు దేశాలు వివిధ రకాల క్యాన్సర్‌లకు టీకాలను తయారు చేస్తున్నాయి. బ్రిటన్ ప్రభుత్వం జర్మనీకి చెందిన బయోఎన్‌టెక్ అనే సంస్థతో క్యాన్సర్ వ్యాక్సిన్ కోసం ఒప్పందం చేసుకుంది. 2030 నాటికి పదివేల మంది రోగులకు దీన్ని ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం పలు రకాల క్యాన్సర్లకు కారణమయ్యే హ్యూమన్ పాపిలోమా వైరస్ కట్టడికి, కాలేయ క్యాన్సర్‌కు కారణమయ్యే హెపటైటిస్-బి నివారణకు అవసరమయ్యే ఆరు వ్యాక్సిన్లకు అనుమతులు లభించాయి.భారత వైద్య పరిశోధన మండలి (ఎఐఓఖీ) గణాంకాల ప్రకారం దేశంలో 2026 నాటికి 20 లక్షల మంది దీని బారిన పడే అవకాశం ఉందని అంచనా. భారత్‌లో 2019లోనే 12 లక్షల క్యాన్సర్ కేసులు నమోదు కాగా, 9.3 లక్షల మంది మరణించారని లాన్సెట్ జర్నల్ పేర్కొంది. రష్యా వ్యాక్సిన్ అందుబాటులోకి వస్తే.. భారత్‌లో ఎంతో మందికి ఉపయోగకరంగా ఉంటుంది.

## ఇండియా కూటమికి మరో ఎదురుదెబ్బ..

ఎన్నికల్లో ఒంటరిగా పోరాడుతుంది. దీనిలో రెండో అభిప్రాయానికి చోటు లేదు. కూటమిపై ఇక ఎలాంటి ప్రశ్నలు ఉండకూడదు" అని అన్నారు. శ్రీనగర్‌లోని నవా-ఈ-సుబలో జరిగిన పార్టీ సమావేశం అనంతరం అబ్దుల్లా ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ నిర్ణయానికి గల కారణాలను మాత్రం ఆయన వెల్లడించలేదు.ఈడీ సమన్లపై అడిగిన ప్రశ్నకు అబ్దుల్లా స్పందించారు. నాకు సమన్లు జారీ చేసి అరెస్టు చేస్తే పార్టీ పతనమైపోతుందని భావిస్తున్నారు. అది వాళ్ల అపోహ మాత్రమే అని వ్యాఖ్యానించారు. తాను విచారణకు హాజరుకాబోతున్నట్లు వెల్లడించారు.అబ్దుల్లా మూడుసార్లు రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఇండియా కూటమిలో బలమైన ఓటు బ్యాంకు ఉన్న నాయకుల్లో ఆయన ఒకరు. కూటమి భేటీల్లో కూడా ఆయన పాల్గొన్నారు. గత నెల ఓ యూట్యూబ్ ఛానెల్‌లో అబ్దుల్లా మాట్లాడుతూ కూటమిలో సీట్ల సర్దుబాటులో ఏకాభిప్రాయం లోపించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. "మనం దేశాన్ని రక్షించాలంటే.. విభేదాలు మరిచిపోయి పనిచేయాలి" అని నాడు అభిప్రాయపడ్డారు.ఇప్పటికే పశ్చిమ బెంగాల్లో తృణమూల్ కాంగ్రెస్, పంజాబ్‌లో ఆప్ ఒంటరిగా బరిలోకి దిగాలని నిర్ణయించడం కూటమికి ఇబ్బందికరంగా మారింది. తాజాగా ఈ జాబితాలో ఎన్సీ కూడా చేరింది. ఇక దిల్లీలో కాంగ్రెస్‌కు ఒక సీటు ఇచ్చి మిగిలిన ఆరు స్థానాల నుంచి తమ అభ్యర్థులు బరిలోకి దిగుతారని ఆప్ ఇప్పటికే స్పష్టంచేసింది.

జనంసాక్షి ఆట
www.janamsakshi.org
JANAMSAKSHI DAILY



# విరాట్ కోహ్లీకి మద్దతుగా నిలిచిన బీసీసీఐ!



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ వ్యక్తిగత కారణాలతో ఇంగ్లండ్ సిరీస్‌కు దూరమైన విషయం తెలిసిందే. కీలక టెస్ట్ సిరీస్, అందులోనూ సుదీర్ఘ సిరీస్ అయినా విరాట్ ఒక్క మ్యాచ్ కూడా ఆడకపోవడంతో సోషల్ మీడియాలో ఎన్నో రూమర్స్ వస్తున్నాయి. విరాట్ ఉన్నపళంగా ఇన్ని రోజులు జట్టుకు ఎందుకు దూరమయ్యాడు అనే విషయంపై క్లారిటీ లేదు. అయితే ఇంగ్లండ్ సిరీస్‌కు విరాట్ దూరం కావడాన్ని బీసీసీఐ సమర్థించింది. కోహ్లీ అకారణంగా సెలవులు తీసుకోడని అతడికి మద్దతుగా నిలిచింది. బుధవారం రాజ్‌కోట్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో సౌరాష్ట్ర క్రికెట్ సంఘం స్టేడియం పేరును బీసీసీఐ మాజీ కార్యదర్శి 'నిరంజన్ షా' మైదానంగా మార్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీసీఐ కార్యదర్శి జై షా.. విరాట్ కోహ్లీ సెలవులు తీసుకోవడంపై స్పందించాడు. 'ఏ ఆటగాడు అయినా 15 ఏళ్ల కెరీర్‌లో వ్యక్తిగత సెలవు తీసుకోకపోతే వాటిని అడిగి వాడుకోవడం అతడి హక్కు. విరాట్ కోహ్లీ కారణం లేకుండా వ్యక్తిగత సెలవులు అస్సలు తీసుకోడు. అతడు ఆ రకం కాదు. మేం మా ఆటగాళ్లను నమ్ముతాం. అన్ని విధాలుగా వారికి అండగా ఉంటాం' అని జై షా చెప్పాడు. రోహిత్ శర్మ వచ్చే టీ20 ప్రపంచకప్‌లో నాయకత్వం వహిస్తాడని బీసీసీఐ కార్యదర్శి జై షా స్పష్టం చేశాడు. దాంతో 2024 టీ20 ప్రపంచకప్‌లో రోహిత్ ఆడుతాడా? లేదా? అన్న ప్రశ్నకు తెరపడింది. అయితే విరాట్ కోహ్లీ పొట్టి టోర్నీలో ఉంటాడా? అనే విషయాన్ని మాత్రం జై షా చెప్పలేదు. విరాట్ గురించి అడగ్గా.. అతడి గురించి తర్వాత మాట్లాడుకుందాం అని సమాధానం చెప్పకుండా దాటవేశాడు. అయితే ఫుల్ ఫామ్ మీదున్న కోహ్లీ టీ20 ప్రపంచకప్‌లో కచ్చితంగా ఆడనున్నాడు. ఈ కార్యక్రమంలో జై షాతో పాటుగా బీసీసీఐ చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్, హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్, కెప్టెన్ రోహిత్ శర్మ పాల్గొన్నారు

# గాల్లోకి దూకి ఒంటి చేత్తో క్యాచ్ పట్టేశాడు

హామిల్టన్ వేదికగా న్యూజిలాండ్–దక్షిణాఫ్రికా జట్ల మధ్య రెండో టెస్టు జరుగుతోంది. ఈ టెస్టులో మూడో రోజైన గురువారం, న్యూజిలాండ్ ఆల్ రౌండర్ గ్లెన్ ఫిలిప్స్ దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మెన్ కీగన్ పీటర్సన్ ఇచ్చిన అద్భుతమైన క్యాచ్ పట్టాడు. ఫిలిప్స్ ఈ మిడ్ ఎయిర్ క్యాచ్ కారణంగా, ఐదో వికెట్‌కు పీటర్సన్, డేవిడ్ బెడింగ్‌హామ్ మధ్య 98 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో 60వ ఓవర్‌లో ఈ అద్భుతమైన క్యాచ్ లభించింది. కివీస్ ఫాస్ట్ బౌలర్ మాట్ హెన్రీ ఆఫ్ స్టంప్ వెలుపల లెంగ్త్ బాల్ బౌలింగ్ చేశాడు. కీగన్ పీటర్సన్ ఈ బంతిని కట్ చేశాడు. కానీ, బంతిని కిందకు దించలేక పోయాడు. బంతి నేరుగా లేన్‌లో ఫీల్డింగ్ చేస్తున్న గ్లెన్ ఫిప్స్ వైపు రాకెట్ వేగంతో వెళ్లింది. కొద్ది క్షణాల్లోనే ఫిలిప్స్ గోల్ కీపర్ లాగా గాలిలోకి దూకి ఒంటి చేత్తో క్యాచ్ పట్టాడు. ఫిలిప్స్ మొదటి ఇన్నింగ్స్‌లో కూడా ఫార్చ్యూన్ మిడ్–ఎయిర్ క్యాచ్‌ను తీసుకున్నాడు.

# రెజ్లింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాపై చర్య తీసుకోవాల్సిందే



భారత రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పై చర్య తీసుకోవాలని యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ను భారత రెజ్లర్ బజరంగ్ పునియా డిమాండ్ చేశాడు. యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్‌కు ఈ మేరకు బహిరంగ లేఖ రాశాడు. ఇటీవల వరల్డ్ రెజ్లింగ్ ఇండియన్ రెజ్లింగ్ అసోసియేషన్ నుంచి నిషేధాన్ని ఎత్తివేసింది. వరల్డ్ రెజ్లింగ్ ఎన్నికలు లేనందున ఇండియన్ అసోసియేషన్‌ను నిరవధికంగా నిషేధించింది. ఇప్పుడు భారత యూనియన్‌పై చర్యలు తీసుకోవాలని బజరంగ్ పునియా డిమాండ్ చేశారు. ఇండియన్ రెజ్లింగ్ ఫెడరేషన్ పునరుద్ధరణకు సంబంధించి రాస్తున్నట్లు తెలిపాడు. భారత రెజ్లర్ తన లేఖలో, 'ఈ నిర్ణయం భారతీయ రెజ్లింగ్ ఫెడరేషన్ ద్వారా భారతీయ రెజ్లర్లను వేధింపులు, బెదిరింపుల పరిధిలోకి తెచ్చింది. అదే ఇండియన్ రెజ్లింగ్ ఫెడరేషన్‌ను యువజన మంత్రిత్వ శాఖ నిషేధించిందని మీ దృష్టికి తీసుకొచ్చే ప్రయత్నం. 2023 డిసెంబర్ 27న స్పోర్ట్స్ బాధ్యతలు స్వీకరించిన కొద్ది రోజులకే తీవ్ర ఆరోపణల కారణంగా సస్పెండ్ చేశారు అంటూ రాసుకొచ్చాడు. అదే విధంగా భారత రెజ్లర్ తాను చెప్పదలుచు కున్న మొత్తం విషయాన్ని తన లేఖలో సమర్పించాడు. యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ మంగళవారం (ఫిబ్రవరి 13) ఇండియన్ రెజ్లింగ్ ఫెడరేషన్ నుంచి నిషేధాన్ని ఎత్తివేసిన సంగతి తెలిసిందే. వరల్డ్ రెజ్లింగ్ ఆగస్ట్ 23, 2023న ఇండియన్ అసోసియేషన్ సభ్యత్వాన్ని నిరవధికంగా రద్దు చేసింది. నిర్ణీత గడువులోగా ఎన్నికలు నిర్వహించకపోవడమే భారత సమాఖ్య సభ్యత్వం రద్దుకు కారణమైంది. ఇండియన్ యూనియన్ ఎన్నికలకు 6 నెలలుగా సిద్ధమైంది. యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ ఫిబ్రవరి 9న ఒక సమావేశాన్ని నిర్వహించింది. ఇందులో అందరినీ పరిగణనలోకి తీసుకుని, ఇండియన్ రెజ్లింగ్ అసోసియేషన్ నిషేధాన్ని తక్షణమే ఎత్తివేయాలని నిర్ణయించారు. అంతే కాకుండా రెజ్లర్లను ఎలాంటి అభిమానం లేకుండా అన్ని విధాలుగా టోర్నీలో పాల్గొనేలా చేస్తామని యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్‌కు ఇండియన్ ఫెడరేషన్ లిఖితపూర్వక హామీ ఇస్తుందని కూడా తెలిపారు.



# రోహిత్ శర్మ అద్భుతమైన బ్యాటింగ్

ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడో టెస్టు మ్యాచ్‌లో టీమిండియా కెప్టెన్ సెంచరీ సాధించి ప్రత్యేక రికార్డు సృష్టించాడు. ఈ దశలో జాగ్రత్తగా బ్యాటింగ్ చేస్తూ క్రీజులో నిలిచిన రోహిత్ శర్మ కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. తొలి షాక్ నుంచి జట్టును గట్టెక్కించే బాధ్యత తీసుకున్న రోహిత్ శర్మ.. రవీంద్ర జడేజాతో కలిసి ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లాడు. రాజ్‌కోట్‌లో ఇంగ్లండ్‌పై రోహిత్ శర్మ సెంచరీ మాత్రమే కాదు.. సౌరవ్ గంగూలీని కూడా వదిలేశాడు. రాజ్‌కోట్‌లోని నిరంజన్ షా క్రికెట్ స్టేడియంలో ఇంగ్లండ్‌తో జరుగుతున్న 3వ టెస్టు మ్యాచ్‌లో రోహిత్ శర్మ అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శన కనబరిచాడు. ఈ మ్యాచ్‌లో భారత జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియాకు శుభారంభం లభించలేదు. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (10) తొందరగానే ఔట్ కాగా, శుభమన్ గిల్ (0) వికెట్ కోల్పోయాడు. రజత్ పాటీదార్ (5) వచ్చినంత త్వరగానే పెవిలియన్ చేరాడు. ఈ దశలో జాగ్రత్తగా బ్యాటింగ్ చేస్తూ క్రీజులో నిలిచిన రోహిత్ శర్మ కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. తొలి షాక్ నుంచి జట్టును గట్టెక్కించే బాధ్యత తీసుకున్న రోహిత్ శర్మ.. రవీంద్ర జడేజాతో కలిసి ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లాడు. రాజ్‌కోట్‌లో ఇంగ్లండ్‌పై రోహిత్ శర్మ సెంచరీ మాత్రమే కాదు.. సౌరవ్ గంగూలీని కూడా వదిలేశాడు. రాజ్‌కోట్ సెంచరీ తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన నాలుగో భారతీయుడిగా రోహిత్ శర్మ నిలిచాడు. ఈ విషయంలో సౌరవ్ గంగూలీని 5వ స్థానానికి నెట్టాడు. ఇప్పుడు ఈ జాబితాలో రోహిత్ కంటే ముందు సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ, రాహుల్ ద్రవిడ్ మాత్రమే ఉన్నారు. టీమిండియా తరపున 485 ఇన్నింగ్స్‌లు ఆడిన సౌరవ్ గంగూలీ మొత్తం 18433 పరుగులు చేశాడు. ఇందులో 38 సెంచరీలు, 106 అర్ధశతకాలు సాధించాడు. ఇప్పుడు రోహిత్ శర్మ తన 494వ ఇన్నింగ్స్ ద్వారా 18587o పరుగులు సాధించాడు. తద్వారా భారతదేశం తరపున అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన 4వ బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఈ జాబితాలో మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ అగ్రస్థానంలో ఉన్నాడు. సచిన్ భారత్ తరపున 782 ఇన్నింగ్స్‌లు ఆడి 100 సెంచరీలు, 164 అర్ధసెంచరీలతో మొత్తం 34357 పరుగులు చేశాడు. దీంతో అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా ప్రపంచ రికార్డు సృష్టించాడు.


**విశాఖపట్నంలో ఉన్నట్లే రాజ్‌కోట్‌లో పిచ్ ఉంటుందని టీమిండియా మాజీ పేసర్ జహీర్ ఖాన్ అన్నాడు. రాజ్‌కోట్‌లో రివర్స్ స్వింగ్ కీలక పాత్ర పోషిస్తుందన్నాడు. జస్ప్రీత్ బుమ్రా, ఇంగ్లండ్ మిడిల్ ఆర్డర్ మధ్య హోరాహోరీ సమరం జరగబోతోందని ఇంగ్లీష్ మాజీ ఆటగాడు ఒవైస్ షా పేర్కొన్నాడు.**



# 29-26 తేడాతో పుణె విజయం

ఫిబ్రవరి 14న, ప్రో కబడ్డీ 10వ సీజన్ 121వ మ్యాచ్ బెంగాల్ వారియర్స్ వర్సెస్ పుణెరి పల్టాన్ మధ్య జరిగింది. ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో పుణె 29–26 తేడాతో విజయం సాధించి పాయింట్ల పట్టికలో మొదటి స్థానానికి చేరుకుంది. బెంగాల్ ఇప్పటికీ ఏడో స్థానంలో ఉంది. పుణెరి పల్టాన్ తరపున 10 ఈ మ్యాచ్‌లో, ఆకాష్ షిండే రైడింగ్‌లో సూపర్ 10 స్కోర్ చేశాడు. గరిష్టంగా 10 రైడ్ పాయింట్లు తీసుకున్నాడు. డిఫెన్స్‌లో, అభినేష్ నడరాజన్ గరిష్టంగా 4 ట్యాకిల్ పాయింట్లు సాధించాడు. బెంగాల్ వారియర్స్ తరపున, రైడింగ్‌లో, నితిన్ కుమార్ గరిష్టంగా 5 రైడ్ పాయింట్లు, డిఫెన్స్‌లో శుభమ్ షిండే, వైభవ్ గార్జేలు తలో రెండు ట్యాకిల్ పాయింట్లు సాధించారు.

ఏడో సీజన్‌లో ఛాంపియన్‌గా నిలిచిన బెంగాల్ వారియర్స్‌కు ఈ మ్యాచ్ చాలా ముఖ్యమైనది. అయితే, వారి సొంత లెగ్‌లోని చివరి మ్యాచ్‌లో ఓటమితో పెద్ద దెబ్బ తగిలింది. ఈ ఓటమితో పీకేఎల్ 10కి దూరమయ్యే అంచనాలు భారీగా పెరిగాయి. బెంగాల్ తదుపరి రౌండ్‌కు వెళ్లాలంటే, హర్యానా స్టీలర్స్ అన్ని మ్యాచ్‌లలో భారీ తేడాతో ఓడిపోవాలి. ఈ మ్యాచ్‌లో పుణెరి పల్టన్, కెప్టెన్ అస్లాం ఇనామ్‌దార్, మోహిత్ గోయత్, సంకేత్ సావంత్‌లను ప్రారంభ 7 నుంచి దూరంగా ఉంచడం ద్వారా యువ ఆటగాళ్లకు అవకాశం ఇచ్చింది. అయితే, జట్టు తన కీలక ఆటగాళ్లను ఏమాత్రం కోల్పోకుండా మ్యాచ్ ప్రారంభం నుంచి తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. బెంగాల్ జట్టు ఆరో నిమిషంలోనే ఆలౌట్ అయింది. ఆలౌట్ అయిన సమయంలో వారియర్స్ బోనస్ ద్వారా మ్యాచ్‌లో మొదటి పాయింట్‌ను పొందిందంటే పూణే ఆధిపత్యాన్ని అంచనా వేయవచ్చు. పల్టాన్ అర్ధభాగంలో తమ ఆధిక్యాన్ని కొనసాగించింది. 20 నిమిషాలు ముగిసే సమయానికి 18–9తో ఆధిక్యంలో ఉంది. రెండవ అర్ధభాగంలో, బెంగాల్ వారియర్స్ పునరాగమనం చేయడానికి ప్రయత్నించింది. పుణెరి పల్టన్‌ను ఒకసారి ఆలౌట్ చేయడం ద్వారా అంతరాన్ని గణనీయంగా తగ్గించింది. ఈ కారణంగా, దగ్గరగా వచ్చినప్పటికీ, బెంగాల్ వారియర్స్ ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఈ మ్యాచ్‌లో విజయం సాధించడం ద్వారా పుణెరి పల్టాన్ 5 ముఖ్యమైన పాయింట్లు సాధించి అగ్రస్థానానికి చేరుకుంది. బెంగాల్ ఒక్క పాయింట్‌తో సంతృప్తి చెందాల్సి వచ్చింది. వెటరన్ కెప్టెన్ మణిందర్ సింగ్ 4 పాయింట్లు మాత్రమే సాధించగలిగాడు. ఈ క్రమంలో అతను 4 సార్లు ఔటయ్యాడు.



# రీమేక్‌ల తీరుపై చర్చ

సౌత్‌లో సూపర్ హిట్ అయిన లను నార్త్‌లో రీమేక్ చేయటం అన్నది ఎప్పటి నుంచో జరుగుతున్నదే. అయితే ఆ రీమేక్ చేస్తున్న తీరు మీదే ఇప్పుడు చర్చ జరుగుతోంది. ముఖ్యంగా ఇక్కడ ఎమోషనల్ డ్రామాలుగా తెరకెక్కిన లను హిందీలో యాక్షన్ లుగా మార్చి సోల్‌ను దెబ్బ కొడుతున్నారన్న కంప్లయింట్స్ వినిపిస్తున్నాయి. తాజాగా రిలీజ్‌కు రెడీ అవుతున్న మూవీ విషయంలోనూ ఇదే జరుగుతోంది.

విజయ్ హీరోగా తమిళ్‌లో సూపర్ హిట్ అయిన మూవీ తెరి యాక్షన్ డ్రామానే అయినా ఈ లో తండ్రీ కూతుళ్ల రిలేషన్, లవ్ స్టోరి హైలెట్ అయ్యాయి. ఇప్పుడు ఈ ను హిందీలో బేబీ జాన్ పేరుతో రీమేక్ చేస్తున్నారు. ఈ లో బిగ్గెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ అంటూ ప్రమోట్ చేస్తున్నారు మేకర్స్. కార్తీ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ ఖైదీ. తెలుగు, తమిళ భాషల్లో సూపర్ హిట్ అయిన ఈ ను హిందీలో భోళా పేరుతో రీమేక్ చేశారు. బాలీవుడ్ సీనియర్ స్టార్ అజయ్ దేవగన్ స్వయంగా నటించి దర్శకత్వం వహించిన ఈ మూవీ విషయంలో కూడా యాక్షన్ మెయిన్‌గా హైలెట్ అయ్యింది. భోళాలో ఎమోషన్స్ కన్నా యాక్షన్ పార్ట్‌కే ఎక్కువగా ఇంపార్టెన్స్ ఇచ్చారు మేకర్స్. ఒరిజనల్ వర్షన్‌లో రెండు, మూడు సాలిడ్ యాక్షన్ సీన్స్ మాత్రమే ఉన్నాయి. మిగతా అంతా థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ఎమోషనల్ డ్రైవ్‌లా సాగుతుంది. కానీ ఖైదీ నార్త్ వర్షన్‌ను పూర్తిగా మార్చేశారు మేకర్స్. విజువల్స్ పరంగా భోళా గ్రాండ్‌గా అనిపించినా... ఖైదీలా మనసును తాకలేదన్న కామెంట్స్ వినిపించాయి. గతంలోనూ కొన్ని సౌత్ లను ఇలాగే యాక్షన్ ఎంటర్‌టైనర్స్‌గా మార్చేశారు నార్త్ మేకర్స్. ముఖ్యంగా టైగర్ ష్రాఫ్ హీరోగా నటించిన సౌత్ రీమేక్స్ విషయంలో ఇలాంటి మార్పులు ఎక్కువగా జరుగుతున్నాయి. సౌత్‌లో సూపర్ హిట్ అయిన వర్షం, క్షణం, తడాకా లను హిందీలో రీమేక్ చేసిన టైగర్.. ఆ ల్లో కథ మొత్తాన్ని పక్కన పెట్టేసి యాక్షన్ సీన్స్‌తో నింపేశారు. ఇప్పుడు బేబీ జాన్ విషయంలోనూ అదే జరుగుతుండటంతో ఈ రిజల్ట్ విషయంలో అనుమానాలు కలుగుతున్నాయి.

# "ఊరు పేరు భైరవకోన"రిలీజ్‌కి తొలగిన అడ్డంకులు



సందీప్ కిషన్ హీరోగా వీఐ ఆనంద్ దర్శకత్వంలో తెరకెక్కిన "ఊరు పేరు భైరవకోన" సినిమా విడుదలను నిలుపుదల చేయాలని హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో విశాఖపట్నంకు చెందిన ప్రముఖ ఫిలిం డిస్ట్రిబ్యూటర్ బత్తుల సత్యనారాయణ (వైజాగ్ సతీష్) కేసు వేసిన సంగతి తెలిసిందే. అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్, ఎ.కె.ఎంటర్ టైన్మెంట్స్ అధినేతలు, ప్రముఖ నిర్మాతలు అనిల్ సుంకర, గరికపాటి కృష్ణ కిషోర్ తనను నమ్మించి మోసం చేశారని బత్తుల సత్యనారాయణ (సతీష్, వైజాగ్ ) అందులో పేర్కొన్నారు. ఆ మధ్య వచ్చిన "ఏజెంట్ సినిమా డిస్ట్రిబ్యూషన్ హక్కులు మూడు రాష్ట్రాలు అయిన తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటకలకు ఐదు సంవత్సరాల పాటు తనకు చెందిన గాయత్రి దేవి ఫిలిమ్స్ కు అందజేస్తామని అగ్రిమెంట్ నాకు రాసిచ్చి, తన వద్ద నుంచి 30 కోట్ల రూపాయలు తీసుకుని, అగ్రిమెంట్ ప్రకారం హక్కులు ఇవ్వకుండా వారు మోసగించారని పేర్కొన్నారు. మూడు రాష్ట్రాలకు కాకుండా కేవలం విశాఖపట్నం జిల్లా వరకు మాత్రమే హక్కులు ఇచ్చారని, ఆ తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో తదుపరి సినిమా విడుదలకు ముందు నా డబ్బులు చెల్లిస్తామని, లెటర్ ఆఫ్ అండర్ టేకింగ్ ఇచ్చి కూడా వారు సమాధానం చెప్పడం లేదని అన్నారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో నేను న్యాయం కోసం కోర్టుకు ఎక్కానని చెప్పారు. తన డబ్బులు ఇచ్చేంతవరకు సినిమా విడుదల కాకుండా స్టే విధించాలని కోరుతూ హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో కేసు వేసిన నేపథ్యంలో గురువారం వాదనలు జరిగాయి. ఇరు వర్గాల వాదనలు విన్న కోర్టు న్యాయమూర్తి సినిమా మీద స్టే విధించే కేసును ఏప్రిల్ 12కి వేశారు. దీంతో ఇప్పటివరకు సినిమాకు ఉన్న అడ్డంకులు తొలగినట్టు అయింది.


# ఫ్యాన్స్ గెట్ రెడీ




ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో గాడ్జిల్లా చిత్రాలకు ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. విజువల్ వండర్ గా తెరకెక్కే ఈ సినిమాలు ప్రపంచవ్యాప్తంగా విడుదలై సంచలన విజయాలను అందుకోవడమే కాదు.. భారీ వసూళ్లను కూడా రాబడుతూ రికార్డ్స్‌ను క్రియేట్ చేస్తుంటాయి. మాన్‌స్టర్ యూనివర్స్‌లో భాగంగా ఇప్పటివరకు ఈ ఫ్రాంచైజీ నుంచి 4 సినిమాలు రాగా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ ఫ్రాంచైజ్ నుంచి మరో సినిమా రాబోతుంది. గాడ్జిల్లా కాంగ్: ది న్యూ ఎంపైర్ అంటూ ఈ సినిమా రానుండగా.. ఆడమ్ విన్ గార్డ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రాన్ని లెజెండరీ పిక్చర్స్ నిర్మిస్తుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్ విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు. ఇక ఫుల్ యాక్షన్ ప్యాక్డ్‌గా సాగిన ఈ ట్రైలర్ యూట్యూబ్‌లో రికార్డు వ్యూస్‌తో దూసుకుపోతుంది.

ఇక ఈ చిత్రంలో రెబెక్కా హాల్, బ్రియాన్ టైరీ హెన్రీ, డాన్ స్టీవెన్స్, కైలీ హాట్ల్, అలెక్స్ ఫెర్న్స్, ఫాలా చెన్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ చిత్రం ఏప్రిల్ 12 2024న ఇంగ్లీష్, తమిళ్, హిందీ, తెలుగు భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

# 'సింగం' విలన్ ఎంట్రీ



బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ రోహిత్ శెట్టి సినిమాల్లో 'సింగం' సిరీస్‌కు ఎంత క్రేజ్ ఉందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ సిరీస్‌లో తెరకెక్కిన రెండు సినిమాలు కమర్షియల్‌గా భారీ విజయాలు సాధించాయి. ఇక ఇప్పుడు సింగం–3 తెరకెక్కబోతుంది. అజయ్ దేవగన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమాలో దీపికా పదుకొనే, టైగర్ ష్రాఫ్, రణ్‌వీర్ సింగ్, కరీనా కపూర్ కీ రోల్స్ పోషిస్తున్నారు. ఇప్పటికే వీరికి సంబంధించిన ఫస్ట్ లుక్‌లను విడుదల చేయగా.. ఫ్యాన్స్‌ను తెగ ఆకట్టుకున్నాయి. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ విలన్ క్యారెక్టర్‌ను రివీల్ చేశారు. ఈ సినిమాలో విలన్‌గా బాలీవుడ్ నటుడు అర్జున్ కపూర్ నటిస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. దీనితో పాటు అర్జున్ కపూర్ ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఇక ఈ ఫస్ట్ లుక్ గమనిస్తే.. అర్జున్ సౌత్ సినిమాలలో కనిపించే విలన్‌లా కనిపిస్తున్నాడు.

# అడివిశేష్ 'జీ 2'లో విలన్‌గా ఇమ్రాన్ హష్మీ

టాలీవుడ్ యువ నటుడు అడివిశేష్ నటిస్తున్న తాజా చిత్రం 'జీ 2'. 2018లో శేష్ హీరోగా వచ్చిన బ్లాక్‌బస్టర్ సినిమా 'గూఢచారి' కి కొనసాగింపుగా ఈ సినిమా వస్తుంది. ఈ సినిమాకు వినయ్ కుమార్ దర్శకత్వం వహించనుండగా.. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే ఈ సినిమాలో విలన్‌గా బాలీవుడ్ నటుడు నటించబోతున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలను నిజం చేస్తూ మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. 'జీ 2'లో విలన్‌గా బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ నటించనున్నట్లు చిత్రయూనిట్ అధికారికంగా ప్రకటించారు.

# ఫీమేల్ ఓరియంటెడ్‌లకూ సీక్వెల్స్ సిద్ధం



ఇండస్ట్రీలో వంద కోట్ల స్టామినా మేల్ ఓరియంటెడ్ కమర్షియల్ లకే ఉంటుందా? అంటే, వెంటనే యస్ అనే మాట వినిపిస్తుంది. స్టోరీలో సత్తా ఉంటే, ఫీమేల్ ఓరియంటెడ్ లూ ఆ రేంజ్‌లో కలెక్ట్ చేయొచ్చని అంటున్నారు ట్రేడ్ పండిట్స్. కథల మీదా, కమర్షియల్ సక్సెస్ మీద, ప్రేక్షకాదరణ మీదా ఉన్న నమ్మకంతోనే ఫీమేల్ ఓరియంటెడ్ లకూ సీక్వెల్స్ సిద్ధం చేయడానికి మేకర్స్ ముందుకొస్తున్నారన్నది వారి మాట. భామా కలాపం చూసిన వారందరూ ఎక్సలెంట్ రైటింగ్ అని మెచ్చుకున్నారు. ప్రియమణికి టైలర్ మేడ్ కేరక్టర్ అన్నారు. అందుకే ఆహా ఓటీటీలో అద్భుతమైన సక్సెస్ అందుకుంది భామా కలాపం. ఆ కు వచ్చిన స్పందన చూసిన మేకర్స్ వెంటనే సీక్వెల్ మీద ఫోకస్ చేశారు. బామా కలాపం2 ఇప్పుడు ట్రెండింగ్ టాపిక్. ప్రమోషనల్ కంటెంట్‌లో ప్రతి డైలాగూ ఎంటర్‌టైనింగ్‌గా ఉంది... ఆహాలో ఈ నెల 16న విడుదల కానుంది బామా కలాపం2. అంజలి హీరోయిన్‌గా నటించిన గీతాంజలి. హారర్ జోనర్‌లో ఈ అప్పట్లో పెద్ద విజయాన్ని అందుకుంది. ఇప్పుడు అదే జోనర్‌ని కంటిన్యూ చేస్తూ ఆమె నటిస్తున్న గీతాంజలి మళ్లీ వచ్చింది. ఈ సారి ఈ కథలో ఇంకేం ఎలిమెంట్స్ ని పొందుపరుస్తారోననే ఆసక్తి ఈ జోనర్ లవర్స్ లో బాగానే కనిపిస్తోంది. ఈ మధ్య రీఎంట్రీలో మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టితో మంచి హిట్ అందుకున్నారు అనుష్క. ఆమె నటించిన భాగమతికి సీక్వెల్ చేస్తామని ఆల్రెడీ ప్రకటించారు మేకర్స్. ప్రస్తుతం ఓ మలయాళ షూటింగ్‌లో ఉన్నారు అనుష్క శెట్టి. అది పూర్తికాగానే భాగమతి ప్రాజెక్టులో ఇన్వాల్వ్ అవుతారన్నది ఫిల్మ్ నగర్ న్యూస్. ఇటు సమంత కూడా ఫ్యామిలీమేన్3కి ప్రిపేర్ అవుతున్నారు. వెబ్ సీరీస్ పరంగానే కాదు, పరంగానూ ఆమె ఖాతాలో ఓ సీక్వెల్ ఉంది. మయోసైటిస్ సోకడానికి ముందు ఆమె నటించిన యశోద. ఈ కు సీక్వెల్ చేసే ఆలోచనలున్నాయని గతంలో మేకర్స్ హింట్ ఇచ్చారు. ఇప్పుడు సమంత కమ్‌బ్యాక్ టైమ్‌లో ఆ ప్రాజెక్టు మీద కూడా హోప్స్ పెంచుకుంటున్నారు సామ్ ఫ్యాన్స్.

# ఉత్తరాది బాక్సాఫీస్‌పై తెలుగు చిత్రాల దండయాత్ర

చిన్న గా ప్రేక్షకుల ముందుకు వచ్చిన హనుమాన్, జాతీయ స్థాయిలో సంచలనాలు నమోదు చేస్తోంది. పాన్ ఇండియా ఇమేజ్ ఉన్న టాప్ హీరోలు స్థాయిలో రేర్ రికార్డ్‌ను సెట్ చేసింది ఈ . దీంతో గతంలో ఇలాంటి రికార్డ్ క్రియేట్ చేసిన ల గురించి మాట్లాడుకుంటున్నారు ఫ్యాన్స్. సంక్రాంతి బరిలో బిగ్ కాంపిటీషన్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన హనుమాన్. మా కు లాంగ్ రన్ ఉంటుందని దర్శకుడు ప్రశాంత్ వర్మ ముందు నుంచే చెప్పారు. చిన్న గా ప్రేక్షకుల ముందుకు వచ్చిన హనుమాన్, జాతీయ స్థాయిలో సంచలనాలు నమోదు చేస్తోంది. పాన్ ఇండియా ఇమేజ్ ఉన్న టాప్ హీరోలు స్థాయిలో రేర్ రికార్డ్‌ను సెట్ చేసింది ఈ . దీంతో గతంలో ఇలాంటి రికార్డ్ క్రియేట్ చేసిన ల గురించి మాట్లాడుకుంటున్నారు ఫ్యాన్స్. సంక్రాంతి బరిలో బిగ్ కాంపిటీషన్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన హనుమాన్. మా కు లాంగ్ రన్ ఉంటుందని దర్శకుడు ప్రశాంత్ వర్మ ముందు నుంచే చెప్పారు. ఇప్పుడు ఆ మాటలను నిజం చేస్తూ అన్ బిలీవబుల్ రికార్డ్స్ క్రియేట్ చేస్తోంది ఈ ఫాంటసీ డ్రామా. పాన్ ఇండియా రేంజ్‌లో రిలీజ్ అయిన హనుమాన్ 30 రోజుల్లో 300 కోట్ల మార్క్‌ను క్రాస్ చేసింది. కేవలం హిందీలోనే 50 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. నార్త్ ఆడియన్స్‌కు కనెక్ట్ అయితే మన లకు ఏ రేంజ్ వసూళ్లు వస్తాయో మరోసారి ప్రూవ్ చేసింది హనుమాన్. బాహుబలి 2తో తెలుగు నార్త్‌లో సంచలనాలు నమోదు చేయటం మొదలైంది. బాహుబలి 2 బాలీవుడ్‌లో 50 కోట్ల మార్క్‌ను క్రాస్ చేసింది. ఆ తరువాత సాహో, సలార్, ఆదిపురుష్ లాంటి లతో ప్రభాస్, నార్త్ బాక్సాఫీస్‌లోనూ బాద్‌షాగా అవతరించారు. ట్రిపులార్ తో మరోసారి బాహుబలి 2 మ్యాజిక్‌ను రిపీట్ చేశారు రాజమౌళి.

# కాళేశ్వరంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలు

- గత ప్రభుత్వ ఘోర వైఫల్యంవల్లే మేడిగడ్డకు ఈ దుస్థితి..
- రాష్ట్రాన్ని 20 అంశాలపై వివరణ అడిగినా స్పందించలే..
- కాంగ్రెస్ ప్రభుత్వానికి లేఖ రాసినా చర్యల్లేవు.
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 (జనంసాక్షి):** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు డ్రామాలాడుతూ ప్రజలను దారి మళ్లిస్తున్నాయని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. వేములవాడ అర్బన్ మండలంలోని నంది కమాన్ వద్దగల ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొండగట్టు అంజన్న స్వామిని దర్శించుకుని ప్రజాహిత యాత్ర తొలిదశ యాత్రను ప్రారంభించనని, గురువారం అగ్రహారం అంజన్న స్వామిని దర్శించుకుని మొదటి విడత ముగించానన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రజాహిత యాత్రను కొనసాగించానన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కేసీఆర్ ప్రభుత్వ ఘోర వైఫల్యముందని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ(ఎన్డీఎస్ఏ) నివేదిక ఇచ్చిన విషయాని అయన గుర్తు చేశారు. దీంతో పాటు రాష్ట్ర విజిలెన్స్ కూడ రిపోర్ట్ ఇచ్చిందన్నారు. గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రులు కాళేశ్వరం సందర్శించి వచ్చారన్నారని, మళ్లీ కాళేశ్వరం సందర్శన, విచారణ పేరుతో ఈ డ్రామాలేందని అయన నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్డీఎస్ఏ రూపొందించిన నివేదికలోని అంశాలను మీడియాకు వివరించారు. ఈ యాత్ర సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా నా పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి, ముఖ్యంగా ప్రధానంగా 7 సంక్షేమ పథకాలకు మాత్రమే ఖర్చు చేసిన నిధుల వివరాలను గ్రామ గ్రామాన వివరించానని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు రూ 1408 కోట్ల నిధులిచ్చమని, అంత పెద్ద ఎత్తున నిధులు మోదీ ప్రభుత్వం ఈచ్చిందని తెలుసుకుని ప్రజలే ఆశ్చర్యపోయారన్నారు.

నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సందర్శించి గత అక్టోబర్ లో సందర్శించి 20 అంశాలపై వివరణ అడిగితే కనీసం గత రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదని, నవంబర్ 1న కేంద్రం కాళేశ్వరం ప్రాజెక్టుపై నివేదిక రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి పంపిందన్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ యాక్ట్(2021) నిబంధనలను కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా ఉల్లంచిందని, ఇది ఘోర తప్పిదమని,రాష్ట్ర ప్రభుత్వ తప్పిదంవల్ల ప్రజల జీవితాలకు, ఆర్థిక వ్యవస్థకు తీవ్రమైన ప్రమాదం కలిగే అవకాశం ఏర్పడిందని, మేడిగడ్డ బ్యారేజీలోని ఒక బ్లాక్ లో తలెత్తిన సమస్యవల్ల మొత్తం బ్యారేజీ సక్రమంగా పనిచేయని దుస్థితి నెలకొందని, ఈ సమస్య పరిష్కారమయ్యే వరకు మొత్తం బ్యారేజీని ఉపయోగించడానికి అవకాశమే లేదని వారు నివేదికలో పేర్కొన్నారన్నారు. బ్యారేజీలోని బ్లాక్ నెంబర్ 7లో నెలకొన్న సమస్య మరమ్మతు చేయడానికి వీలు లేకుండా పోయిందని, ఆ బ్లాక్ మొత్తాన్ని పునాదుల నుండి తొలగించి మళ్లీ పునర్ నిర్మించాల్సిందే, ఈ నిర్మాణాన్ని పరిశీలిస్తే మేడిగడ్డ బ్యారేజీలోని ఇతర బ్లాక్‌లు కూడా దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. మొత్తం బ్యారేజీనే పునర్ నిర్మించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని,ఈ పరిస్థితి తీవ్రం కాకముందే బ్యారేజీని పునరుద్దరించాలని, అంతవరకు రిజర్వాయర్ లో నీటిని నింపకూడదని, పెడచెవిన పెట్టి నీటిని నింపితే పైపింగ్ సమస్య ఏర్పడి ప్రజలకు నీటిని సరఫరా చేయలేని దుస్థితి ఏర్పడుతుందన్నారు. కాళేశ్వరంలో ప్రాజెక్టులోని అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు సైతం బలహీనంగా ఉన్నాయని, ఈ బ్యారేజీల్లో సైతం మేడిగడ్డ తరహాలో సమస్యలు ఉత్పన్నమయ్యే ప్రమాదం నెలకొందని, అన్నారం బ్యారేజీ దిగువన బాయిలింగ్ సమస్య సంకేతాలు కన్పిస్తున్నాయని వారు నివేదికలో తెలిపారన్నారు.

**బీఆర్ఎస్ మునిగిపోయే నావ..**

మెడమీద తలకాయ ఉన్నోడెవ్వరూ బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకోరని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ మునిగిపోయే నావ అని, ఆ పార్టీకి ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా రాదని చెప్పారు. దేశవ్యాప్తంగా 400 సీట్లు బీజేపీకి రాబోతున్నాయని, ఒక్కసీటు రాని బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకోవాల్సన ఖర్మ మాకెందుకని ప్రశ్నించారు. బీఆర్ఎస్ సీనియర్ నేతలు ఆ పార్టీని వీడి బీజేపీలో చేరబోతున్నారని తెలుసుకున్న కేసీఆర్ పొత్తు పేరుతో డ్రామాలాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ బహిరంగ మిత్రులేనని, గతంలోనూ రెండు పార్టీలు పొత్తు పెట్టుకున్నాయన్నారు. రాష్ట్రపతి ఎన్నికల్లోనూ బీజేపీ అభ్యర్థిని ఓడించేందుకు కుట్ర చేశాయన్నారు.ప్రతిసారి బీఆర్ఎస్, బీజేపీ పొత్తు పెట్టుకుంటున్నాయని కేసీఆర్ దుష్ప్రచారం చేస్తున్నారని, బీఆర్ఎస్ నేతలంతా ఆ పార్టీని వీడిపోతున్నారని తెలిసి కేసీఆర్ ఈ డ్రామాలాడుతున్నారన్నారు. వాస్తవానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి ఆడుతున్న నాటకాలివి. బీఆర్ఎస్ కు చెందిన సీనియర్ నేతలు చాలా మంది బీజేపీలో చేరేందుకు సిద్ధమయ్యారని తెలుసుకున్న కేసీఆర్ బీజేపీతో పొత్తు పెట్టుకోబోతునమని,. కేంద్ర పెద్దలతో మాట్లాడుతున్నా. మీరెవరూ పార్టీ వీడొదని మోసపూరిత మాటలతో మభ్యపెట్టేందుకు యత్నిస్తున్నారన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శిగా నేను చెబుతున్నా దేశంలో మోదీ హవా కొనసాగుతుండటంతో తట్టుకోలేక బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి బీజేపీని దెబ్బతీసేందుకు విష ప్రచారం చేస్తున్నాయన్నారు. ప్రజలెవరూ వాటిని పట్టించుకోవద్దన్నరు. ఈ విషయం తెలిసే సోనియాగాంధీ ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకుండా రాజ్యసభకు వెళుతున్నారన్నారు.ఈ సమావేశంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ బీజేపీ నాయకులు రాణి రుద్రమదేవి, సంగప్ప, కుమ్మరి శంకర్, రేగుల మల్లికార్జున్,బుర్ర శేఖర్ గౌడ్ రేగుల సంతోష్ బాబు, వెంకటేశ్వరరావు, జక్కుల తిరుపతి, ఏరెడ్డి రాజిరెడ్డి, జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష,కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేరుశనగ రైతుల సమస్యను
# తక్షణమే పరిష్కరించాలి

- కనీస మద్దతు ధర కల్పించాలి: ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) :** వేరుశనగ రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ఆ పంటకు కనీస మద్ధతు ధర కల్పించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. గురువారం కౌన్సిల్‌లో ఈ అంశాన్ని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రత్యేకంగా ప్రస్తావించారు. సీఎం సొంత జిల్లా అయిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న జడ్చర్ల, అచ్చంపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్లలో వేరశనగ రైతులు తీవ్ర ఆందోళన చేస్తున్నారని తెలిపారు. ఆ పంటకు క్వింటాలుకు రూ.6377 కనీస మద్ధతు ధర ఉండగా..వ్యాపారస్తులు సిండికేట్ అయ్యి రూ.5 వేలలోపు కొనుగోలు చేస్తున్నారని సభ దృష్టికి తీసుకొచ్చారు. రైతులను వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పంటలకు కనీస మద్ధతు ధర కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. వేరుశనగ పంటకే కాకుండా అన్ని పంటలకు కనీస మద్ధతు ధర కంటే తక్కువ ధర ఉంటే రూ.500 బోనస్ ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందని, కాబట్టి కనీస మద్ధతు ధర కల్పిస్తారా లేదా బోనస్ ఇస్తారా అన్న విషయంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, వేరుశనగ రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. మరోవైపు చివాలయం ప్రాంగణం లో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఈ అంశాన్ని సభలో లేవనెత్తడానికి శాసనమండలి చైర్మన్ అనుమతి కోరారు. సచివాలయం ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. ఆ స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సరికాదన్నారు. దేశానికి చేసిన సేవల రీత్యా రాజీవ్ గాంధీ పట్ల మాకు అపారమైన గౌరవం ఉంది. కానీ, తెలంగాణ తల్లి తెలంగాణకు అత్యంత ముఖ్యం. రాష్ట్ర సాంస్కృతిక వారసత్వాన్ని ప్రభుత్వం గౌరవించి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## మేడారం జాతరకు పకడ్బందీగా
# అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం

- మేడారం ట్రస్ట్ బోర్డు నూతన కమిటీతో కలిసి సమ్మక్క సారలమ్మ వన దేవతలను దర్శించుకున్న మంత్రి సీతక్క




**ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి15 (జనం సాక్షి):** మేడారం జాతరకు పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. మేడారం లో నూతనంగా ఏర్పాటైన మేడారం ట్రస్ట్ బోర్డు నూతన కమిటీ ప్రమాణ స్వీకారానికి రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మేడారం జాతర కు వచ్చే భక్తులకు అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు రాష్ట్ర ప్రభుత్వం చేసిందని నెలరోజులుగా భక్తులు లక్షలాదిగా తల్లులను దర్శించుకోవడానికి వస్తున్నారని జాతర సమీపిస్తున్న నేపథ్యంలో మా అధికారులు అన్ని విధాలుగా సిద్దంగా ఉన్నారని నూతన కమిటీ చైర్మన్, డైరెక్టర్లు అందరినీ సమన్వయం చేసుకొని జాతర విజయవంతం చేయాలని చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ఆర్రెం లచ్చు పటేల్‌తోపాటు డైరెక్టర్లకు రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధ బోయిన జగ్గారావు తో పాటు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూమి, నీటిని తల్లితో పోలుస్తాం..

- తెలంగాణ చిహ్నంలో రాచరికపు ఆనవాళ్లు ఏమున్నయ్..?
- ఓ ప్రొఫెసర్ తెలంగాణ తల్లి ప్రతిమను రూపొందించారు
- మండలిలో ప్రభుత్వాన్ని నిలదీసిన ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్



**హైదరాబాద్, ఫిబ్రవరి 14 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర చిహ్నంలో రాచరికపు ఆనవాళ్లు ఏమున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ ప్రశ్నించారు. శాసన మండలిలో గురువారం తెలంగాణ అధికార చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహం మార్పుపై గురువారం చర్చ జరిగింది. ఈ సందర్భంగా దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ కాకతీయ తోరణంలో ఏం రాచరికపు ఆనవాళ్లు ఉన్నాయని ప్రభుత్వాన్ని నిలదీశారు. భూమి, నీటిని తల్లితో పోలుస్తాం.. అదే విధంగా తెలంగాణ ఉద్యమంలో ఓ ప్రొఫెసర్ తెలంగాణ తల్లి ప్రతిమను రూపొందించారని తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని చూస్తే ఓ సామాజికవర్గ దొరసాని గుర్తుకు వస్తుందని ప్రభుత్వ పెద్దలు చెప్పడం సమంజసం కాదన్నారు. మంత్రి శ్రీధర్ సమాధానమిస్తూ కాకతీయ తోరణం, తెలంగాణ తల్లి విగ్రహం విషయంలో ప్రజల నుంచి వస్తున్న విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని మార్పులు చేర్పులు ఉంటాయన్నారు. రాష్ట్ర ప్రజల సెంటిమెంట్‌ను గౌరవిస్తామన్నారు. కాకతీయులు, మొగల్ సామ్రాజ్యంలో మంచి, చెడు రెండు జరిగాయని.. చెడు మరోసారి జరుగకుండా చూస్తామన్నారు. ప్రభుత్వమే విగ్రహం తయారు చేయదని.. అన్ని వర్గాల అభిప్రాయాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సింగిల్‌గా నిర్ణయం తీసుకోమన్నారు. విగ్రహం, చిహ్నం తయారీలో బీఆర్ఎస్ నేతల సలహాలు తీసుకుంటామని చెప్పుకొచ్చారు. కాకతీయ రాజులు తెలంగాణ సమాజానికి ఎంతో మంచి పనులు చేశారు. నిజాం రాజులు హైదరాబాద్ అభివృద్ధిలో చెరగని ముద్ర వేశారని దేశపతి శ్రీనివాస్ చెప్పుకొచ్చారు. రాజీవ్ గాంధీ దేశం కోసం చేసిన సేవలపై గౌరవం ఉందని దేశపతి అన్నారు. జాతీయ నాయకుల పేర్లు అనేక వాటికీ పెట్టుకున్నామని.. ఇప్పటికే ఎయిర్‌పోర్ట్‌కి పెట్టుకున్నామని.. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టాల్సిన చోట రాజీవ్ విగ్రహం పెట్టడం సరికాదన్నారు. మాకు రాజీవ్ గాంధీ పట్ల మాకు గౌరవం ఉంది. దేశం కోసం అయినా చేసిన సేవలు పట్ల సదాభిప్రాయం ఉందని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు.

# మెట్రో మాదిరి సిటీ బస్సుల సీటింగ్!

- ఆలోచనలో హైదరాబాద్ జోన్ ఆర్టీసీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఒకప్పుడు రోజుకు 11లక్షల మంది ప్రయాణిస్తే.. ఇప్పుడు 18-20లక్షల వరకూ పెరిగారు. ఉదయం, సాయంత్రం కార్యాలయాలు, కళాశాలల సమయంలో సిటీ బస్సులు కిక్కిరిసిపోతున్నాయి. సోమ, బుధవారం మరింత రద్దీగా మారిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో బస్సు నిండా సీట్లుంటే ఎక్కువ మంది ప్రయాణించడానికి వెసులుబాటుగా ఉండడం లేదని ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ జోన్ భావించింది. కొన్ని సీట్లు తొలగిస్తే మరింత మందికి చోటు దొరికే అవకాశం ఉంటుంది. బస్సు మధ్యలో ఉన్న ఆరు సీట్లు తొలగించి.. అదేస్థానంలో ఇరువైపులా మెట్రో రైలు మాదిరి సీటింగ్ వ్యవస్థ ఏర్పాటుచేస్తే మధ్యలో ఎక్కువ మంది ప్రయాణించడానికి వెసులుబాటుగా ఉంటుందని ఆర్టీసీ యోచించింది. ప్రయోగాత్మకంగా కొన్ని మార్గాల్లోని బస్సుల సీటింగ్ మార్చింది. ఇక్కట్లు తగ్గించేందుకు.. సిటీ బస్సుల్లో ప్రస్తుతం 44 సీట్లున్నాయి. 63 మంది ప్రయాణిస్తే 100శాతం ఆక్యుపెన్సీగా ఆర్టీసీ భావిస్తోంది. మహాలక్ష్మి అమలైనప్పటి నుంచి మహిళా ప్రయాణికులు రెండింతలయ్యారు. ఈ పరిస్థితుల్లో బస్సు ఎక్కడం, దిగడం గగనంగా మారుతోంది. కండక్టర్ టికెట్లు జారీ చేయడమూ ఇబ్బందిగా మారింది. ఏ ఒక్కరికి జీరో టిక్కెట్ జారీ చేయకపోయినా.. వారిపై చర్యలుంటున్నాయి. ఈ సమస్యలకు పరిష్కారం సీటింగ్ వ్యవస్థను మార్చడమే అని ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారు.

# యూట్యూబ్‌లో చూసి హత్యనుంచి తప్పించుకునే ప్లాన్?

**వరంగల్, ఫిబ్రవరి 15(జనంసాక్షి) :** రెండు నెలల కిందట కాజీపేట రహమత్‌నగర్‌లో జరిగిన వృద్ధురాలు కన్నె విజయ (68) హత్యోదంతాన్ని పోలీసులు ఛేదించినట్లు తెలిసింది. హత్య కేసు నిందితులను గుర్తించినట్లు సమాచారం. స్థానికంగా నివాసం ఉంటున్న మహిళనే కన్నె విజయను హత్య చేసి, ఆధారాలు లభించకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిసింది. యూట్యూబ్‌లో చూసి ఆధారాలు లభించకుండా చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. నిందితురాలి ఇంట్లో గుర్తించిన రక్తపు మరకల ఆధారంగా పోలీసులు కేసు ఛేదించినట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే.. గతేడాది డిసెంబరు 15న రహమత్‌నగర్‌కు చెందిన కన్నె విజయ హత్యకు గురైంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులకు ఎలాంటి ఆధారాలు లభ్యం కాకపోవడంతో దర్యాప్తు సవాల్‌గా మారింది. కాజీపేట ఇన్‌స్పెక్టర్ సార్ల రాజు దీనిపై ప్రత్యేక దృష్టిపెట్టి విజయ కుటుంబ సభ్యులను, కాలనీవాసులను, వలస కూలీలను విచారించారు. సుమారు కాల్ డేటా ద్వారా 60 వేల ఫోన్ కాల్స్‌ను పరిశీలించినా ఒక్క ఆధారం లభించలేదు. చివరికి హతురాలి ఇంటి సమీపంలో నివాసం ఉంటున్న ఓ మహిళ ఇంట్లో లభించిన రక్తపు మరకల ఆధారంగా విచారణ చేసి, ఆమెనే హత్య చేసినట్లు గుర్తించారని తెలిసింది. కన్నె విజయ కుటుంబ సభ్యురాలిపై సమీపంలో నివాసం ఉంటున్న మహిళ నిందలు వేయడంతో గొడవలు జరిగాయి. ఆమెతో పాటు మరో ఇద్దరితో విజయ ఘర్షణ పడ్డారు. మరుసటి రోజే విజయ హత్యకు గురయ్యారు. నిందలు వేసిన మహిళ తన ఇంట్లోనే విజయను తీవ్రంగా కొట్టి చంపి, ఆధారాలు లభించకుండా మృతదేహాన్ని నీళ్లతో కడిగి హతురాలి ఇంటి ముందు పడేసి కుటుంబ సభ్యులపై అనుమానం వచ్చేలా చేసినట్లు సమాచారం.

## వరకట్న వేధింపులు తాళలేక
# వివాహిత ఆత్మహత్య

**హైదరాబాద్,ఫిబ్రవరి14(జనంసాక్షి) :** వివాహంపై ఎన్నో ఆశలతో మెట్టింట అడుగుపెట్టిన ఆమెకు నిరాశ ఎదురైంది. అగ్నిసాక్షిగా జీవితాంతాం తోడుంటానని మనువాడిన వాడే ఆమె పాలిట యముడిగా మారాడు. అదనపు కట్నం కోసం తల్లిదండ్రులతో కలిసి వేధింపులకు పాల్పడ్డాడు. ఇన్నాళ్లు అత్తారింటి వేధింపులను పంటి బిగువున భరించిన ఆ సోదరి ఇక చావే శరణ్యమనుకొని బలవన్మరణానికి పాల్పడింది. వరకట్న వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య చేసుకుంది. ఈ విషాదకర సంఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గాజుల రామారం లో చోటు చేసుకుంది. అరుధంతి(28) అనే వివాహిత ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. కట్నం కోసం భర్త, అత్తమామలే వేధించారని, తన మరణానికి వారే కారణమని సూసైడ్ నోట్ రాసి తనువు చాలించింది. అరుధంతి మృతితో గాజుల రామారంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# సమాజంలో మార్పు అవసరం



- కుల నిర్మూలన సంఘం నాయకురాలు అలివేలు మంగ

**హైదరాబాద్, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** సమాజంలో మార్పు అవసరమని కుల నిర్మూలన సంఘం నాయకురాలు అలివేలు మంగ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంకరపల్లిలో ఉద్యమ నాయకులు, కుల నిర్మూలన సంఘం సభ్యులు నాగేశ్‌బాబు సంతాప సభలో జోత్స్న, వహీద్, బిబీశ, క్రిష్ణచంద్‌లతో కలిసి ఆమె పాల్గొన్నారు. నాగేశ్‌బాబు మరణం పట్ల నివాళ్లు అర్పించారు. నాగేశ్‌బాబు ఈనెల 5న అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించారని, ఆయన మరణం తమ సంఘానికి లోటని తెలిపారు. నాగేశ్‌బాబు కులాంతర వివాహం చేసుకుని సమాజంలో ఆదర్శంగా నిలిచారని, ఆయన మరణానంతరం అతని భార్య సంతోషి గాజులు, బొట్టు తీయటం ఇష్టం లేక మళ్లీ ధరింపజేశామని తెలిపారు. నిర్ధాక్షిణ్యంగా చేసిన ఈ కార్యక్రమాన్ని ఆపి మళ్లీ గాజులు, బొట్టు పెట్టామని, పుట్టుకతో వచ్చిన గాజులు, బొట్టును తీయడం సమంజసం కాదని తెలిపారు. మారుతున్న సమాజంలో మార్పు అవసరమని, ఇలాంటివెన్నో మార్పులు జరిగితేనే నేటి సమాజం అభివృద్ధివైపు పరుగులు తీస్తోందని తెలిపారు. సతీ సహగమనం వంటి ఎన్నో అంశాలను సమాజం తిరస్కరిస్తూ కొత్త ఒరవడితో ముందుకు వెళ్తోందని, మారుతున్న కాలాని కనుగుణంగా మార్పు కోసం కుల నిర్మూలన సంఘం కృషి చేస్తుందని ఆమె తెలిపారు. కులనిర్మూలన సంఘం చేసిన ఈ తీరును గ్రామస్తులు హర్షధ్వనాలతో స్వాగతించారు.





Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105